# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, మార్చి 21, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- IV నంబరు -- 6

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 30

**MONDAY, THE 21st MARCH, 2005**

**12 L.A. III S. VOL-- IV No. - 6**

30 - Phalgun , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( మూడవ సమావేశపు : ఇరవది నాల్గవ రోజు )**

**సోమవారము, మార్చి 21, 2005**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**21-3-2005**

**విషయ సూచిక**


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్పవ్యవధి ప్రశ్నలు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
5. జీరో అవర్

6. అర్జీల సమర్పణ

7. ప్రభుత్వ బిల్లు

2005, ఆంధ్రప్రదేశ్ వీడియో క్యాసెట్ రికార్డర్ల ద్వారా టెలివిజన్లలో చలన చిత్రాల ప్రదర్శన (క్రమబద్ధీకరణ)(సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

8. 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. XXXIX | (39) | - | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన నెం. XL | (40) | - | ప్రభుత్వరంగ సంస్థలు |
| అభ్యర్థన నెం. XXXVII | (37) | - | పర్యాటన, కళలు, సంస్కృతి |
| అభ్యర్థన నెం. XXXVI | (36) | - | పరిశ్రమలు, వాణిజ్యం |
| అభ్యర్థన నెం. XXVI | (26) | - | మతసంబంధ ధర్మాదాయ నిర్వహణ |
| అభ్యర్థన నెం. XXIX | (29) | - | అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం |
| అభ్యర్థన నెం. XX | (20) | - | కార్మిక, ఉపాధి కల్పన |

(ప్రతిపాదించబడినవి)

9. సభా కార్యక్రమము

10. ప్రకటన

1. 2004, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు
2. 2005, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ ( రెండవ సవరణ) బిల్లు
3. 2005, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ ( మూడవ సవరణ) బిల్లు
4. 2005, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల ( సవరణ) బిల్లు

9. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలోని సౌకర్యాల గురించి

-----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received. One given notice of by Sri T. Devender Goud garu and others regarding movement of Smt. G. Bhanumathi the alleged accused in the murder of Sri Paritala Ravi during Rajiv Palle Bata in Anantapur is dis-allowed.

The other Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding the recent Government's decision giving freedom to the managements of minority B.Ed. Colleges with regard to admissions and the agitation among the students in this regard is dis-allowed.

The other Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy garu and others regarding agitation among poor minority students in view of the Government's orders allowing the managements of 109 minority B.Ed. institutions in the matter of admission for 2336 seats is dis-allowed.

The other Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the urgent need to pursue with the Government of India for caregorisation of SCs for the purpose of reservations in view of hunger strike by MRPS leaders is dis-allowed.

The final Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding the need to start three mobile veterinary hospitals to protect the poultries and cattle in Metpalli Constituency is dis-allowed.

Now, let us go to the Question Hour. Question No. 2171.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

డా.యస్. జనార్థన రెడ్డి (నాగర్‌కర్నూల్) : అధ్యక్షా, కోర్టు బెయిల్‌ను రిజెక్ట్ చేసిన తరువాత, యాంటిసిపేటరీ బెయిల్ రిజెక్ట్ అయిన తరువాత వెంట వేసుకొని వెళితే సమంజసముగా వుందా? ఇది చాలా తీవ్రమైన విషయం. చాలా కాలానికి సంబంధించిన విషయం. ఈ రాష్ట్రంలో ఇంతకంటే ముఖ్యమైన విషయం లేదు సార్.

MR. SPEAKER: You come under different rule. ఈ రోజున చాలా పెద్ద ఎజెండా వుంది. క్వొశ్చన్ అవర్ వుంది, 304లు వున్నాయి, ముఖ్యమైనటువంటి డిమాండ్స్ వున్నాయి. ఈ రోజున యస్.సి., యస్.టి., బిసి., మైనారిటీ వెల్ఫేర్ డిమాండ్స్ అన్నిటినీ కూడా ముందుకు తీసుకవచ్చాము. వీటన్నింటినీ చర్చించడం కొరకు ముందుకు తీసుకువచ్చాము. If you get it into an argument, you lose the time.

డా. యస్. జనార్థన రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రములో ఏమి జరుగుతుందో మీకు తెలియదా? పోలీసు వారు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? డిమాండ్స్ ఎక్కడ వస్తున్నాయి? ముఖ్యమంత్రి పక్కన వేసుకొని తిరిగిన తరువాత ఏ విధమైన ఆందోళన చేయాలి? మమ్ములను రక్షించండి. ఇంతకంటే ఘోరమైన విషయం ఇంకొకటి వుండదు.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, రాత్రికి రాత్రే జీవోలు ఇస్తున్నారు. ఇది చాలా అన్యాయంగా వుంది.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): అధ్యక్షా, ఈ విధంగా చేయడం చాలా అన్యాయం.

MR. SPEAKER : You give me a notice. నేను మీకు ఆప్షన్ ఇస్తున్నాను కదా. నోముల నర్సింహయ్య గారు, వెంకట రెడ్డి గారు, you give me a notice under different rule, I will examine it. మీరు నాకు నోటీసు ఇవ్వండి. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌లో ఇచ్చిన సబ్జెక్ట్స్ అన్నీ కూడా వేరే రూల్ క్రింద వీలైనంతవరకూ పర్మిట్ అవుతున్నాయి. చర్చకు వస్తున్నాయి. You give me a notice, I will allow it. ఈ రోజున డిమాండ్స్ అన్నిటినీ కూడా అడ్వాన్స్ చేశాము. యస్‌సి., యస్‌టి., బిసి., మైనారిటీ వెల్ఫేర్‌కు సంబంధించిన డిమాండ్స్ అన్నీ కూడా చర్చించడం కొరకు అడ్వాన్స్‌గా ముందుకు తీసుకువచ్చాము. Don't waste the time. Please take your seat. మీకు అవకాశం ఇచ్చాను కదా. నోముల నర్సింహయ్య గారు, వెంకట రెడ్డి గారు దయచేసి వినండి. Please listen to the Chair. Don't get into argument.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, రాత్రికి రాత్రే జీవోలను ఇచ్చినందు వలన విద్యార్థుల బ్రతుకులు బజారున పడుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ ః మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌లో వున్న అంశాలు చర్చకు వస్తున్నాయి. ఈ రోజు కూడా మెడికల్‌కు సంబంధించిన దానిలో చర్చకు వస్తుంది. ఏ ఫార్మ్‌లో తీసుకొని రావాలో we will work it out.

శ్రీ చాడా వెంకట రెడ్డి ః అధ్యక్షా, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. వందకు వంద శాతం ఇటువంటిది చరిత్రలో జరగలేదు.

(ఇదే సమయంలో'' భానుమతిదే హవా, రాజబాటలో భానుమతి '' అని రాసినటువంటి ప్లకార్డ్స్‌ను పట్టుకొని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్ ః ఇప్పుడు దేవేందర్ గౌడ్ గారు అడ్జర్న్‌మెంట్ మోషన్‌కి సంబంధించి you give me a notice. It can't be allowed. నేను వర్కవుట్ చేసి, మీతో టీబ్రేక్‌లో మాట్లాడి I will find a solution.

డా.యన్. జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి ఇది సమంజసమా? దీని పైన స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. ముఖ్యమంత్రిని పిలిపించి, మాట్లాడమని చెప్పండి.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, ఒక డైరెక్షన్‌ను ఇవ్వమని చెప్పండి. ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## హిందీ విద్వాన్ పరీక్షల నిర్వహణలో అవతవకలు

ప్రశ్న నెం.34 (2171)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (రాపూరు), శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు), శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి(నర్సాపూర్), శ్రీ ఎ. ప్రభాకరరెడ్డి (సర్వేపల్లి), శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి (కోవూరు) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) ఇటీవల హిందీ విద్వాన్ పరీక్షల నిర్వహణలో అవకతవకలు చోటు చేసుకున్న విషయం వాస్తవమేనా?
(ఆ) అయితే, ఇందుకు బాధ్యులైన అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీమతి యస్. రాజ్యలక్ష్మి )ః**

( అ) అవునండీ. 2004, సెప్టెంబరులో విద్వాన్ పరీక్షల నిర్వహణ సందర్భంగా మహబూబ్ నగర్, మెదక్, నిజామాబాద్ మరియు కడప జిల్లాలలో అవకతవకలు జరిగినట్లుగా పత్రికలలో వార్తలు వచ్చాయండీ.
( ఆ) విద్వాన్ పరీక్షల నిర్వహణలో జరిగినట్లు వచ్చినటువంటి అవకతవకలపై సమగ్రంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి సంబంధిత సంస్థ పైన, పరీక్షా కేంద్రములోని పర్యవేక్షణా సిబ్బంది పైన, పరీక్షా కేంద్ర నిర్వాహకులపైన మరియు విద్యార్థుల పైన తగిన చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వం ఆదేశించినది. అవకతవకలు జరిగాయి అన్న కారణంగా మహబూబ్ నగర్‌లోని పరీక్షల కేంద్రాన్ని హిందీ ప్రచార సభ రద్దు చేసింది.

( అంతరాయం )

డా.యన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, కోర్టు బెయిల్‌ను రిజెక్ట్ చేసింది. ఎట్లా సార్ ఇది?

మిస్టర్ స్పీకర్ : ఆనం వివేకానంద రెడ్డి గారూ,

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, ఏమిటి వీళ్లు, రోజూ ఏదో ఒకటి గొడవ.

మిస్టర్ స్పీకర్ : అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌ఎలౌ అయింది. డిస్‌ఎలౌ అయిన అడ్జర్న్‌మెంట్ మోషన్ సబ్జెక్ట్‌ను వేరే రూల్ క్రింద ఈ సభలో చర్చిస్తాము. డిఫరెంట్ రూల్ క్రింద డౌంఙజీఠ్ఛి ఝ్ఛ్చ ష్టౌజీఛ్చి, ఐ ఠీజీజూజూ ఽఝఝజ్ఛీ జ్ఞీ.

డా. యన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఇంతకంటే ఘోరం ఏమి వుంటుంది? ముఖ్యమంత్రి గారు వెంట వేసుకొని తిరుగుతుంటే ఎలా? వాళ్లకు రూల్స్ లేవా?

ఉ.8.40

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఈ హౌస్ కొన్ని రూల్స్‌తో నడుస్తుందండి. మీరు నాకు నోటీసు ఇవ్వండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

వివేకానంద రెడ్డి గారు! సప్లిమెంటరీస్ అడగండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, ....

("రాజ బాటలో భానుమతి'', ''భానుమతిదే హవా'' అంటూ ప్లకార్డ్స్ పట్టుకొని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చెయ్యసాగారు)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, దాదాపు ఒక సంవత్సరం నుండి ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఏమిటి సార్ ఇది?

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: Adjounrment Motions were disallowed. You come under a different Rule. I am sorry. Once the adjournment motion is dis-allowed .......

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

వివేకానంద రెడ్డి గారు! మీరు అడిగితే అడగండి లేకపోతే I will go to the next Member.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: ఎంత మంది .....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: I am sorry, I cannot stop the Question Hour. I have dis-allowed the adjournment motions.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: ఏమిటి సార్ ఇది? ఎంత కాలం ఈవిధంగా సార్? పిల్లల భవిష్యత్తు సార్.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, హిందీ ప్రచార సభ ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: You come under a different rule............

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: రాష్ట్రంలో హిందీప్రచార సభ ...

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: అడ్జర్న్‌మెంట్ మోషన్స్ డిస్ ఎలవ్ చేసాను. వేరే రూల్ క్రింద రమ్మని మీకు చెప్పాను. నోటీసు ఇవ్వండి పరిశీలిస్తాను అని చెప్పాను. This is not proper. క్వశ్చన్ అవర్ నడవాలి కదా! సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్ డిమాండ్స్ ఉన్నాయి. అవి టే కప్ చెయ్యాలి. You can come under a different rule. I am not allowing. ఇంకా అనేక ముఖ్యమైన ఇష్యూస్ పై మనం చర్చించాలి. దయచేసి, అందరూ కూర్చోండి. మీరు కూర్చోండి నేను చెబుతాను.

(Continued interruptions)

The House is adjourned for 15 minutes.
(The House then adjourned at 8.46 am for 15 minutes)

(విరామనంతరం సభ తిరిగి ఉదయం 9 గం. 05 ని.లకు ప్రారంభమయింది. అధ్యక్షస్థానంలో గౌరవ సభాపతి ఉన్నారు )

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నంబరు 2171...

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : కంటిన్యూ చేయమంటారా? మళ్లీ మొదటి నుండి చెప్పమంటారా?

మిస్టర్ స్పీకర్ : మీరు ఆల్‌రెడీ సమాధానం చెప్పారు కాబట్టి, ఇప్పుడు సప్లిమెంటర్స్ మాత్రమే అడుగుతారు. వివేకానందరెడ్డిగారు అడగండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : సార్, ఎగిరిపోవలసిన ప్రశ్న ఇది. బతికించారు. చాలా మంది తెగ బాధపడిపోతున్నారు సార్, ఎక్కడ deemed to have answered అంటారేమో అని. ఎందుకంటే ఎన్నో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా ఆగిపోయాయి వీరి వల్ల. ఎంతో రావణకాష్టం అయిపోతున్నది వీళ్ల వల్ల.

మిస్టర్ స్పీకర్ : ఉప –ప్రశ్నలు వేయండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అదేనండీ ! ఎంక్వయిరీ వేసి దాదాపు సంవత్సరం కావస్తోంది. దాని రిపోర్టు ఏమైనా ఇచ్చారా? బోగస్ సర్టిఫికేట్లు జారీ చేసే బోగస్ ప్రచార సభల సర్టిఫికేట్లను భవిష్యత్తులో జరగబోయే డి.ఎస్.సి.లో అర్హత ప్రమాణాలుగా గుర్తించేటటువంటి అవకాశం ఏదైనా ఉందా? అదే విధంగా రాష్ట్రంలో ఒక సంవత్సరానికి ఎంత మంది విద్యార్థులు ఈ పరీక్షలు వ్రాస్తున్నారు హిందీ ప్రచార సభల ద్వారా. హాజరయ్యే వాళ్లల్లో ఎంత మంది విద్యార్థులు ఉత్తీర్ణులవుతున్నారు? ఈ ఒక్క ప్రశ్నకు సమాధానం వస్తే ఎన్ని బోగస్ అనేవి తేలిపోతుంది. అందుకే మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, హిందీ ప్రచార సభలు మనకు సంబంధించినవి కాదు. కేవలం సెంట్రల్ గవర్నమెంట్ పర్మిషన్ ఇచ్చినటువంటివి రెండే రెండు. ఒకటి దక్షిణ భారత హిందీ ప్రచార సభ, మరొకటి హిందీ ప్రచార సభ. వీటిలో ఒకటి 1935 నుండి, మరొకటి 1918 నుండి పనిచేస్తున్నాయి. రకరకాల కోర్సుల్లో ట్రైనింగు ఇస్తూ, ఆ ట్రైనింగులో పాస్ అయిన వాళ్లను మాత్రమే హిందీ టీచర్లుగా తీసుకోవడం జరుగుతున్నది. మరి గతంలో జరిగినటువంటి పరీక్షల్లో అవకతవకలు జరిగాయని, మాస్ కాపీయింగ్ జరిగిందని వార్తలు వచ్చాయి. వాటిని మేము పరిగణనలోకి తీసుకున్న తరువాత, మహబూబ్‌నగర్ జిల్లాలోని సెంటర్‌ను వారే మూసివేయడం జరిగింది. ఇటువంటి సంస్థల మీద, ఇన్విజిలేటర్స్ మీద, పర్యవేక్షక సిబ్బంది మీద,

పరీక్షా కేంద్రాల నిర్వాహకుల మీద విచారణ జరుపవలసిందిగా మేము ఆదేశించడం జరిగింది. ఈలోగా మహబూబ్‌నగర్ జిల్లా పరీక్షా కేంద్రాన్ని వారే మూసేసుకున్నారు. అధ్యక్షా, కోర్సుల పరీక్షల నిర్వహణ, హిందీ ప్రచార సభ నిర్వహించేటటువంటి పరీక్షా కేంద్రాలను మాత్రమే కొన్ని నిబంధనలకు లోబడి విద్యా శాఖ నియంత్రించడం జరుగుతున్నది. ఈ సంస్థల మీద కానివ్వండి, ఈ సంస్థలు నిర్వహించే పరీక్షల మీద గాని రాష్ట్ర ప్రభుత్వం యొక్క నియంత్రణ పాత్ర చాలా పరిమితము. అయితే, గతంలో జరిగినటువంటి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుండి జరగబోయే హిందీ కోర్సుల పరీక్ష నిర్వహణపై పూర్తి స్థాయిలో నిఘా వేయడం జరుగుతుంది. అవకతవకలు పునరావృతం అయితే ఈ కోర్సులను రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాల్లో విద్యార్హతగా పరిగణనలోకి తీసుకోదు అని మాత్రం గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా హిందీ ప్రచార సభకు షో కాజ్ నోటీసు కూడా జారీ చేయడం జరిగింది. ఈ పరీక్షా కేంద్రాల్లో అవకవతవకలు జరిగే పక్షంలో వాటి నిర్వాహకులపైన క్రిమినల్ కేసులను కూడా నమోదు చేసి, చట్ట రీత్యా చర్యలు తీసుకోవలసిందిగా కోరడం జరిగింది. అదే విధంగా దీనికి బాధ్యులైన విద్యాశాఖ ఉన్నతాధికారుల మీద కూడా క్రమశిక్షణా చర్యలు తీసుకోవలసిందిగా కోరడం జరిగింది. మరి సభ్యులు ఎంత మంది పరీక్షకు కూర్చొన్నారు, ఎంత మంది పాస్ అయ్యారు, ఎంత మంది బోగస్ అని అడిగారు. హిందీ ప్రచార సభ వారు సంవత్సరానికి రెండుసార్లు రకరకాల పరీక్షలు నిర్వహిస్తారు. ఆ సంఖ్యను నేను మళ్లీ వారికి తెలియచేస్తాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, దక్షిణ భారత హిందీ ప్రచార సభ ద్వారా సంవత్సరానికి రెండుసార్లు పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రాథమిక, మాధ్యమ, ప్రవీణ, విశారద పరీక్షల్లో అధిక శాతం అధ్యాపకులే విద్యార్థుల చేత మాస్ కాపీయింగ్ చేయిస్తున్న విషయం జగ్విదితము. అదే విధంగా నిర్వాహకులు, ఇన్విజలేటర్స్, స్క్వాడ్‌లు విద్యార్థులకు గైడ్లు, పుస్తకాలు ఇచ్చి, వారి చేత వ్రాయిస్తున్నారు. ఇది ఒక్క జిల్లాకే పరిమితం కాలేదు. మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, కడప, నెల్లూరు జిల్లాల్లో కూడా జరుగుతున్నది. ప్రత్యక్షంగా నాకు తెలిసినంతవరకు నెల్లూరులో హిందీ చెప్పేటటువంటి ట్యుటోరియల్స్ ఎక్కడా లేవు. కాని నెల్లూరులోని బుచ్చిరెడ్డిపాలెం సెంటర్‌లో కూడా చాలా మంది వచ్చేస్తున్నారు. మొత్తం పరీక్షలను గనుక మనం ఒకసారి చూసినట్లయితే, ఒకటి మాత్రం అర్థం అవుతోంది. కాయ కాని కాయ తలకాయ, కాయ కాని కాయ మెడకాయ, మాస్టరు కాని మాస్టరు హిందీ మాస్టరుగా తయారవుతున్నారు. ఈ విధంగా తయారయితే, రాబోయేటటువంటి డి.ఎస్.సి.లో వారిని ఏ విధంగా టీచర్లుగా నియమిస్తారు? సెప్టెంబర్‌లో పట్టుకుంటే ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. అదే విధంగా ఎంత మంది పాస్ అయ్యారంటే ఆ సంఖ్య కూడా తెలియని పరిస్థితి ఉంది. ఎందుకంటే అప్పీయర్ అయితే చాలు, ప్రాథమిక, శారద మొదలైన పరీక్షలకు పదివేలు, ఇరవై వేల రూ.లు ఇస్తే, పాస్ చేయిస్తున్నారు. ముఖ్యంగా నాగపూర్, అలహాబాద్‌ల్లో ఎక్కువగా ఇటువంటివి బోగస్ సర్టిఫికేట్లు జారీ చేయబడుతున్నాయి. ఆ బోగస్ సర్టిఫికేట్లు పట్టుకుని, డిగ్రీ సర్టిఫికేట్ పెట్టుకుంటూ, ఎం.ఏ.లో వారికి సీటు వస్తుంది అడ్వాన్స్‌గా. ఆ ఎం.ఏ. పాస్, లెక్చరర్లుగా, టీచర్లుగా నియమింపబడుతున్నారు. వీటిని నిరోధించవలసిన బాధ్యత ఖచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది అనేది నా ఉద్దేశ్యం. మహబూబ్‌నగర్‌లో ఈ విషయాన్ని బయట పెట్టినందుకు ఎలక్ట్రానిక్ మీడియా మీద వాళ్లు దౌర్జన్యం కూడా చేశారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా లేదా? వస్తే, దాని మీద ఏమి చర్యలు తీసుకున్నారు.? మాస్ కాపీయింగు చేయించే నిమిత్తం విద్యార్థుల నుండి సొమ్ము వసూలు చేస్తున్న విషయం కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అక్రమాలకు పాల్పడుతున్న అధ్యాపకుల మీద ఇప్పటి వరకు ఎటువంటి చర్య తీసుకోలేదు. క్రిమినల్ కేసులు అన్నారు. ఎక్కడ తీసుకున్నారు? సెప్టెంబరులో పట్టుకుంటే, ఇప్పటి వరకు ఏమి చర్య తీసుకున్నారు అని అడుగుతున్నాను. అదే విధంగా నాగపూర్, అలహాబాద్ యూనివర్సిటీలు జారీ చేయబడిన హిందీ ప్రచార సర్టిఫికేటులను రికగ్నైజ్ చేస్తున్నారా? దాని మీద ఇంతవరకు డెసిషన్ తీసుకోకపోతే, ఎప్పటిలోగా తీసుకుంటారు? ఎలా తీసుకుంటారు? ఈ లోపల డి.ఎస్.సి.లో బోగస్ సర్టిఫికేట్లు పెట్టుకుని, రేపు వాళ్లు అడ్మిట్ అయిపోతారు. అడ్మిట్ అయ్యాక మనం వాళ్లను ఏమి చేయగల్గుతాము? వారు కోర్టుకు పోతారు? ఇది కొన్ని సంవత్సరాల నుండి జరుగుతున్నది. ఇప్పటికైనా పట్టుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు): సార్, ఇది విద్వాన్‌కు సంబంధించినది కాదు. కాని హిందీకి సంబంధించి, 2003 లో హిందీ టీచర్ల పోస్టులకు ఎగ్జామ్ వ్రాశారు. 2003 డిఎస్‌సిలో ఇతర సబ్జక్టులతో పరీక్షలు వ్రాసిన వారందరినీ ఇంటర్వ్యూలకు పిలిచారు, కాని హిందీ వ్రాసిన వారిని పిలవలేదు. కారణం ఏమిటి? బయట చాలా ఆందోళన చెందుతున్నారు. వారు క్వాలిఫై అయ్యారా లేదా? ఎందుకు పిలవడం లేదు? రెండవది, హిందీ పండిట్ ట్రైనింగ్ కాలేజీల్లో అడ్మిషన్లకు ఇంతవరకు నోటిఫికేషన్ జారీ చేయలేదు. బి.ఇడిలకు జారీ చేశారు. ఈపాటికే హిందీ పండిట్స్ ట్రైనింగ్ కాలేజీల్లో అడ్మిషన్లకు నోటిఫికేషన్ జారీ చేసి ఉండవలసింది. రెండు నెలలు కావస్తోంది. ఇంతవరకు జారీ చేయలేదు.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గౌ.సభ్యుల ఆవేదనతో లేదూ, వారు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను అని ముందే చెప్పడం జరిగింది. ఎక్కడెక్కడ ఏయే జిల్లాల్లో ఈ అవకతవకలు జరిగాయో నేను చెప్పడం జరిగింది నా జవాబులో. ఇటువంటివి ప్రభుత్వ దృష్టికి వచ్చాయా అని అడిగారు. ఇవి ప్రయివేట్ సంస్థలు కాబట్టి, అవి ప్రభుత్వ దృష్టికి రావు. పేపర్లో చూసిన తరువాత మేము వాటిని తెలుసుకుని చర్యలు చేపట్టడం జరిగింది. బోగస్ సర్టిఫికేట్ల విషయంలో తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని నేను గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. అలాగే టీచర్ల నియామకాల్లో కూడా సర్టిఫికేట్ల వెరిఫికేషన్‌ను చాలా జాగ్రత్తగా చేసిన మీదటనే ఇక ముందు నియామకాలు చేపట్టడం జరుగుతుందని గౌ.సభ్యులకు తెలియచెస్తున్నాను. అదే విధంగా అన్ని నివేదికలు తెప్పించే ప్రయత్నం చేస్తున్నాము. త్వరలోనే వివరాలన్నీ వచ్చిన తరువాత సభ్యులందరికీ తెలియచేస్తాను. పరీక్షా కేంద్రాల్లో జరిగేటటువంటి అవకతవకల విషయమై హిందీ ప్రచార సభల దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ఇక ముందు కూడా పరిస్థితిలో మార్పు రాకపోతే, వాటి గుర్తింపు రద్దు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా నాగపూర్, అలహాబాద్ యూనివర్సిటీలు జారీ చేసే సర్టిఫికేట్లను ప్రభుత్వం గుర్తించడం లేదు.

గఫూర్‌గారు హిందీ గురించి అడిగారు. ప్రశ్న విద్వాన్‌కు సంబంధించినది. హిందీకి సంబంధించి జవాబును మరొక్కసారి సమయం వచ్చినపుడు చెపుతాను.

## మునిసిపాలిటీల పాలనలో సంస్కరణలు

ప్రశ్న నంబరు 128 (2505)

సర్వశ్రీ కె. కళావెంకటరావు (ఉణుకూరు), టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్), జి.సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్), సిహెచ్.రాజేశ్వరరావు (సిరిసిల్ల), డి. రమేష్ (మదనపల్లి ), ఎ.ఎస్.మనోహర్(చిత్తూరు) – గౌ.మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియచేస్తారాః

(అ) మునిసిపాలిటీల పరిపాలనలో సంస్కరణలు తీసుకురావడానికి ప్రతిపాదన ఏదైనా ఉందా?

(ఆ) ర్యాపిడ్ అసెస్‌మెంట్ ఫీడ్ బ్యాంకు (ఆర్. ఎ.ఎఫ్.టి. ) అని పిలువబడే ఒక కొత్త నోడల్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టారా?

(ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

(అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ)15-12-2004 తేదీ గల ఎం.ఎస్. నంబరు 1421 జి.ఓ.లో ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. ర్యాపిడ్ అసెస్‌మెంట్ ఫీడ్ బ్యాంక్ ఆఫ్ టౌన్స్ (ఆర్.ఎ.ఎఫ్.టి) బృందం 3 నుండి 5 రోజులలో పట్టణ స్థానిక సంస్థలలోని అన్ని ప్రాంతాలను సందర్శించి

నీటి సరఫరా, పారిశుద్ధ్యం, డ్రెయినేజి, వీధి దీపాలు వంటి పట్టణ ప్రాథమిక సర్వీసుల విషయంలో మౌలిక పట్టణాభివృద్ధి అథారిటి (డి.యు.డి.ఏ.) ఛైర్మన్‌ను జిల్లా కలెక్టరు సమగ్ర నియంత్రణ, మార్గదర్శకం కింద ఆర్.ఎ.ఎఫ్.టి. బృందం పనిచేస్తుంది. తదనుసారంగా, ప్రతి పట్టణ స్థానిక సంస్థ కోసం అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికను తయారుచేయడమవుతోంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, ఈ రోజు స్థానిక సంస్థలైన మున్సిపాలిటీలకు ఈపాటికే ఎన్నికలు జరగవలసి ఉంది. వాటి యొక్క కాలపరిమితి ఈ నెల 28వ తేదీతో ముగిసిపోతుందని, రాజ్యాంగ 74వ సవరణ ప్రకారం, వాటికి ఎన్నికలు ఖచ్చితంగా జరపాలని ముందుగానే తెలిసినప్పటికీ, ప్రభుత్వం ఇంతవరకు ఎన్నికలు నిర్వహించలేదు. పెట్టకపోడమే కాకుండా, ఈ రోజు Rapid Assessment Feed Back of Towns అనే ఒక కొత్త సంస్థను క్రియేట్ చేసినట్లుగా మంత్రిగారు చెపుతున్నారు. పోలీసు డిపార్టుమెంట్‌లో Rapid Action Force అని చెప్పేసి ఉంటుంది. ఇక్కడ కూడా అదే విధంగా Rapid Assessement Force అని పెట్టారు........

Mr. Speaker : Not Action Force. It is, Rapid Assessment Feed Back of Towns

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఏదైనా ఒక్కటే ర్యాపిడ్, అది ర్యాపీడే, ఇదీ ర్యాపీడే. ఈ కొత్త సంస్థను పెట్టి ఈ ప్రభుత్వం ఏమి చేయబోతున్నది? ఈ సంస్థను పెట్టి వాళ్లు మున్సిపాల్టీలన్నీ తిరిగేసి, ఎక్కడెక్కడ అయితే మిస్సింగు లింక్స్ ఉన్నాయో, వాటన్నింటికి నిధులు పెట్టి పనులు చేయించడమే దీని యొక్క ప్రధానోద్దేశ్యమని మినిస్టర్‌గారు చెపుతున్నారు. అధ్యక్షా, వారి జవాబులో ఇంకొకటి కూడా మెన్షన్ చేశారు. District Urban Development Authority అంట. నేను కొత్తగా వింటున్నాను. అదేమిటో వారు చెప్పాలి. నాకు తెలిసినంతవరకు, Hyderabad Urban Development Authority, Tirupathi Urban Development Authority అనేవి ఉన్నాయి. అయితే మున్సిపాల్టీలో District Urban Development Authority అని పెట్టి దానికి ఛైర్మన్ / కలెక్టరు అని పెట్టారు. అంటే దీని ద్వారా స్థానిక సంస్థల యొక్క అధికారాలను పూర్తిగా హరించడం కాదా? మీరు ఎన్నికలకు ముందు చాలా స్పష్టంగా చెప్పారు–మేము అధికారంలోకి రాగానే స్థానిక సంస్థలకు అధికారాలు ఇస్తామని,దాని మీదే మొట్టమొదటి సంతకం పెడతామన్నారు. కాని ఈనాడు ఎన్నికలకు పోకుండా, పైగా అక్కడ ఒక సూపర్ అథారిటీని క్రియేట్ చేస్తున్నారు. గతంలో మేము పెట్టిన నోడల్ వ్యవస్థను ప్రతి అంశంలో విమర్శించిన వారు ఈనాడు అంతకంటే ఇంకా భయంకరంగా ఉండే విధంగా ఈ వ్యవస్థను క్రియేట్ చేసి, అన్నీ బైపాస్ చేసుకుంటూ, మీ ఇష్టానుసారం నడపడానికి చేసే ప్రయత్నం కాదా ఇది అని అడుగుతున్నాను. ఎందుకు ఈ విధంగా చేయవలసిన అవసరం ఏర్పడింది? ఈ రోజు మున్సిపల్ కౌన్సిళ్లు, వాటికి ఛైర్మన్లు ఉండగా.......

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం )

మీరు ఎందుకు ఈ ర్యాపీడ్ ఫోర్స్ పెట్టవలసి వచ్చిందో వివరించవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. సాయన్న : సార్, ఈ సంవత్సరం జనవరి, నాలుగు, అయిదు తేదీల్లో రెండు రోజులపాటు, ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి. సంస్థలో ముఖ్యమంత్రిగారు, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమీషనర్లతో ఒక సమావేశం ఏర్పాటు చేశారు. మున్సిపాల్టీలో అభివృద్ధికరమైన పనులు ఏమేమి చేయాలో పథకాలు రూపొందించేందుకు కొత్తగా Rapid Assessment Feed Back of Towns అనే కొత్త స్కీమ్‌ను ఏర్పాటు చేయడం అయింది. దానినే ర్యాఫ్ట్ అని కూడా అంటారు. ముఖ్యమంత్రిగారు వచ్చే ఒక నెల ముందు ,ఆయా మున్సిపాల్టీల్లో జిల్లాకలెక్టరు, మున్సిపల్ అధికారులతో కూడిన టీమ్ స్థానిక స్లమ్ ఏరియాల్లో పర్యటించి, ఏయే వర్క్సు టేకప్ చేయాలో అసెస్ చేస్తుంది. ముఖ్యమంత్రిగారు వచ్చి వెళ్లిన తరువాత కూడా ఏయే వర్క్సు చేయాలి, ఏవేవి చేయవద్దు , ఏయే హామీలు ఇవ్వాలో కూడా ఈ టీమే చెబుతుంది.

ఉ. 9.20

ఇప్పుడు ప్రజాప్రతినిధులు, ఎంఎల్‌ఏలు, యంపిలు వుండరు. వీరికి ఎటువంటి అధికారాలు వుండవు. గతంలో జన్మభూమి నోడల్ వ్యవస్థను దుయ్యబట్టిన నేటి ముఖ్యమంత్రి అదే పద్ధతిలో అధికారుల చేత పనులు చేయిస్తున్నారు. ప్రజాప్రతినిధులకు అధికారం లేనప్పుడు ఎందుకు రాఫ్ట్? ఇది చాలా అన్యాయం . ప్రతి మునిసిపాలిటీలో కోట్లాది రూపాయలతో పనులు చేస్తామని చెబుతున్నారు. చాలా హామీలు యిస్తున్నారు. దానికి డబ్బు ఎక్కడి నుండి వచ్చింది? ఇంతవరకు ఎక్కడా రిలీజ్ చేయలేదు. డబ్బు తీసుకురావడం కోసం రు. 1080 కోట్లు వరల్డ్ బ్యాంక్‌ను అప్పు అడిగారు. వరల్డ్ బ్యాంక్ ఎన్నో కండిషన్స్ పెట్టింది. ఆ కండిషన్స్ ప్రకారం ఆస్థిపన్ను 70 శాతం వుండాలి. ఎకౌంట్స్ అప్‌టు డేట్ వుండాలి. కొన్ని సంస్కరణలను మునిసిపాలిటీస్ తప్పకుండా చేసి వుండాలి. కంప్యూటరైజేషన్, వాటర్ ఛార్జెస్ పెంపుదల, యూజర్స్ శానిటేషన్, లాడ్జెస్, రెస్టారెంట్స్, స్కూల్స్, హోటల్స్, చికెన్, మటన్ సెంటర్స్‌లో శానిటేషన్, మొదలైనవి పరిగణిస్తారు. పరిపాలనా సౌలభ్యంకోసం మూడు రోజులకు ఒకసారి లభించే వాటర్‌ను ఒకరోజు, రెండు, మూడు రోజులు యిచ్చే సర్టిఫికేట్స్ ఒకేరోజు యివ్వడం, యిటువంటి సంస్కరణలు చేపడితే మునిసిపాలిటీలకు వరల్డ్ బ్యాంక్ లోన్స్ యిస్తామని అన్నారు. ' ప్రపంచ బ్యాంక్ జీతగాళ్లు ' అంటూ మమ్ములను ఎత్తిపొడిచిన మీరు అదే బాటలో పయనిస్తున్నారు. నోడల్ వ్యవస్థ వలన ప్రజా ప్రతినిధులకు ప్రాతినిధ్యం లేకుండా పోయిందని , కేవలం ఆఫీసర్స్‌తో పనులు చేయిస్తున్నారని మమ్ములను అని మీరు చేస్తున్నది ఏమిటి? ' రాజీవ్ నగరబాట ' సందర్భంగా చేసిన వాగ్దానాల అమలు విషయం ఏమిటి?

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, కలెక్టర్ జిల్లా పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా వుంటారు. పట్టణాభివృద్ధి సంస్థలను ఎప్పుడు ఏర్పాటు చేశారు, ప్రాధాన్యత ఏమిటి అని దేవేందర్‌గౌడ్ గారు అడిగారు. ఇది చాలా ఓల్డ్ యిన్‌స్టిట్యూషన్ అనే విషయం అందరికి తెలుసు. కలెక్టర్ జిల్లా అభివృద్ధికి సంబంధించి అఫిషియల్‌గా చైర్మన్‌గా వుంటాడు. అంతే తప్ప ఇది కొత్తగా ఏర్పాటు చేసింది కాదు. రాఫ్ట్ అనే సంస్థ ఏర్పాటు చేసిన కమిటీకి సంబంధించి వారు వేరుగా ఆలోచన చేస్తున్నారు. రాఫ్ట్‌కు , నోడల్ వ్యవస్థకు సంబంధం లేదు. దీనిలో మునిసిపల్ కమిషనర్, కలెక్టర్ నియమించే అధికారి మొదలైన వారంతా కలిసి, ముగ్గురు, నలుగురు ఒక బృందంగా వెళ్లి ' రాజీవ్ నగరబాట ' కార్యక్రమానికి ముందుగా ఆ పట్టణ అవసరాలను, అంటే అవసరమైన త్రాగునీరు, డ్రైనేజ్, ఇతర వసతుల విషయంలో ఏవయినా లోపాలు వున్నాయా అనేది పరిశీలన చేసి , దానిమీద ఒక నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి వారు అందజేయడం జరుగుతుంది. ప్రజాప్రతినిధులు కూడా అందులో పాల్గొంటారు. ప్రజల దగ్గరకు వెళ్లి , వారి అభిప్రాయాలను తెలుసుకొని, వారి యిబ్బందులు, అవసరాలను తెలుసుకొని ఒక సమగ్ర నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి యిస్తుంది. ప్రభుత్వం దానికి సంబంధించి లోకల్‌గా వున్న అధికారులకు ఆదేశాలు యిచ్చి పనులు చేయిస్తుంది. అంతేతప్ప నోడల్ వ్యవస్థకు, దీనికి సంబంధం లేదు. ఏవిధమైన అధికారాలు లేవు. ఉన్న సమస్యలు ఏమిటనేవి సెర్చ్‌చేయడానికి మాత్రమే అధికారుల బృందం ఏర్పాటు చేయడం జరిగిందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. కలెక్టర్స్, కమిషనర్స్ కాన్ఫరెన్స్ జరిగిన మాట వాస్తవం . దానిలో కూడా మంచి నిర్ణయాలు తీసుకున్నాము. ఆ నిర్ణయాల ప్రకారం మా దగ్గర క్రింది వరకు, 11వ ఫైనాన్స్ కమిషన్, 12వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా వచ్చే డబ్బు మేము తప్పకుండా మునిసిపాలిటీలకు వున్న అవసరాలను బట్టి ఇప్పటివరకు యిస్తూనే వస్తున్నాము. వేరే వుద్దేశంతో ఈ సంస్థను పెట్టడం గాని, మరొకటి గాని లేదు. గౌరవసభ్యులు దేవేందర్ గౌడ్ గారు ఎన్నికలు జరపలేదని అన్నారు. ఒక సమగ్రమైన నివేదికను తయారు చేసి , చట్టం తయారు చేసి పెడతాము. మునిసిపాలిటీలకు వేరే చట్టం వుంది. కార్పొరేషన్స్‌కు వేరే చట్టం వుంది. వీటన్నింటిని సమన్వయం చేసి , సమగ్రమైన చట్టం తయారుచేసి తద్వారా ఎన్నికలు జరపాలనే వుద్దేశమే తప్ప , వీటిని వాయిదా వేయాలనే అభిప్రాయం ప్రభుత్వానికి లేదని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. కళా వెంకటరావు: అధ్యక్షా, మంత్రిగారు ప్రజా ప్రతినిధులను యిన్‌వాల్వ్ చేశామని చెబుతున్నారు. అది కరెక్ట్ కాదు. నోడల్ వ్యవస్థలో నోడల్ ఆఫీసర్ వెళ్లి వార్డ్ లెవెల్‌లో మీటింగ్స్ కండక్ట్ చేసి అక్కడి ప్రజలు యిచ్చే అర్జీలు తీసుకొని, వారి

అవసరాలు ఏమిటనేది కరెక్ట్‌గా తెలుసుకుంటారు. నోడల్ వ్యవస్థలో వార్డ్ లెవెల్‌లో అనేక మీటింగ్స్ పెట్టి ప్రజల సలహాలను స్వీకరించి ,తయారు చేసిన నివేదికలను యింప్లిమెంట్ చేయడానికి, కౌన్సిల్ వాటిని యింప్లిమెంట్ చేసేటట్లు చేస్తుంది తప్ప నోడల్ ఆఫీసర్స్‌కు ' సే ' కాని స్వంతగా అమలు చేసే పరిస్థితి కాని లేదు. ఎ . రాష్ట్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తయారు చేసే నివేదికలకు సంబంధించి ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్స్, వార్డ్ లెవెల్ నుండి మునిసిపల్ చైర్మన్ వరకు ఎవరి యిన్‌వాల్వ్‌మెంట్ లేదు. వారిని కూర్చోబెట్టలేదు, కూర్చోబెట్టము అని అంటున్నారు. ఎన్ని వార్డులలో కలెక్టర్ గారు మీటింగ్స్ పెట్టారు? ఆ మీటింగ్స్‌లో ప్రజలు ఎన్ని అర్జీలు యిచ్చారు? ప్రజా ప్రతినిధులను, ఎంఎల్ఏలను ఎంతమందిని పెట్టారు? బి. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఎప్పుడు వచ్చినా 1956 నుండి యిప్పటివరకు, ఈ 40 సంవత్సరాల కాలంలో నాలుగుసార్లే స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టారు. వీరు వచ్చిన ప్రతిసారి యాక్టులను సరిచేసి ఎన్నికలు జరుగకుండా డిలే చేయడానికి కారణం ఏమిటి? ఎందుకు భయపడుతున్నారు? దీనికి సంబంధించి ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. సి. 1992లో అధికారానికి వచ్చినప్పుడు పెట్టవలసిన ఎన్నికలు పెట్టలేకపోతే 1994– 95లో యన్.టి. రామారావు గారు అధికారానికి వచ్చిన తరువాత పెట్టిన విషయం నిజమా, కాదా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మంత్రిగారు రాష్ట్ గురించి చెప్పారు. ఈరోజు ఎలెక్టెడ్ బాడీస్ వున్నాయి. ఒక ప్రాంతంలో ఏదైనా ఖర్చు చేయాలన్నా, ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమం తీసుకున్నా తప్పకుండా కౌన్సిల్‌కు పెట్టాలి. ఆల్‌రెడీ కౌన్సిల్ వుంది. కౌన్సిలర్స్, చైర్మన్ వున్నారు. బాడీలో డిస్కషన్ అవుతుంది. ప్రజా అవసరాలను గురించి డిస్కస్ చేసినతరువాత ఉన్న ఫండ్స్ ప్రకారం మంజూరు యిస్తారు. ఏ అధికారాలను వారికి యిస్తున్నారు? వారు ప్రత్యేకంగా చేసేది ఏమిటి? మునిసిపల్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ అధికారి అందరూ పార్ట్ అండ్ పార్సిల్ ఆఫ్ ది సిస్టమ్. కొత్తగా కలెక్టర్‌ను పెట్టినా, వారి ద్వారా వీరు నడిపించడం తప్ప మరొకటి కాదు. ఎన్నికలు పెట్టకపోవడానికి కారణం, మునిసిపల్ యాక్ట్‌లో, కార్పొరేషన్స్ యాక్ట్‌లో లోపాలు వున్నాయని అంటున్నారు. వీరు అధికారంలోకి వచ్చి పది నెలలైంది. దీని పైన చాలా డిబేట్ చేశారు. యాక్ట్ తేవడం ఎంతసేపు? సమగ్రమైన యాక్ట్ ఈ బడ్జెట్‌లో తేవలసివున్నది. ఇప్పటికి శాసనసభ మూడు సార్లు సమావేశమైంది. ఇన్నిసార్లు శాసనసభ జరిగినప్పుడు యాక్ట్ తేవచ్చు కదా. ఎన్నికలు పెట్టకుండా పోస్ట్‌పోన్ చేయాలనేది వారి అభిమతం . ఈ వ్యవస్థ ద్వారా ఎన్నికలు నిర్వహించకుండా వారే పెత్తనం చెలాయించాలనేది వారి దురుద్దేశం . ముఖ్యమంత్రిగారు నగర బాట కార్యక్రమానికి వెళ్లినప్పుడు రాష్ట్ వారు తమ నివేదికను వారి ముందు పెడతారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి తప్ప పరిపాలనా యంత్రాంగం లేదు. ముఖ్యమంత్రి నగరబాట కోసం మునిసిపాలిటీలు ఎదురు చూడాలా? అంతవరకు సమస్యలను పరిష్కరించుకోకుండా వారి ద్వారానే సమస్యలు తీరడం కోసం, అంతవరకు ప్రజలు వెయిట్ చేయాలా? ఇదెక్కడి అన్యాయం? ఇది పూర్తిగా సెంట్రలైజ్ చేయడమే, స్థానిక సంస్థల అధికారాలను కుదించడమే అవుతుంది. ఇది దుర్మార్గమైన ఆలోచన. ఇది స్థానిక సంస్థల అధికారాలలో తలదూర్చడమే అవుతుంది.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, సభ్యులు చెప్పారు రామారావు గారు వచ్చినప్పుడు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపినట్లు, కాంగ్రెస్ హయాంలో జరపనట్లు. రామారావుగారి హయాంలో ఎన్నికలు జరిపిన మాట నిజమే. పంచాయతీల ఎన్నికలు సంవత్సరం వరకు జరపకపోతే , ఆనాడు వున్న కమిషనర్ హైకోర్టుకు పోతే హైకోర్టు గట్టిగా మందలించిన తరువాత ఎన్నికలు జరిపిన విషయం మరచిపోవద్దు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

అంతే కాకుండా హైదరాబాదు కార్పొరేషన్ ఎన్నికలు మేము రెండు సంవత్సరాలు జరిపి వుండకపోవచ్చు. మీరు అధికారానికి వచ్చిన తరువాత ఎన్ని సంవత్సరాలకు ఎన్నికలు జరిపారో ఆలోచించండని మనవిచేస్తున్నాను.

ఉ.9.30

అదే కాకుండా, కోఆపరేటివ్ ఎన్నికల్ని మీరు అధికారంలోకి వచ్చేక ఎప్పుడైనా ఒక్కసారైనా జరిపారా? ఇప్పటి వరకూ ఎందుకు జరపలేదో ప్రజలకు తెలుసు. అందుచేత, ఎన్నికలు మీ పరిస్థితుల వల్ల మీరు చేయలేకపోయారు, మేము కూడా కొన్ని కారణాల వల్ల జరపలేకపోవచ్చును. అక్కడికి మీరేదో సర్వాంగసుందరంగా కార్యక్రమాలు చేసినట్లు, మేము చేయలేకపోయినట్లు కాదు. గౌరవ సభ్యులు దేవేందర్ గౌడ్ గారు చెప్పినట్లు నోడల్ వ్యవస్థకు ర్యాప్ట్‌కు అసలు సంబంధమే లేదు. నోడల్ వ్యవస్థ కేంద్రీకరించబడి 74వ చట్టం ప్రకారం వికేంద్రీకరించుకుని ఒక అధికారిని పెట్టి, వారికి ఈ సవరణ ద్వారా సర్వాధికారాలు సంక్రమింపజేసి, ప్రజాప్రతినిధులకు ఒక్క శాతం కూడా అధికారాలు లేకుండా చేశారు. సర్వాధికారాలు వారికి ఇచ్చి, అన్నీ ఆయన అధికారాల మేరకు పరిపాలన చేయడం జరిగింది. కాని ఇది ఆ ఉద్దేశ్యంతో చేసింది కాదు. ముఖ్యమంత్రి గారు పర్యటనలు చేసేది, ఏవైనా ఇంకే పనులైనా జరగకపోతే, స్వయంగా చూసి అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చి, కొంచెం స్పీడుగా పనులు జరగాలని తెచ్చారే తప్ప ఇది ఎవరి అధికారాలనో కేంద్రీకరించి, వాటిని హరించాలనే దురుద్దేశం ప్రభుత్వానికి లేదు. చాలా మంచిగా అభివృద్ధిని సాధించాలనే అభిప్రాయం, స్పీడుగా చేయాలనే ప్రభుత్వ ధ్యేయం. ముఖ్యమంత్రి గారి ధ్యేయం. ఎన్నికల విషయంలో సక్రమంగా చట్టం చేయాలని, ఈ గౌరవ సభలో చట్టాన్ని ఇంట్రడ్యూస్ చేశాము. కాని అది చర్చకు రావడం లేదు. మీరు అందుకు అవకాశం ఇవ్వడం లేదు. మంచి కార్యక్రమాలకు సభలో చర్చ జరగనివ్వడం లేదు. నేను రెండు సభలలో ఉన్నాను. ఇది మూడవ సభ. చాలా ఉన్నతమైన నాయకులతో ఉన్నాను. ప్రజా సమస్యలపై చర్చలకు సభలో అవకాశం కలగడం లేదు . దానికి పూర్తి బాధ్యత మీదే.

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరాలు.) (అంతరాయం)

## ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.లో కాంట్రాక్టు పద్ధతిపై ఉపాధి

ప్రశ్న నెం. 124(2122)

సర్వశ్రీ ఎం.ఎ. గఫూర్, నోముల నరసింహయ్య, సున్నం రాజయ్య (భద్రాచలం), పాటూరు రామయ్య (నిడుమోలు), టి. వీరభద్రం (ఖమ్మం), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), ఎం. నరసింహ (ఇబ్రహీంపట్నం), కె. లక్ష్మణ మూర్తి (నాగూరు), కె. వెంకట నరసయ్య (మధిర)– గౌరవనీయులైన రవాణా శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. ఎపిఎస్ఆర్‌టిసి, కాజువల్, కాంట్రాక్టు ప్రాతిపదికపై పెద్ద సంఖ్యలో వ్యక్తులను ఉద్యోగాలలో చేర్చుకుంటున్న విషయం వాస్తవమేనా;

ఆ. వారి సర్వీసులను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా ఉందా ;

ఇ. లేనట్లయితే , అందుకు గల కారణాలేమిటి?

**రవాణా శాఖా మంత్రి ( శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి) :**

అ. అవునండీ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, కాజువల్ ప్రాతిపదికపై డ్రైవర్లను, కండక్టర్లను, మెకానిక్‌లను, శ్రామికులకను చేర్చుకుంటున్నది. కొన్ని ప్రధానేతర కార్యక్రమాల కోసం ఎపిఎస్ఆర్‌టిసి టెండర్ల ఆధారంగా కాంట్రాక్టర్లకు పని కాంట్రాక్టులను అప్పగిస్తున్నది.

ఆ మరియు ఇ. ఎపిఎస్ఆర్‌టిసి కాజువల్ ఉద్యోగులను సంబంధించినంత వరకూ, వారి సర్వీసులను ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాలకు లోబడి దశల వారీగా క్రమబద్ధీకరించడమవుతున్నది.

(తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యుల నుంచి అంతరాయం)

MR. SPEAKER: The question does not relate to elections. It only relates to R.A.F.T. That has been answered. మీరు అడిగేరు, వారు చెప్పేరు గఫూర్ గారూ, అడగండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఎలక్షను గురించి అడుగుతామండీ.

MR. SPEAKER: That is enough. The question does not relate to elections. మీరు రెండు సార్లు సప్లిమెంటరీస్ అడిగేరు. We will leave it there. The question does not relate to that. గఫూర్ గారూ మట్లాడండి. I am sorry. I made it very clear. మీరు అడిగేరు, వారు చెప్పేరు. The question does not relate to elections. It relates to R.A.F.T. Since you made a mention, the Hon'ble Minister also made a mention. I am sorry. మీరు డీవియేట్ అయ్యారు, వారూ చెబుతూపోయారు.

శ్రీ ఎం. ఎ. గఫూర్ : సార్, ఇప్పుడు ..

(Interruptions)

MR.SPEAKER: Kindly take your seats. I am sorry. I cannot deviate from the main question. There has been deviation from both the sides. I cannot allow further deviation. I am making it very clear.

శ్రీ ఎం.ఎ. గఫూర్ : మినిస్టరు గారు బి,సి లకు సమాధానం చెబుతూ ఆర్‌టిసి క్యాజువల్ ఉద్యోగులకు సంబంధించినంత వరకూ వారి సర్వీసులను ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాలకు లోబడి క్రమబద్ధీకరించడమవుతున్నది అన్నారు. ఆర్‌టిసి అటానమస్ బాడీ. కాని లేబర్ ..

MR. SPEAKER: It does not relate to the elections. Kindly take your seats. I gave you enough opportunity. రెండు సార్లు అడిగేరు, క్వశ్చన్‌ను మీరు డీవియేట్ చేశారు, వారూ డీవియేట్ అయ్యారు.

శ్రీ ఎం.ఎ. గఫూర్ : మా సమస్య కూడా ప్రధానమైనదేనండీ. వేలాదిమంది కార్మికులు ఎదురు చూస్తున్నారు.

శ్రీ ఇ. దయాకర రావు (వర్ధన్నపేట): ప్రొటెస్టు చేస్తామండీ.

మిస్టర్ స్పీకర్ : ఒకటి రెండు సార్లు సప్లిమెంటరీస్ అడుగుతారు. ఎన్నిసార్లు అడుగుతారు? what is this ?

శ్రీ ఎం.ఎ. గఫూర్ : ఇట్లా అయితే ఎట్లా సార్? వారు ప్రొటెస్టు చేస్తారట, ఇవ్వండి.

MR. SPEAKER: The issue is closed. Please take your seats.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం ) : అధ్యక్షా, ఈ రోజు మీరు చూస్తే, మునిసిపాలిటీలలో రిఫారమ్సు పేరుతో కాలయాపన చేయడం, మునిసిపల్ కార్పొరేషన్సుకు చట్టం తెస్తామని చెప్పడం, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు. రాజ్యాంగపరంగా 73, 74 సవరణ ప్రకారం ఎన్నికలు పెట్టాలని ఉంది. దీనిలో చిన్న లొసుగు ఉంది. మామూలుగా అయితే, ఎన్నికలు కమిషర్సు పెట్టాలి. కాని వార్డు డీవియేషన్సు ప్రభుత్వం చేయాలి. ఈ లొసుగును పెట్టుకుని, కావాలని కాలయాపన చేస్తున్నారు. నిజానికి ఈ నెల 28 నాటికి కొత్త బాడీ రావాలి. ఈరోజు ర్యాప్ వ్యవస్థను ఏర్పాటు చేసి, దొడ్డిదారిన

అధికారం చెలాయించాలని చూస్తున్నారు. నోడల్ ఆఫీసర్సు వచ్చినపుడు స్థానిక సంస్థల ఆధ్వర్యంలో మునిసిపల్ ఛైర్మన్‌ల ఆధ్వర్యంలో వార్డు మెంబర్సు పనిచేసే పరిస్థితి ఉంది. ఈ రోజు పూర్తిగా మునిసిపల్ అధికారుల పెత్తనం తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు మినిస్టరు గారు చెప్పేరు, డిస్ట్రిక్ట్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని క్రియేట్ చేశారని. అలాంటిది ఇంతవరకూ ఎక్కడా లేదు. మేము కూడా 9 ఏళ్లు పాలన చేశాం. ఎప్పుడూ లేదు. ఇలాంటి వ్యవస్థను క్రియేట్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక మాట చెప్పారు. మొదటి సంతకం స్థానిక సంస్థల కొరకు చేసి, వాటిని బలోపేతం చేస్తామన్నారు. ఒకటి కాదు వారు ఎన్నో సంతకాలు పెట్టి ఏ విధంగా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయాలని అందుకోసం ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, వీరికి ఒక చరిత్ర ఉంది. మీరు ఎన్నడూ స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టలేదు. భయపడతారు. ధైర్యం ఉంటే ఒక టైము ఇవ్వండి. ఏప్రిల్‌లో గాని, మేలో గాని పెట్టండి. మీ నిజాయితీ నిరూపించుకోండి. మీరు భయపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే ఓడిపోతామని పిరికితనంతో చేస్తున్నారు. అధికారంలో లేనపుడు ఒక మాట, ఉన్నపుడు ఒక మాట చెప్పి, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారు. మీకు ధైర్యం ఉంటే ఎన్నికలు పెట్టండి.

ఉ 9 . 40

మీకు ధైర్యం ఉంటే స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టండి . ఎన్నికలు పెట్టి స్థానిక సంస్థలకు అప్పగించండి మీరు రాజీవ్‌గాంధీగారి జపం చేస్తున్నారు . రాజీవ్‌గాంధీగారు ఆ రోజు స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వాలని, 73, 74 ఎమెండ్‌మెంట్ తేవాలని చెప్పారు . అలాంటి స్ఫూర్తి మీకుంటే, ఎట్టి పరిస్థితిలోను, కూడా ఎన్నికలు పెట్టడానికి ముందుకు రావాలి . ఎట్టి పరిస్థితిలోను ఎన్నికలు పోస్ట్‌పోన్ చేయడం కరక్టు కాదు . స్థానికసంస్థలకు స్వయం ప్రతిపత్తి కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు . ఇది మంచిది కాదు . దీనిని పార్టీ తీవ్రంగా నిరసిస్తూ, వాకౌట్ చేస్తున్నాము .

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఒక ప్రధానమైన అంశం, అసెంబ్లీలో ప్రతిదీ ప్రధానమైన అంశమే ఈ చట్టసభలలో చర్చకు వస్తుంది . ఈ రోజు వచ్చింది మునిసిపల్‌కు సంబంధించిన చర్చ కానీ ఎన్నికలకు సంబంధించింది కాదు . ఎన్నికల కోసం చెప్పినపుడు, మేము ఉన్నపుడు బెంగాల్‌లో గానీ, కేరళలో గానీ క్రమం తప్పకుండా ఎన్నికలు జరుపుతున్న చరిత్ర కలిగి వున్నాము . మా వైపు నుండి అనేకసార్లు చెప్పాము . మంత్రిగారు చెప్పారు . కోర్టు చివాట్లు వేస్తే తప్ప మీరు ఎన్నికలు పెట్టలేదని మంత్రిగారు కూడా చెప్పారు . అవకాశం దొరికితే సభా సమయం వృధా అవుతుంది . వామపక్షాలు ఎన్నికలు 5 సంవత్సరాలకు ఒకసారి పెట్టాలని ప్రతిసారీ చెబుతూనే వున్నాము . అదే ఇప్పుడూ చెబుతున్నాము . అసలు ఈ ప్రశ్నకు దానికి సంబంధం లేదు . దీనికోసం ఉదయం అరగంట సేపు సమయం పోయింది . నిన్న అనవసరంగా పోయింది . సమయం అనవసరంగా వృధాగా పోవడానికి మ్యాచ్ ఫిక్సింగ్ అవుతున్నది . ప్రజా సమస్యలు వున్నాయి . దీనిమీద మొన్ననే రూలింగ్ అడిగాము . ఏదన్నా అంశం ఉంటే 5, 10 నిముషాలు అంటే విలువ ఉంటుంది . అరగంట పోయింది . తమరు ఆలోచించాలి . ఇంకా అసందర్భమైన విషయాలలో ఈ రకంగా సభాసమయం వృధా కాకుండా చూడాలి . ప్రతి మెంబరుకు హక్కు ఉంటుంది . తమరేదో ప్రజా హక్కులకోసం ఉన్నట్లు ఇతరులు లేనట్లు నక్క ఎన్ని వాతలు పెట్టుకున్నా పులి కాదు . ఈ విషయం గమనించకుండా ఉంటున్నారు . ఎన్ని తప్పులు చేశారు సార్ వాళ్లు ?

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, స్థానిక సంస్థలకు సంబంధించి 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరపాల్సిన బాధ్యత ఉంది . ఈ మునిసిపాలిటీలకు సంబంధించిన అంశాల మీద మొన్న తెలుగుదేశం పార్టీ వాకౌట్ చేసింది . ఈ రోజు ఎన్నికలు సకాలంలో జరపలేదని వాకౌట్ చేయాల్సిన అవసరం

ఉందని నేను భావించడంలేదు . ఎన్నికలు జరగాలని అందరం కోరుకుంటున్నాము . కోర్టులో కొన్ని లిటిగేషన్లు ఉన్నాయి . దాని గురించి చర్చ, వార్డుల పనులు జరుగుతున్నాయి . మా పార్టీ వైపు నుండి మా అభిప్రాయం చెప్పాము . ఎన్నికలు జరిపి స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వడం సమంజసంగా ఉంటుందని చెప్పాము . వారు అధికారంలో ఉన్నపుడు చేయలేదు . తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు 95 లో గానీ, 2001 లో గానీ సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పు చెప్పేవరకు జరపలేదు . ఎవరు అధికారంలో ఉన్నపుడు వారు చేసుకుంటూ ఇంకొకరిని అనడం సమంజసం కాదు . అధికారంలో ఉన్నపుడు ఒకరకంగా, అధికారంలో లేనప్పుడు ఒకరకంగా ఉండడం కాకుండా, ఏదన్నా ఒక పద్ధతి ఉంటే బాగుంటుందని తమద్వారా నేను కోరుతున్నాను .

శ్రీ జి కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) ః అధ్యక్షా, రాష్ట్ పేరు మీద ముఖ్యమంత్రిగారు వచ్చేవరకు అనేక రకాల కార్యక్రమాలు ఆపివేస్తున్నారు . ఈ విషయం మొన్ననే ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాము . సంగారెడ్డి మునిసిపాలిటీలో గత 10 మాసాలుగా త్రాగునీటికి రెండు ప్రాజెక్టులు శాంక్షన్ అయినప్పటికీ కూడా ముఖ్యమంత్రిగారు వస్తారు, ప్రారంభిస్తారు అని అభివృద్ధి కార్యక్రమాలు ఆపివేస్తున్నారు . ఈ టూర్ డిసైడ్ చేశారా ? ఒక్క రాజీవ్ నగర బాట తప్ప పట్టణాలలో వేరే కార్యక్రమం ఏదే లేదు . కాబట్టి ఈ రాష్ట్ ద్వారా మిగతా అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు జరిగేవిధంగా ఆదేశాలు జారీ చేయాలి . నగరా బాట ద్వారా మీరు ఏదైతే అభివృద్ధి కార్యక్రమాలు ఆలస్యం చేస్తున్నారో దానికి బిజెపి నుండి నిరసన తెలియజేస్తున్నాము .

శ్రి కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి ) ః అధ్యక్షా, తమద్వారా ఒక రూలింగ్ అడుగుతున్నాను . ఏదైతే క్వశ్చనవర్లో వాకౌట్ చేయడానికి, అతి చిన్న కారణం తీసుకుని ప్రతిసారీ చిన్న ప్రశ్న మీద రాద్ధాంతం చేసుకుని, వాకౌట్ చేసే అవకాశం ఉందా ? ఏదన్నా డిస్కషన్ ఉన్నపుడు వాకౌట్ చేయండి . క్వశ్చన్ అయిన తరువాత రిప్లయి వచ్చిన తరువాత, ఆ రిప్లయి సమంజసంగా ఇచ్చిన తరువాత ఈ విధంగా చేయడం పట్ల ప్రతిపక్ష విధానాన్ని ఖండిస్తూ దీనిపై మీ రూలింగ్ అడుగుతున్నాను . నిన్నగాక మొన్ననే ఈ మునిసిపాలిటీల మీద సిమిలర్ క్వశ్చన్ వచ్చింది . క్రిస్టియన్ ఆస్థుల మీద నిన్నగాక మొన్న సభాసంఘం వచ్చింది . మళ్లీ ఈ రోజుకూడా అటువంటి క్వశ్చన్ వచ్చింది . ఇది ఒకసారి దృష్టిలో ఉంచుకుని తమరి సెక్రటేరియట్‌కు ఆదేశాలు ఇవ్వాలని మనవిచేస్తున్నాను .

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ)ః అధ్యక్షా, ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షం వారికి హక్కులు ఉన్నాయి . ఆ హక్కులు వారు అనుభవించవచ్చు . వారి హక్కుల భంగం ఏ దన్నా కలుగవచ్చు . వారి హక్కుల కొరకు మా హక్కులు భంగం అవుతుంటే కాపాడాలని కోరుతున్నాను . మాకు కూడా హక్కు ఉంది . వారికే కాదు . రాష్ట్ పేరు మీద , నేను కార్పొరేషన్ లో ఎన్నిక కాబడి వచ్చిన శాసనసభ్యుడిని . వరంగల్ కార్పొరేషన్లో కిషన్‌రెడ్డిగారు బిజెపి మేయర్‌గా ఉన్నారు . అన్ని పార్టీల నాయకులు కార్పొరేషన్‌తో కలిపి తెలుగుదేశం వారు కూడా రాష్ట్ క్రింద ఏడురోజులు నగరంలో పర్యటించి, సమస్యలను గుర్తించడం, ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం జరిగింది . ఏదో రాజ్యాంగేతరమైన పెత్తనాలు వస్తున్నాయి, స్థానిక సంస్థల హక్కులకు భంగం కలుగుతుందనే ఇష్యూ కాదు . సందర్భం లేకపోయినా, ఇక్కడ ప్రశ్నకు సంబధం లేకపోయినా, ఎన్నికల ప్రస్థావన తేవడం మంచిది కాదు . దయచేసి మీరు వారి హక్కులే కాదు, మా హక్కులను కూడా కాపాడండి అని తెలియజేస్తున్నాను .

శ్రీ కె రోశయ్య అధ్యక్షా, శాసనసభ ప్రారంభం కాగానే ఎడ్జర్నమెంట్ పేరుతో జరిగిన తతంగం గురించి మరల చెప్పాల్సిన అవసరం లేదు . ఈ ప్రశ్న గత 9 సంవత్సరాలుగా పరిపాలన చేసిన అనుభవం కలిగిన పెద్దలు, ప్రతిపక్ష నాయకులు, ఉప నాయకులు హేమాహేమీలు అందరూ ఉన్నారు . వారి ప్రశ్నకు ఉప ప్రశ్న అనే విషయం మర్చిపోయి

వారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నారు. తమరు విన్నారో లేదా? నాకు చాలా బాధ వేస్తోంది. వారు ఏమి చెప్పాలనుకున్నా, 16 మంది ఒక్కసారి లేచి అందులో ఒకాయన ఏయ్, ఎయ్ అని ఎవరిని చూస్తూ అంటున్నారో నాకు అర్థం కావడంలేదు. ఛైర్‌ను ఉద్దేశించి అంటే అంతకంటే హేయమైన చర్య మరొకటి ఉంటుందా ? లేకపోతే మంత్రులను ఉద్దేశించి అంటున్నారా ? ఏమి సంభాషణ ఇది ? ఈ సంస్కృతి ఏమిటి ? ఎక్కడ నేర్చుకుని, ఎక్కడ ట్రైనింగ్ పొంది వచ్చారు ? నాకు అర్థం కావడంలేదు. నిరసన చెప్పాలంటే సంపూర్ణమైన హక్కు ఉంది. మాట్లాడడానికి హక్కు ఉంది. అయితే ఆ హక్కులోపల మాట్లాడాలి. దేవేందర్ గౌడ్‌గారికి తమరు అనుమతి ఇస్తే ఉపప్రశ్న వేస్తారని మేము అనుకున్నాము. వారు ఏమేమిటో మాట్లాడడం ప్రారంభించారు. వారు ఎన్నికల నిర్వహణ గురించి మాట్లాడుతారా ? 1995 జూలైలో కోపరేటివ్ సంస్థలకు ఎన్నికలు జరిగాయి. తరువాత మూడు సంవత్సరాలకు 1998 లో వచ్చాయి. 98 లో ఎన్నికలు పెట్టాల్సిన పెద్దమనుషులు, అధికారంలో ఉంది సంస్కరణలు తెస్తున్నాము, బోగస్ మెంబర్‌షిప్ ఎలిమినేట్ చేస్తున్నాము అని అన్నారు. రెండేండ్ల తరువాత 2000 లలో అయినా సంస్కరణలు తెచ్చారా ? 2004 లో ప్రజలు కాదని ఇంటికి పంపేవరకు కూడా 6 మాసాలకు ఒకసారి చట్టసవరణ కాదు, జివో పేరుతో ఇలాంటి పెద్దమనుషులు గురివింద గింజ కు క్రింద నలుపు తెలియదట. వాళ్లు మాట్లాడుతారా ? 74 సవరణ చట్టం చూడండి. చాలా క్లియర్‌గా గడువు అయిపోయిన తరువాత ఆరుమాసాలలో ఎన్నికలు జరిపించుకునే దానికి ప్రభుత్వానికి అవకాశం ఉంది. మిత్రులు చెప్పినట్లుగా ఈ ప్రశ్న దానికి సంబంధించిది కాదు. అయినా కన్సిడరేషన్‌లోకి తీసుకుని, పెద్దమనిషి, చాలా సంవత్సరాలు చేసినవారు మాట్లాడుతున్నారు అనుకుంటే ఆరుమాసాలు ఉందని తెలిసో, తెలియకో మావాళ్లు అన్నమాట కొంచెం కటువుగా ఉంటుంది గానీ, అవన్నీ లేకుండా మాట్లాడడం ఏమి పద్ధతి ?
ఉ.9.50

ప్రొటెస్ట్ చేస్తామన్నారు. ఆ ప్రొటెస్ట్ ఏమిటి? వారి సమాధానంతో తృప్తి చెందడం లేదు. మేము బయటకు వెళుతున్నాము అంటే, సరిపోదు. వారు అవకాశం ఇచ్చారు కాబట్టి మళ్లీ ప్రతిపక్ష నాయకులు పూర్వాపరాలు మాట్లాడారు. మధ్యలో వారు మీకు ధైర్యం ఉంటే, మీరు వెన్నుపోటు పొడుస్తారాఅని మమ్ములను అంటారు. అది అందరికి చేతనవుతుందా? అది కొందరికే పేటెంట్ రైట్. ఈ దేశంలో మరెవరికీ ఆ రాత లేదు, ఆ పేరు లేదు. నా లాంటి వారు అన్నా పిచ్చిముండాకొడుకు నీకేమి చేతనవుతుందని ఫలానా ఆయన అంటారని జనం అంతా అంటారు. మనం ఇంక ఏమి మాట్లాడదామన్నా 7 రోజులు మాత్రమే ఉంది. 7 రోజులయినా సభను కొంచెం అర్థవంతం గా నడుపుకోవడానికి ప్రయత్నం చేయాలి. వారిలో నర్సింహయ్యగారు, వెంకటరెడ్డిగారు ఎవరు మాట్లాడినా కానీ సభను సవ్యంగా నడుపుకోవడానికి తోడ్పడి సలహాలు చెబుతున్నారు. వాటిని పరిగణనలో తీసుకొని కొంచెం కంట్రోల్ చేయాలని తమద్వారా అపీల్ చేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః రోశయ్యగారు, ప్రతిపక్ష నాయకుల గురించి మాట్లాడుతూ, వెన్నుపోటు పేటెంట్ రైట్ గురించి ప్రతిపక్ష నాయకులు మాట్లాడారని అన్నారు. చిన్న కరక్షన్. ప్రతిపక్ష నాయకులు వెన్ను పోటుఅని అనలేదు. దొడ్డిదారిఅని అన్నారు.

శ్రీ కె. రోశయ్యః నాకు అభ్యంతరం లేదు. ఆ పదాన్ని విత్‌డ్రా చేస్తున్నాను

MR. SPEAKER : Now, the records have to be set right.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః దొడ్డిదారి అయినా, వెన్ను పోటు అయినా రెండిటికీ పేటెంట్ రైట్ ఆయనదే.

శ్రీ జి. కిషన్ రెడ్డిః ఎలక్షన్స్ పెట్టమనండి....

శ్రీ ఎం.ఏ. గఫూర్ః మంత్రిగారు చెప్పిన దానిలో ప్రభుత్వ ఆదేశాలనుబట్టి దశల వారీగా క్రమబద్ధీకరించడం అవుతుందని అన్నారు. నన్ను కిషన్ రెడ్డిగారి ప్రక్కన కూర్చోబెట్టారు. ఆయన హైజాక్ చేస్తున్నారు. ఆర్.టి.సి.లో 6,000 మందికిపైగా క్యాజువల్ ఉద్యోగులు ఉన్నారు. దాదాపు ఏడెనిమిది సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. రోజువారీ కూలిలకు పని ఉంటుందో, లేదో గ్యారెంటీ లేదు. ఎక్కడ పని ఉంటే, అక్కడే రోజంతా చేయాలి. వీరికి మిగతా పర్మనెంట్ వర్కర్స్‌లాగా ఏ సౌకర్యాలు ఉండవు. వీరందరికి కూడా వీక్లీ హాఫ్ ఉండదు. బస్‌పాస్ ఉండదు. ఇంక్రిమెంట్స్ ఉండవు. లీవ్స్ ఉండవు. డ్యూటీ గ్యారెంటీ ఉండవు. రోజూ వెళ్లి ఉండాలి. ఎవరయినా ఆబ్సెంట్ అయితే పెట్టుకుంటారు. ఈ రకంగా ఇబ్బంది పడుతున్నారు. ఆర్.టి.సి.లో స్టాండర్డ్ నార్మ్స్ ఉన్నాయి. ఒక స్టాండర్డ్ నార్మ్‌కి ఎంత మంది డ్రైవర్స్, క్లీనర్స్ ఉండాలి. 2.6 షెడ్యూల్ నార్మ్ ఉంది. ఆర్.టి.సిలో ఈ రోజు ఉండే బస్సులకు స్టాండర్డ్ నార్మ్స్ ప్రకారంగా ఎంత మంది వర్కర్స్ కావాలి. మాకు తెలిసిన సమాచారం మేరకు దాదాపు ఆరు, ఏడు ఖాళీలు ఉన్నాయి. 6,000 మంది పని చేస్తున్నారు. అందరిని రెగ్యులర్ చేయడానికి ఏమి ఇబ్బంది? అడిషనల్‌గా ఏమీ లేదు. వీరి చేత డబుల్ డ్యూటీ చేయిస్తున్నారు. పర్మనెంట్ వర్కర్ ఒక డ్రైవర్ పని చేస్తే, రెండు జీతాలు చట్టప్రకారంగా ఇవ్వాలి. ఒక జీతంతో పని చేయడానికి వర్కర్స్‌ని రెడీగా పెట్టుకొని డబుల్ డ్యూటీ చేయిస్తున్నారు. వారికి సెలవులు లేవు. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వారికిది అంతా గగనం అయిపోతుంది. క్యాజువల్ వర్కర్స్ అల్లాడిపోతున్నారు. వారిని ఎప్పటిలోగా పర్మనెంట్ చేస్తారు? ఇక రెండవది, కాంట్రాక్ట్ వర్కర్స్‌కి సంబంధించి మనకు లేబర్ డిపార్ట్‌మెంట్‌వారు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చారు. జి.వోలు ఉన్నాయి. ఏ వర్క్ అయినా, టెండర్ మీద కాంట్రాక్ట్ వర్క్స్‌ని తీసుకునేటప్పుడు ప్రభుత్వం ప్రిస్క్రైబ్ చేసిన మినిమం వేజ్‌కన్నా తక్కువ ఉండే టెండర్‌ని అంగీకరించకూడదు, ఇది ప్రభుత్వ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. లేబర్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి మినిస్టర్ చెప్పారు. ఆర్.టి.సిలో వెళ్లి ఇన్స్‌పెక్ట్ చేయమనండి. ఆర్.టి.సి.లో స్వీపర్‌కి రు.20, ఆ దళిత మహిళకు ఇచ్చి పని చేయించుకుంటారు. వారికి మినిమం వేజెస్‌లో ఎలాంటి హక్కు లేదు. ఈ.ఎస్.ఐ., ప్రావిడెంట్ ఫండ్ లేదు. వెట్టిచాకిరీ చేస్తున్నారు.కాబట్టి ఈ కాంట్రాక్ట్ వర్కర్స్‌కి మినిమం వేజెస్ అష్యూరెన్స్ ఎప్పటిలోగా ఇస్తారు. క్యాజువల్ వర్కర్స్‌ని ఎప్పటిలోగా పర్మనెంట్ చేస్తారో దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డిః గఫూర్‌గారు అన్నీ అడుగుతున్నారు. వారిని అనేక సందర్భాలలో అభినందించడం జరిగింది. ఎందుకంటే, వారు చెప్పినట్లు నిజంగా, 5,243 మంది క్యాజువల్ లేబర్ ఉన్నారు. గత 7 సంవత్సరాలుగా పర్మనెంట్ చేయకుండా పోయిన ప్రభుత్వం ఉంది. ఇది వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. మేము వచ్చిన తరువాత రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ప్రభుత్వం వచ్చిన తరువాత దీనికి శ్రీకారం చుట్టి క్యాజువల్ లేబర్‌ని పర్మినెంట్ చేసే విధానానికి తొలివిడతగా షుమారు 900 మంది క్యాజువల్ లేబర్‌ని పర్మనెంట్ చెయడం జరిగింది. శ్రీకారం చుట్టాముకానీ పూర్తిగా 5,243 మందిని ఒకేసారి పర్మనెంట్ చేయడం సాధ్యం కాదు కాబట్టి వారందరికి చేయాలనే సదుద్ధేశ్యంతో ఆ ప్రక్రియ మొదలయింది. ఇంకో సంవత్సరం, సంవత్సరంన్నర లోపల పర్మనెంట్ చేయడానికి పూనుకుంటాము. అదే విధంగా, చనిపోయిన కుటుంబాల పిల్లలకు షుమారు 600 మంది వరకూ అటువంటి వారుంటే, ఒక్కరిని కూడా ఆ నాలుగు సంవత్సరాల్లో వారు పర్మనెంట్ చేయలేదు. మేము వచ్చాక 350 మందికి ఉద్యోగాలు ఇచ్చాము. మిగతావారికి రాబోయే రోజులలో ఖాళీలు పడినప్పుడు ఉద్యోగాలు ఇస్తామని మనవిచేస్తున్నాను. కాంట్రాక్ట్ లేబర్ గురించి, ప్రధానేతర పనులకు సంబంధించినంతవరకూ కాంట్రాక్ట్ ఇవ్వడం జరుగుతుంది. ఆ కాంట్రాక్ట్ ఇచ్చిన సమయంలో అగ్రిమెంట్ చేసుకోవడం జరుగుతుంది. ఆ లేబర్‌కు కార్మిక చట్టంమేరకు అన్ని వసతులు, బెనిఫిట్స్ ఇవ్వాలి. ఎక్కడైనా ఉల్లంఘిస్తే, తప్పకుండా వారిపై చర్య తీసుకుంటాము. వారు చెప్పినట్లు, స్వయంగా, దానిని పరిశీలింప చేసి ఎక్కడెక్కడ అమలు జరపడం లేదో, అమలయ్యే విధంగా పరిశీలన చేస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : Now, the Government is coming forward positively. You have any more things to submit.

శ్రీ ఎం.ఏ. గఫూర్: ట్రాన్స్‌పోర్ట్ శాఖామాత్యులకు ఎందుకు సందేహం కలిగిందో. మంచి పనులు చేస్తే అభినందిస్తాము. అలా అభినందిస్తే మళ్లీ ప్రశ్న వేయరాదంటే ఎలా? 6,000 మంది ఉంటే 900 మందిఅని అన్నారు. ఒకటిన్నర సంవత్సరం అంటున్నారు. ఆరు, ఏడు సంవత్సరాల నుండి ఆల్‌రెడి వారంతా చేస్తున్నారు. ఒక సంవత్సరం టార్గెట్ పెట్టుకొని చట్ట సభలో మనం మాట్లాడుతున్నాము. కాంట్రాక్ట్ వర్కర్స్‌ని అగ్రిమెంట్ ప్రకారంగా, తీసుకుంటామన్నారు. మినిమం వేజెస్‌కి తక్కువకి టెండర్స్ ఫైనలైజ్ చేస్తున్నారు. టెండర్స్ అప్రూవ్ చేయమని లేబర్ డిపార్ట్‌మెంట్ సర్క్యులర్ ఇచ్చింది. టెండర్స్ అగ్రీ చేస్తున్నారు. మినిమం వేజెస్ ఇంప్లిమెంట్ చేయించమనండి.

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి: రెండు సంవత్సరాలలోగా 5,243 మందిని మేము పర్మనెంట్ చేస్తాము. ఇందాకే చెప్పాము. స్వయంగా, పరిశీలింప చేసి నేను అవసరమయితే, మాట్లాడి వారికి మినిమం వేజెస్ ఇంప్లిమెంట్ కాకపోతే అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాము.

ఉ.10.00

## పాఠశాలలలో పి.డి.ఎల కొనుగోలు

ప్రశ్న నెం. 40 (2287)

డా.డిఎల్.. రవీంద్రారెడ్డి (మైదుకూరు), శ్రీమతి కె. ప్రభావతమ్మ (రాజంపేట)- గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. పాఠశాలల్లో హాజరును మదింపు చేయడానికి 4700 పి.డి.ఏ.లను కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనా ?

ఆ. ఒక్క పి.డి.ఎ.ను కూడా ఉపయోగించని విషయం కూడా వాస్తవమేనా?

ఇ. అయితే, అందుకు గల కారణాలేమిటి ?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి ):**

అ. అవునండి.

ఆ. అవునండి. ఇప్పటి వరకు ఒక్క పి.డి.ఏ.ను కూడా ఉపయోగించని విషయం వాస్తవమే.

ఇ. హైదరాబాదులోని ఐ.ఐ.ఐ.టి. రూపొందించిన సాఫ్ట్‌వేరు, దానిని ఏర్పాటు చేసునప్పటి నుండి పి.డి.ఏ.లకు సరిపోక పోవడం ప్రధాన కారణం. అంతేకాకుండా, హైదరాబాదులోని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రూపొందించిన ఎం.ఆర్.సి. ల డెస్క్‌టాప్ సాఫ్ట్‌వేరు కూడా సక్రమంగా పనిచేయడం లేదు.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి :- అధ్యక్షా, 'డిపెప్' ఉద్దేశ్యం 14 సంవత్సరాల లోపు విద్యార్థులకు యూనివర్సల్ ఎన్‌రోల్‌మెంట్, యునివర్శల్ క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వాలన్నదే 'డిపెప్' ఉద్దేశ్యం. కానీ, డిపెప్ యాక్టివిటీస్ చూస్తే ఇది ఎక్కడా కనిపించడం లేదు. గత తెలుగుదేశం ప్రభుత్వం1998 నుండి 2004 సంవత్సరం వరకు అధికారంలో ఉన్నప్పుడు, దీన్ని పూర్తిగా నీరుకార్చారు.

ఉదాహరణకు, పనిచేయని పిడిఏ లు, ఆరు సంవత్సరాలుగా అమలు కాని పథకమని,  ఈ పర్సనల్ డిజిటల్ అసిస్టెంట్స్ ఇవి అన్నారు.  కొన్న తరువాత, ఆరు సంవత్సరాలు నిరుపయోగంగా ఉన్నాయి.  మొన్న, ఇదే శాఖకు సబంధించిన  కంప్యూటర్స్ విషయంలో హౌజ్ కమిటిని వేశారు.  దీనిని కూడా ఆ హౌజ్ కమిటికి రెఫర్ చేస్తారా?  1998-2004 సంవత్సరంలో ఈ కార్యక్రమాలు డిపెప్‌లో ఎస్.ఎస్.ఏ. క్రింద తీసుకోవాల్సిన కార్యక్రమంలో తీసుకొన్నప్పుడు,  గవర్నమెంట్ స్కూల్స్, ఎయిడెడ్ స్కూల్స్‌లో ఎన్‌రోల్‌మెంట్ పెరగాలి. దురదృష్టవశాత్తు విద్యార్థుల సంఖ్య 8లక్షల13వేలకు తగ్గింది. ప్రైవేటు అన్ ఎయిడెడ్ స్కూల్స్ 9లక్షల37వేలకు పెరిగాయి. దీనికి గల కారణాలు తెలుసుకోడానికి,  హౌస్‌కమిటికి దీన్ని కూడా నివేదించాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయంతో నేనూ ఏకీభవిస్తున్నాను.  ఇక్కడ  అన్నీ అవకతవకలు, పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లు ఎందుకు జరిగాయో కూడా  చెప్పడం జరిగింది.  విద్యార్థుల హాజరు మానీటరింగ్ చేయడానికే దీన్ని ఏర్పాటు చేయడం జరిగినా,  అవగాహన, ఆచరణ, నిబద్ధత కొరవడడం వల్ల సరైన విధంగా పని చేయడంలేదని నేను కూడా అనుకొంటున్నాను.  ఇది చక్కని ప్రాజెక్టే. కానీ, పనిచేయనప్పుడు ఎంత చక్కనిదాన్ని తీసుకొన్నా ఉపయోగం లేదని అర్థమయింది.  గౌరవ సభ్యులు చెప్పినట్లు,  1998లో ఈ ప్రాజెక్టు అమలుకి జి.ఓ. జారీ చేశారు.  అది ఆచరణలోకి రావడానికి నాలుగు సంవత్సరాలు పట్టింది.  అప్పుడైనా అది కార్యరూపంలో వచ్చిందా అంటే అదీ లేదు.  ఈ పి.డి.ఏ. సాఫ్ట్‌వేర్ ఐ.ఐ.ఐ.టి. వారి వద్ద  మరో సంవత్సరం నిలిచిపోవడం జరిగింది.  దీంట్లో ఒకరికి ఒకరికీ సంబంధం లేకుండా ఒక శాఖ మరో శాఖతో సమన్వయం లేకుండా తీసుకొన్న నిర్ణయాల వల్ల జాప్యం, పొరపాట్లు జరిగాయి.  అనుకొన్న లక్ష్యం చేరలేకపోయాము.  మొన్న కంప్యూటర్లకు సంబంధించి  హౌజ్ కమిటి వేశాము. దీన్ని కూడా హౌజ్ కమిటితో కావాల్సిన విచారణ జరిపించి, అన్ని విషయాలు సభ్యులకు తెలియజేస్తాను.

## ఆంధ్రప్రదేశ్ రేయాన్స్ లిమిటెడ్ కలుగచేస్తున్న కాలుష్యం

ప్రశ్న నెం.13(1970)

శ్రీ ఎమ్. సత్యనారాయణ రెడ్డి, శ్రీమతి బండారి షారారాణి (పరకాల) - గౌరవనీయులైన అటవీ, పర్యావరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ.  వరంగల్లు జిల్లా, కమలాపూర్‌లోని ఎ.పి. రెయాన్ లిమిటెడు నుండి వెలువడుతున్న కాలుష్యం కారణంగా పశువులు, ప్రజలు బాధ పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ?

ఆ.  అయితే, ఈ విషయంలో కాలుష్య నియంత్రణ మండలి తీసుకున్న చర్యలు ఏమిటి?

**అటవీ, పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ ఎస్. విజయరామరాజు ):**

అ.  అవునండి.

ఆ.  ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమను క్షుణంగా పర్యవేక్షిస్తూ,  కాలుష్య నియంత్రణ వ్యవస్థల స్థాయిని పెంచడానికి, ఎప్పటికప్పుడు ఆదేశాలను జారీ చేస్తున్నది.  మండలి ఆదేశాలను అనుసరించి, పరిశ్రమ, ఇటీవల జల, వాయు కాలుష్య నియంత్రణ వ్యవస్థల స్థాయిని పెంచింది.  స్థాయిని పెంచిన వ్యవస్థల సామర్థ్యాన్ని,  మండలి మదింపు చేస్తున్నది.

శ్రీ  మందాడి సత్యనారాయణరెడ్డి :-  అధ్యక్షా, మంత్రి గారు కాలుష్య నియంత్రణ వ్యవస్థల స్థాయిని పెంచడానికి ఎప్పటికప్పుడు ఆదేశాలను జారీ చేస్తున్నట్లు చెప్పారు. తప్పకుండా మంత్రి గారు, వారి కార్యాలయం నుండి ఆదేశాలు జారీ కాబడే ఉంటాయి.  దాంట్లో సందేహం లేదు.  కానీ, వారు ఆదేశించిన ఆదేశాలు పాటించేవారు, పట్టించుకొనే వారు లేరు.  కాలుష్య

నియంత్రణ మండలి కార్యాలయం హైదరాబాదు నగరంలో ఉంటుంది. ఎ.పి. రెయాన్స్ గోదావరి ఒడ్డుకి దగ్గరలో, దట్టమైన అడవుల్లో ఖమ్మ జిల్లాకి కూతవేటు దూరంలో ఉంది. కాలుష్య నివారణకి కావాల్సిన యంత్ర పరికరాలు వారు అమర్చిన మాట నిజమే. కానీ ప్రతిరోజూ దానిని ఆపరేట్ చేయరు. ఎందుకంటే, వాటిని ఆపరేట్ చేయడం వల్ల కొన్ని లక్షల రూపాయలు ఖర్చు అవుతాయి. దీన్ని ఎవరూ పట్టించుకోరు. అధికారులు తనిఖీకి వచ్చే సందర్భంలో మాత్రమే వారు ఆపరేట్ చేస్తారు. అధికారులు ఎప్పుడు తనిఖీకి వస్తారో వారికి ముందుగానే తెలిసిపోతుంది. నీరు కాలుష్య నివారణ యంత్రాలను ఆపరేట్ చేయకపోవడం వల్ల జల కాలుష్యం, వాయు కాలుష్యం సంభవిస్తోంది. వ్యర్థ పదార్థాలను గోదావరిలో వదలడం వల్ల, వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందిన గిరిజనులు, గోదావరి జలాలను త్రాగడం వల్ల చనిపోతున్నారు. పశువులు కూడా అనేకం చనిపోతున్నాయి. ఈ ఫ్యాక్టరీ 35 సంవత్సరాల క్రితం పెట్టే సందర్భంలో , మా తెలంగాణా ప్రాంతం వారికి ఉద్యోగాలు వస్తాయని అనుకొన్నాము. కానీ స్థానికంగా ఉన్న వారికి ఉద్యోగాలు లభించలేదు. కానీ, మా అడవులు నాశనమౌతున్నాయి. బుట్టలు, తట్టలు అమ్మే మేదరి కుల వృత్తుల వారు హై రేట్లకు అటవీ సంపదను కొనుక్కోవాల్సి వస్తోంది. ఈ ఎ.పి.రెయాన్స్ వారికి మాత్రం కన్సెషన్ రేట్లపై అటవీ సంపదను అమ్ముతున్నారు. మాకు కాలుష్యం మిగిలింది. మాకు నష్టం జరుగుతోంది. కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణ day to day జరిగేట్లు చూడకపోతే, ఆ ప్రాంతం పాడైపోతుంది. పశువులు, మనుషులు చనిపోతారు.

శ్రీ ఎస్. విజయరామరాజు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అభిప్రాయాలతో నేను కూడా చాలా వరకు ఏకీభవిస్తున్నాను. దీనికి సంబం ధించిన కార్యాలయం హైదరాబాద్‌లోనే కాదు, రీజనల్ ఆఫీసు వరంగల్‌లో కూడా ఉంది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. దీనికి సబంధించి, 25.8.04న వారికి నోటీస్‌లు కూడా జారీ చేశారు. ఎఫ్.బి.సి. బాయిలర్స్, బ్యాక్ ఫిల్టర్ స్థానంలో ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపరేటర్‌ని మార్చినట్లు వారు చెప్పారు. కొత్త ప్రయిమరీ క్లారిఫయర్ రోజుకి 6500 ఘనపుటడుగుల లీటర్ల సామర్థ్యంతో కలిసి వ్యర్థ జలాలను శుద్ధి చేస్తుంది. ఆ విధంగా వాటర్ పొల్యుషన్‌ని కంట్రోల్ చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. మెడికల్ క్యాంపులు నిర్వహించి, ప్రజా ఆరోగ్యం పరిరక్షిస్తున్నారు. గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా ఇన్‌ఫర్మేషన్ ఇస్తే, వారి పైన యాక్షన్ తీసుకొంటాము.

శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి :- అధ్యక్షా, నేను చెప్పినప్పుడు, మీరొక పర్యాయం వస్తే, నేను వెంట ఉండి చూపిస్తాను. నేను చెప్పిన రోజన వస్తే కాలుష్య నియంత్రణ ఎంతవరకు పనిచేస్తుందో అర్థమౌతుంది.

శ్రీ ఎస్. విజయరామరాజు :- అలాగే అధ్యక్షా.

Q.no.2750 has been withdrawn.

**క్రైస్తవ సంస్థల ఆస్తులు**

ప్రశ్న నెం.36(2150)

Sri E. Dayakar Rao, Sri N. Amaranatha Reddy (Punganur), Smt. L. Lalitha Kumari (Palamanair), Sri K. Balarama Krishna Murthy (Addanki) and Sri K. Kala Venkata Rao - Will the Minister for endowments be pleased to state :

a) Whether the Government is aware that lands belonging to Tirumala Tirupathi Devasthanams in surrounding areas of Tirupathi are being encroached ; and
b) If so, the steps being taken by the Government to take back the possession of lands from encroachers ?

**MINISTER FOR ENDOWMENTS ( SRI M. SATYANARAYANA RAO)**

a) Yes Sir.

b) Tirumala Tirupathi Devasthanams, under the instructions of the Government, is taking all steps to prevent further encroachments and to evict or regularise old encroachments as per the Act, Government orders & Court Orders from time to time.

ఉ.10.10

శ్రీమతి ఎల్. లలిత కుమారి : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రపంచ స్థాయిలో ఎంత ప్రాశస్త్యం ఉందో అందరికీ తెలుసు. అలాంటి దేవస్థానపు మాన్యాలూ, ఆస్తులూ ఈ రోజు దోపిడీకి గురి అవుతున్నాయి. ఎంతో మంది విశాల హృదయులు, పెద్దలు విలువైన భూమలను దేవస్థానానికి బహుమానంగా, విరాళాలుగా ఇచ్చిన దాఖలాలు ఉన్నాయి. అలాంటి ఆస్తులు భూకబ్జాదారులతో ఈ రోజు దోపిడీకి గురి అవుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన తిరుపతి, తిరుమల మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో మొత్తం భూములు దోపిడీకి గురైనవి విషయం వాస్తవమా? ఈ మధ్య ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంత భూమి కబ్జా అయింది? ఇందులో పాత్రధారులు, సూత్రధారులు ఎవరు? వారిపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు నా అభిప్రాయంతో ఏకీభవించినందుకు చాలా సంతోషం . తిరుపతి దేవుడు పాపం కళ్లు ఉండి చూడలేడు, చెవులు ఉండీ వినలేకపోతున్నాడు. ఆయన భూములను దోచుకున్నారు అన్న విషయం కరెక్టు. కానీ ఇవన్నీ ఇప్పుడు జరిగినవి కాదు. మీ ప్రభుత్వం హయాములో జరిగాయమ్మా. మీరు బాధ పడవద్దు . దయాకర్ గారు ప్రశ్న వేసినా ధైర్యం చాలక మాట్లాడలేదు. అధ్యక్షా, ఈ విషయం టిటిడి నోటీసుకు , ప్రభుత్వం నోటీసుకు వచ్చిన వెంటనే దానిని గురించి మేము తగు విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. నిజానికి ఎండోమెంట్స్ గురించి నేనే చాలా ఎక్కువగా విమర్శించే వాడిని . కానీ టిటిడి ఆఫీసర్లు ఈ విషయమై చాలా మంచిగా స్టడీ చేశారు. నేను కూడా రెండు మూడు రోజులు స్టడీ చేయడం జరిగింది. వారు చాలా బాగా డీటెయిల్డుగా స్టడీ చేశారు. చర్యలు తీసుకున్నారు. దురదృష్టవశాత్తూ 1995 వ సంవత్సరం టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ల్యాండు గ్రాబింగ్ కేసులలో కోర్టులో 30 కేసులు డిక్రీ అయిపోయిన తర్వాత , అన్ని విధాలా సక్సీడ్ అయ్యే టైం లో , నేను అనుకుంటా చంద్ర బాబు నాయుడు మరి ఏమి చేశారో ఏమో టిటిడి ప్రభుత్వం వారు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి మొత్తం కేసులు విత్ డ్రా చేయమని చెప్పారు. ఈ 30 కేసులు డిక్రీ అయిన తర్వాత గవర్నమెంట్ నుంచి ఆర్డర్స్ రావడంతో విత్ డ్రా అయ్యాయి. దాని తర్వాత మళ్లీ నేను ఇప్పుడు దానిపై అన్ని చర్యలు తీసుకోవలసిందిగా చెప్పడం జరిగింది. ఆ చర్యలు ఇప్పుడు నడుస్తున్నాయి. మేము ఈ విషయంలో చాలా చిత్త శుద్ధితో ఉన్నాం . నేను చాలా పట్టుదలతో దేవాదాయాన్ని రక్షిస్తాను, దేవుని రక్షించవలసిన బాధ్యత నాపైన ఉంది. అందుకు మీరు అంతా సహకరించండి. లేకపోతే ఇక్కడ మనం కన్నులు ఉండీ చూడలేని, చెవులు ఉండీ వినలేని పరిస్థితులలో ఉన్నప్పటికీ, పరలోకంలో పోయిన తర్వాత మనం అందరినీ ముక్కలు ముక్కలు చేస్తారు. అది మాత్రం నిజం .

(అంతరాయం )

శ్రీమతి ఎల్. లలిత కుమారి : అధ్యక్షా, మంత్రి గారు వాస్తవం ఒప్పుకున్నందుకు మంత్రి గారికి కృతజ్ఞతలు. వీళ్ల ప్రభుత్వం వచ్చి 9 నెలలు అయింది. నేను స్పెసిఫిక్‌గా మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంత భూమి కబ్జా అయింది అని అడిగాను. దానికి సూత్రధారులు, పాత్రధారులు ఎవరెవరు అని అడిగాను. వారు దానికి సమాధానం చెప్పలేదు. అదే విధంగా ఇప్పుడు నేను గతంలో గుడి మీద, దేవస్థానం మీద కామెంట్ చేశానని, మెచ్చుకున్నానని ప్రభుత్వం చేస్తోందని అన్నానని మంత్రి గారు అన్నారు. మంత్రి గారు ఆ విధంగా కామెంట్ చేస్తున్నారు. ఇది ఎలా ఉందంటే, కంచే చేను మేస్తున్నట్లుగా ఉంది. ఈ విషయాన్ని మేము పేపర్లలో చదివిన జ్ఞాపకం ఉంది. మంత్రి గారు సమాధానం సరిగా చెప్పలేదు. కబ్జాకు గురి అయిన

భూములను రక్షించడానికి గతంలో మేము ప్రయత్నించినా, పోలీసు శాఖ వారి సత్తాసుతో, తర్వాత కబ్జాదారుల అండదండలతో వారిని బదిలీ చేసిన విషయం వాస్తవమేనా అని అడుగుతున్నాను. అదే విధంగా, ' అక్కడ ఉన్న వారంతా శాఖా హారులే , గంపకింద కోడి పెట్ట మాత్రం మాయం అయిపోయింది ' అన్నట్లు మంత్రి గారు చెప్పిన పరిస్థితి ఉంది. దానికి బాధ్యులు ఎవరు, ఏమిటి అని మేము వారిని అడిగితే వారు సమాధానం చెప్పలేదు. అదే విధంగా బదిలీ చేయబడిన అధికారులు ఎవరు? ఆ విషయం వాస్తమేనా అని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎమ్. సత్య నారాయణ రావు : అధ్యక్షా, ఇంతకు ముందు వారు అడిగారు. నేను చెప్పడం మరచి పోయాను. మళ్లీ అడిగారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత వారు భూముల కబ్జాకు సంబంధించి అడుగు తారని ప్రశ్న వస్తుందని, నేను ముందరే ఆఫీసర్లను అడిగేను. వివరాలు తెలుసుకున్నాను. మేము , మా ప్రభుత్వం వచ్చిన తర్వాత భూములు కబ్జా కాలేదు. మీ ప్రభుత్వ హయాములోనే కబ్జా అయ్యాయి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ఎండోమెంట్సు మినిస్టరు గారు వయసులో పెద్ద. అనుభవం ఉంది. ఆ విధంగా ఒక పద్ధతి ప్రకారం వారు మాట్లాడతారని అనుకున్నాను. నాకు తెలిసినంత వరకూ టిటిడి కేసులు ఎప్పుడూ కూడా కోర్టులో ఉన్నవాటిని విత్‌డ్రా చేయమని నేను ఆర్డరు అయితే చేయలేదు. ఒక వాళ్లు వారు చేసి వుంటే వారు యాక్షను తీసుకున్నారా? నేను చేయలేదని స్పష్టంగా చెబుతున్నాను. ఎప్పుడు చేశారు? ఆ ఫైలులో నా సంతకం ఉందా? నేను అడిగేది ఒకటే. ఎవరు చేశారు, చేసి వుంటే యాక్షను ఏం తీసుకున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: Only single supplementary. We have to follow the rules.

శ్రీ ఎం. సత్యనారాయణ రావు : అధ్యక్షా, 1995వ సంవత్సరంలో చంద్రబాబు గారు ముఖ్యమంత్రి గా లేరు. మీ ప్రభుత్వం అంటే, ఎన్‌టి ఆర్ మీ వాడు కాదా? అది మీ ప్రభుత్వం కాదా? నేను మీ ప్రభుత్వం అన్నాను, బాబు గార్ని అనలేదు. కాని మాకు తెలుసు, ఎన్‌టి ఆర్ ముఖ్యమంత్రి అయినప్పటికీ అప్పుడు కూడా బాబు గారే నడిపించారు, నాకు తెలియదా? మీ హయాములో అన్నాను. ఆ సంవత్సరం 30 కేసులు డిక్రీ అయిన తర్వాత as per instructions issued in Govt. Memo No.310129, Endt.A1/95-3, dated 18.1.1995, all the land grabbing cases were withdrawn from the Special Court on the instructions of the Government.

(అంతరాయం )

( శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి ప్రతి పక్షం వారు సభను మిస్ గైడ్ చేస్తున్నారంటూ తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వమన్నారు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఆ జిల్లాకు చెందిన వారు. తాను డిస్‌కషనులో పార్టిసిపేట్ చేశాడు. కాబట్టి తమరు ఒక సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వడానికి అవకాశం ఉందేమో పరిశీలించండి.

MR. SPEAKER: I know that you were a participant in the discussion. But after 9.30 a.m. we are strictly following single supplementaries.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : స్పీకరు గారూ, మామూలుగా అయితే సింగిల్ సప్లిమెంటరీకి ఎవరికీ అవకాశం ఇవ్వకూడదు. మరి లీడర్ ఆఫ్ ద అపోజిషన్‌కి ఇచ్చారు. ఈ డిస్‌కషనులో పార్టిసిపేట్ చేశారు కాబట్టి, కిరణ్ కుమార్ రెడ్డి గారికి కూడా he also wants to make a small submission to the Chair.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అక్కడ నా పేరు తీసుకున్నారు కాబట్టి నేను అడిగేను. వాస్తవం చెప్పేను తప్ప ఇంకొకటి కాదు. మీరు ఇస్తే వారికి అవకాశం ఇవ్వండి, మాకు అభ్యంతరం లేదు.

(అంతరాయం )

ఉ. 10.20

MR. SPEAKER: The question here is after 9.30, it is only single supplementaries. But some situations are exceptions. For example, the Leader of the Opposition wanted opportunity. It has been considered. From that side the Chief Whip says that he was involved in the discussion earlier and in that connection he would like to bring somthing to the notice of the House. That is the request which has come up.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని) : అధ్యక్షా, 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ తమరు తీసుకున్న నిర్ణయం, లేదా 9.30 తరువాత ఎక్స్‌ట్రార్డనరీ ఇస్యూలో అందరికి ఇస్తాము అది కూడా తప్పు ఏమి లేదు. అయితే ఇక్కడ చంద్రబాబునాయుడుగారు అడిగింది, ఆయన పేరు రిఫర్ చేశారు, వారి టైమ్‌లో కేసులు విత్‌డ్రా చేశారని, మీకు తెలుసు రూల్ 284 క్రింద వారు చెప్పుకునే అధికారం వున్నది. చీఫ్‌విప్‌కి దీనికి సంబంధం ఏమి ఉన్నది? ఒకవేళ చీఫ్‌విప్ గారికి ఎలౌ చేయండి మాకు అభ్యంతరం లేదు. ఎలౌ చేసినప్పుడు let the question be open to the House. పావుగంట ఎంతో అవుతుంది అ ట్లా చేయండి లేదా అంటే let us wind up the question and go to the next question.

MR.SPEAKER: We will leave it here now.

## వైరా వంతెనపై ప్రమాదాలు

ప్రశ్న నెం.52 (2188)

శ్రీ జలగం వెంకటరావు(సత్తుపల్లి) – గౌరవనీయులైన రోడ్లు, భవనాలశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఖమ్మం ఆశ్వరావుపేట రోడ్డుపై వున్న వైరా వంతెనపై అనేక ప్రమాదాలు సంభవిస్తున్న విషయం వాస్తమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**రోడ్లు భవనాల శాఖ మంత్రి ( శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు):**

అ) అవునండీ.

ఆ) ప్రస్తుతం ఉన్న వంతెన పై వాహనాలకు భద్రత కల్పించడానికి తీసుకున్న చర్యలు ఈ క్రింది విధంగా వున్నాయి.

1) డ్రైవరు రోడ్డు మార్గాన్ని స్పష్టంగా చూస్తూ వాహనాన్ని నడిపేందుకు వీలుగా థర్మోప్లాస్టిక్ పెయింటును ఉపయోగించడం ద్వారా సెంట్రల్ లైను మార్కింగును ఏర్పాటు చేయడమయింది.

2) రాత్రి సమయాలలో డ్రైవరుకు రోడ్డు మార్గం స్పష్టంగా కనిపించేందుకు వీలుగా రైజిడ్ పేవ్‌మెంటు మార్కర్సు (రెఫ్లెక్టివ్ రోడ్డుస్టడ్స్) ను ఏర్పాటు చేయడమయింది.

3) వాహనాలు తిరగ పడిపోకుండాను లేదా నది గర్భంలోకి పడిపోకుండాను పరిరక్షించడానికి క్రాష్ బారియర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

4) డ్రైవర్లకు మార్గదర్శకంగా ఉండేందుకుగాను అవసరమైన ట్రాఫిక్ భద్రతా సంకేతాలను ఏర్పాటు చేయడమయింది.

5) రోడ్డు మార్గాలలో డ్రైవర్లకు మార్గ దర్శకంగా ఉండేందుకుగాను ఇరువైపుల ఒక సెంటర్ నుండి మరొక సెంటర్‌కు 1.50 మీటర్ల చొప్పున అవసరమయిన మేరకు రిఫ్లెక్టివ్ రోడ్డు డిలినియేటర్స్ (గైడ్ పోస్టులు)ను ఏర్పాటు చేయడమయింది.

శ్రీజలగం వెంకటరావు: అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన ఆన్సర్లో ఇప్పుడు ఉన్న ప్రస్తుత పరిస్థితిని అవగాహనలోకి పెట్టుకొని ఏ విధంగా మార్పు చేర్పులు చేస్తున్నారు డిటేల్సు రాలేదు. ఈ బ్రిడ్జి 1994లో కట్టడం జరిగింది. ఏప్రియల్ 1995 నుంచి మార్చి 31, 1999 వరకు టోల్‌గేట్ ఫీజ్ వసూలు చేశారు. ప్రతి సంవత్సరం 1.80 లక్షల రూపాయలు వసూలు చేశారు. ఇది చాలా క్రిటికల్ బ్రిడ్జి, ట్రాఫిక్ హైద్రాబాదు, వరంగల్ నుంచి రాజమండ్రి, పశ్చిమ బెంగాల్‌కు వెళ్లే వాహనాలు అన్ని ఈ బ్రిడ్జిని వాడుతున్నారు. ఈ బ్రిడ్జి మీద చాలా హెవీ ట్రాఫిక్ వున్నది. ఏప్రియల్ 2000 సంవత్సరంలో ఎపి స్టేట్ హైవే ప్రాజెక్టుకి రోడ్డు పూర్తిగా దేవరపల్లి నుంచి తల్లాడ, తల్లాడ నుంచి వరంగల్ వరకు రావడం జరిగింది. ఆ రోడ్డులో ఈ ప్రాజెక్టు ఒక పార్టు కూడా ఈ ప్రాజెక్టులో ఆ కొత్త బ్రిడ్జి క్రింద రోడ్డు డైరక్షన్ మారడం జరిగింది. ఇప్పటికి కూడా ఆ బ్రిడ్జి లోకేషన్ మీరు పోయి చూస్తే బ్రిడ్జియొక్క బోర్డు కాని వారి చెప్పే సైజ్ కాని మార్కింగ్ కాని దాదాపు ఏమి లేవు. దాదాపు ప్రతిసారి నేను అక్కడికి పొయేటప్పుడు ఆ బ్రిడ్జి వస్తుంది అంటే మా డ్రైవర్‌కు 5 నిముషాలు ముందే చెప్పమని చెబుతాను. ఎందుకంటే అక్కడ స్లో అవ్వాలి 30 కిలో మీటర్లు మించి పోవడానికి వీలు లేదు. ఇది స్టేట్ హైవే మీద ఉన్న బ్రిడ్జి. 40 కిలోమీటర్లు దాటితే ఆటోమ్యాటిక్‌గా ఆన్ కమింగ్ ట్రాఫిక్ లైన్‌లోకి వెళ్లిపోతారు. ఎందుకంటే రోడ్డు యాంగిల్ మార్చాలి . స్టేట్ రోడ్డు ప్రాజెక్టు చేసినపుడు దీనివల్ల అనేకమైన యాక్సిడెంట్సు అవుతున్నాయి. దానిని ఏ విధంగా రెక్టిఫై చేయదల్చుకున్నారు. దాదాపు చాలామంది ప్రాణాలు కోల్పోయారు, చాలా యాక్సిడెంట్సు రికార్డు కావు. లారీస్ తిరగబడిపోయి ఉన్నాయి. క్రింద దాదాపు రివర్‌బెడ్ 35 -45 అడుగులు డెప్తులో పడిపోతే అక్కడ మిగిలేది ఏమి లేవు. ఏమి చేయదల్చుకున్నారో మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: అధ్యక్షా, అక్కడ యాక్సిడెంట్సు వివరాలు కొంచెము ఎక్స్‌ప్లయిన్ చేస్తాను. సాధారణంగా ఉన్నాయి, అబ్‌నార్మల్‌గా వారు చెప్పినట్టు లేవు. 2000లో జరిగిన ప్రమాదాలు 2, 2001లో 1, 2002లో 5, 2003లో 1, 2004లో 5 ప్రమాదాలు జరిగాయి. అయినప్పటికి గౌరవ సభ్యులు మంచి సూచనలు ఇచ్చారు. వాటిని అమలు పర్చే నిర్ణయం, యాక్సిడెంట్సు నివారించడానికి శ్రద్ధ తీసుకుంటాము.

శ్రీ జలగం వెంకటరావు: అధ్యక్షా, ఈ బ్రిడ్జిలో కావలసిన మేజర్ మార్పు రోడ్డు యాంగిల్ స్ట్రైటన్‌అవుట్ చేయాలి, స్ట్రైటన్‌అవుట్ చేయడానికి స్టేట్ నేషనల్ రోడ్డులో ఏమి చేయదల్చుకున్నారు. స్టేట్ హైవే ప్రాజెక్టు క్రింద ఈ రోడ్డును తీసుకున్నారు. దాదాపు 4 1/2సంవత్సరాలు ఈ రోడ్డు వేయడానికి పట్టింది. ఆ ప్రాజెక్టు పూర్తి అయినది, మెయిన్‌టైనెన్సు పిరియడ్‌లో వున్నది ఇప్పటికే రోడ్డులో చాలా గతుకులు ఉన్నాయి. దీని గురించి డిపార్టుమెంటుకి ఆల్‌రెడీ చెప్పడం జరిగింది. రోడ్డును మార్చకపోతే స్ట్రైటన్‌అవుట్ చేయవలసిన అవసరం వున్నది. ఎందుకంటే ఆన్ కమింగ్ ట్రాఫిక్ ఇన్ కమింగ్ ట్రాఫిక్ చాలా ప్రాబ్లమ్యాటిక్‌గా వున్నది. ఆ రోడ్డును మారుస్తారా, మారకపోతే యాక్సిడెంట్సు ఏ విధంగా నివారించగల్గుతారు. చాల క్రిటికల్ రోడ్డు ఉన్నది. ఇటు నుంచే ట్రాఫిక్ డైవర్టు అవుతుంది సూర్యాపేట నుంచి కూడా ట్రాఫిక్ వస్తుంది. వరంగల్ నుంచి కూడా వస్తుంది. ట్రాఫిక్ వాల్యుమ్ ఏమైనా మానిటర్ చేస్తున్నారా? దీనిని గురించి ఏ విధంగా చేయదల్చుకున్నారు? ఏమి చేస్తారు? ఏమి చర్యలు తీసుకుంటారు.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: అధ్యక్షా, టెక్నికల్ పీపుల్‌తో కమిటి వేసి, అవసరం అయితే విజిట్ చేసి ఆరకంగా ఏర్పాటు చేస్తున్నాము. ఆ రోజున గౌరవ సభ్యులకు కూడా ఇంటిమేట్ చేస్తాము, జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేసి మీ సూచనలు చేస్తే స్వల్పమైన మార్పులకు శ్రద్ధ తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న నెం . 2447

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, సునామే కాదు పోస్టుపోను చేయమని అడుగుతున్నాము.పోస్టుపోను చేస్తున్నారు తమరు, అయితే పోస్టుపోను చేసిన కొశ్చన్సు ఒర్జినల్ సిస్టమ్ ప్రకారం తమరికి కూడా తెలుసు. రెగ్యులర్ క్వొశ్చన్సు పోస్టు చేసి పోస్టుపోన్డు క్వొశ్చన్సు 2,3 వేయడం అనేది సాంప్రదాయం, కాకపోతే ఈ రోజున కాని రేపు వచ్చేటటువంటి క్వొశ్చన్సు పోస్టుపోను అన్ని కలిపి ఈ రోజు వేశారు. రెగ్యులర్‌గా వచ్చె క్వొశ్చన్సు రాలేదు. ఇది ప్రొసీజర్, చేస్తున్నాము. ప్రొసీజర్ ఏమైనా మార్చారా, ఏమిటో తెలుసుకోవాలని.

మిస్టర్ స్పీకర్: మీరు ఉన్నారు, దేవేంద్రగౌడ్ ఉన్నారు, మనందరం కూర్చొని నిర్ణయం చేశాము. పోస్టుపోను క్వొశ్చన్సు 1, 2 వుంటే దానిని రెగ్యులర్ క్వొశ్చన్సు, తరువాత 1,2 పోస్టుపోన్డు క్వొశ్చన్సు లిస్టు చేసే వాళ్లం . పోస్టు పోన్డు క్వొశ్చన్సు సుమారు 30 అయ్యాయి, కాబట్టి పోస్టుపోన్డు క్వొశ్చన్సు ఒక రోజు పోస్టుపోన్డు అయిన ప్రశ్నలు అన్ని కూడా ఇంకొకరోజు పోస్టు చేయాలని మనం కూర్చొని నిర్ణయం చేశాము. అప్పుడప్పుడు రోజు పోస్టుపోన్డు అయిన క్వొశ్చన్సు అన్నీ కలిపితే సుమారు 20 పైనా అయినాయి. అవి కూడా ఒక్క రెండు రోజుల్లో పూర్తి అవుతాయి. పార్టీ రేషియో ప్రకారం లిస్టు చేయాలని we have decided.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, వన్ సబ్‌మిషన్, ఇటువంటి సిస్టమ్ నడ్చేటప్పుడు రెగ్యులర్ వచ్చే క్వొశ్చన్స్‌లో కాకుండా వాళ్లు అటువంటి పర్మిషన్ వుంది అవి జస్టిఫై చేస్తే బాగుంటుంది.

**సునామి బాధితులకు పునరావాసం**

ప్రశ్న నెం . 115(2447)

సర్వశ్రీ చాడ వెంకటరెడ్డి, జిడేముడు (చింతపల్లి), పి వెంకటరెడ్డి (మునుగోడు), షేక్ నాసర్‌వలి (విజయవాడ పశ్చిమ), ఆర్.రవీంద్రకుమార్ (దేవరకొండ), పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్), సిహెచ్.జగ్గిరెడ్డి (కొత్తపేట), దేవినేని రాజశేఖర్ (కంకిపాడు)

– గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ)	రాష్ట్రంలో ఇటీవల సంభవించిన సునామీ వల్ల భారి ఎత్తున ప్రాణ, ఆస్థి నష్టం జరిగిన విషయం వాస్తవమేనా?
ఆ)	అయితే, భాదితులకు సహాయం, పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**రెవిన్యూ, సహాయ, పునరావాసశాఖ మంత్రి (శ్రీ డి.ప్రసాదరావు):**

అ) అవునండి
ఆ) వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి:-

ఎక్స్-గ్రేషియాగా ఇచ్చిన సహాయం:

1) మరణించిన వారికి:(పిఎంఆర్ఎఫ్/సిఆర్ఎఫ్/ఆపత్‌బంధు/సిఎంఆర్ఎఫ్ నుండి మరణించిన 106 మందికి రూ.212 లక్షల ఉదార సహాయాన్ని చెల్లించడమయింది.
2) దెబ్బతిన్న 481 గృహాలకు సహాయంగా రూ. 9.21 లక్షలను చెల్లించడమయింది
3) ఉపాధి నష్టం: ఉపాధి కోల్పోయిన ప్రతి సముద్ర మత్స్యకారుని కటుంబానికి 25 కిలోల చొప్పున మొత్తం 3064 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇవ్వడమయింది.
4) సహాయ శిబిరాలు మొదలైనవి:
67 సహాయక శిబిరాలకు 54,264 మందిని చేర్చడమయింది 114 వైద్య శిబిరాలను, నిర్వహించి, 72 సంచార వైద్య బృందాలను, 568 పార మెడికల్ బృందాలను ఏర్పాటుచేయడమయింది 1,32,470 గ్రహాలను, 8015 నీటి వనరులను క్లోరినేట్ చేయడం జరిగింది.
5) దిక్కులేని మహిళలు, అనాధలకు పునరావాసం:
సహాయంకోసం 839 మంది దిక్కులేని మహిళలు, ఆరుమంది అనాధలను గుర్తించడమయింది. ముగ్గురు అనాధలను శిశు సదనాలలో చేర్చి మిగతావారిని వారి బంధువులకు అప్పగించడమయింది దిక్కులేని మహిళలకు ఆదాయాన్ని కల్పించే యూనిట్ల ఏర్పాటు కోసం ఆర్థిక సహాయం క్రింద రూ. 26 లక్షలను విడుదల చేయడమయింది.
6) సముద్ర మత్స్యకారులకు ఆర్థిక సామాజిక పునరావాసం:
ఉపాధిని కల్పించేందుకుగాను జిల్లాలకు 7207 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని, రూ. 144 లక్షల నగదును కేటాయించడమయింది

కొత్త పడవలు/వలలు కోసం 50 శాతం సబ్సిడిని, పడవ మరమ్మత్తులకోసం 100 శాతం గ్రాంటును ప్రభుత్వం మంజూరు చేసింది. పడవలను సమకూర్చుకోవడం కోసం రూ. 275 లక్షలను, పడవల మరమత్తుల కోసం రూ.841 లక్షలను జిల్లాలకు కేటాయించింది. జిల్లా స్థాయిలో అమ్మకందారుల కొనగుగోలుదారుల సమావేశాలను నిర్వహించిడం ద్వారా వలల సరఫరా సౌకర్యాన్ని సమకూర్చడం జరిగింది.

ఉ.10.30

శ్రీ చాడా వెంకటరెడ్డి: మంత్రిగారు చాలా వివరంగా సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం సకాలంలో స్పందించిందనే అభిప్రాయాన్ని నేను ఇదే సభలో గతంలో వ్యక్తంచేశాను. అయితే ప్రధానంగా కొన్ని ప్రాంతాలలో కొన్ని అవకతవకలు జరుగుతున్నాయనే విషయాన్ని తమద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచాను. అమలాపురం దగ్గరలో ఉన్న అంతర్వేది గ్రామంలో రెండవ వరిపంటలో సుమారు 200 ఎకరాలు నష్టపోయినప్పటికీ అక్కడ ఎటువంటి సహాయం అందించలేదు. ఈ విషయం మీ దృష్టికి వచ్చిందా? దానిపై ఏమైనా ఆలోచనచేస్తారా? కొబ్బరిచెట్లకు నల్లి తెగులు వచ్చినచోట మందులు సరఫరాచేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆవిధంగా చేయని మాట వాస్తవమేనా? కృష్ణాజిల్లా బందరు మండలంలోని

తవిశపూడి, మంగెనపూడి గ్రామాలకు, సముద్రతీరంలోని ఎస్.సి. గ్రామాలకు ఎలాంటి సహాయం అందని విషయం వాస్తవమేనా? దానిపైన మీరు ఏమైనా చర్య తీసుకుంటారా? అవనిగడ్డ, సోమేశ్వరం మొదలగు 4 గ్రామాలలో మత్స్యకారులకు కేవలం 15 కిలోల బియ్యం మాత్రమే అందించారు. 25 కిలోల బియ్యం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ కేవలం 15 కిలోల బియ్యం మాత్రమే అందించారనేది మా దృష్టికి వచ్చింది. దీనిపైన కూడా పరిశీలన చేస్తారా? అంతర్వేది ప్రాంతంలో సునామీవల్ల మత్స్యకారుల పడవలు, వలలు పోయాయి. ఇప్పటివరకు వాటిని సమకూర్చలేదు. మత్స్యకారుల అభిప్రాయం తీసుకోకుండా చిన్నదుంకలు ఉన్నవి అవసరంకాగా ప్రభుత్వంవారు మాత్రం పెద్దదుంకలు ఉన్న వలలనుసరఫరాచేసినట్లు తెలుస్తోంది. ఇక్కడ వలల కోసం ప్రభుత్వం రూ.27 లక్షలు మంజూరుచేయగా అందులో 20% కమిషన్ ఇవ్వాలని స్థానికసంస్థల అధికారులు ఒత్తిడి తీసుకువస్తున్నట్లు మత్స్యకారులద్వారా సమాచారం అందినది. ఈ వలలు అక్కర్లేదు కాబట్టి మార్చుకుందామనిపోతే దుకాణుదారులు 10% కమిషన్ ఇస్తే తప్ప వలలు మార్చుకోమని చెబుతున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలనుండి అండమాన్, నికోబార్ దీవులకు వెళ్లిన మత్స్యకారులు కొందరు సునామీవల్ల మరణించారు. మిగిలినవారిని వారివారి జిల్లాలకు తీసుకువచ్చారు. భర్తలు, భార్యలు చనిపోయినవారు ఉన్నారు. వీరికి ప్రభుత్వం తరపున ఆర్థికసహాయం అందిస్తారా అని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, ఇది నిజానికి చాలా పెద్ద విషయం. గతంలో తుఫానులు, ఇతర కెలామిటీస్ వచ్చినప్పుడు ఇంత భారీయెత్తున ప్రభుత్వ సహాయం అందించిన దాఖలాలు ఎన్నడూ లేవు. అది సభ్యులకు తెలుసు. అన్ని పక్షాలవారు దీనిని అంగీకరిస్తారు. 25 కిలోల బియ్యం ప్రతి కుటుంబానికీ ఇవ్వటంలేదని అంటున్నారు. ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమంటే మత్స్యకారులు మూడు, నాలుగు రోజులపాటు సముద్రంలో వేటకు వెళ్లటానికే భయపడ్డారు కాబట్టి వారికి ఆహారగింజలు అందించాలనే ఉద్దేశ్యంతో ఇవ్వటం జరిగింది. చాలా డీటెయిల్డ్‌గా ఎన్యూమరేషన్ చేశాము. తొందరలో ఎక్కడైనా కొన్ని కుటుంబాలను మర్చిపోతే మా దృష్టికి తీసుకురండి. నా దృష్టిలో బహుశా అక్కడ ఇచ్చిన బియ్యాన్ని ఎక్కువ కుటుంబాలకు సర్దేదాంట్లో ఈవిధంగా జరిగి ఉండవచ్చు. అవకతవకలకు ఎక్కడా పెద్దగా అవకాశం లేదు. సభ్యులు కొన్ని గ్రామాలగురించి స్పెసిఫిక్‌గా చెబుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని 215 గ్రామాలకు నష్టపరిహారం చెల్లించలేదంటున్నారు. కొబ్బరిచెట్లకు పట్టే నల్లిని అరికట్టేందుకు మందులు సరఫరాచేయవలసిన కార్యక్రమాన్నిగురించి మాట్లాడారు. అవన్నీ అగ్రికల్చర్ మినిస్టర్‌గారికి ఇన్‌ఫామ్‌చేయటం జరుగుతుంది. వారు ఏమైనా రికమండేషన్స్ ఇస్తే, మా తరపునుండి ఏమైనా సహాయం అవసరమైతే రిలీఫ్‌నుండి మేము ఇస్తాము. అట్లాగే ఇతర గ్రామాలు కొన్ని ఐడెంటిఫై చేసినప్పుడు, ఎన్యూమరేట్ చేసినప్పుడు ఈ కుటుంబాలను గుర్తించినట్లుగా రాలేదని చెప్పారు. స్పెసిఫిక్‌గా ఉన్నవాటన్నింటినీ పంపించండి. సంబంధిత జిల్లా కలెక్టర్లకు పంపించి ఎక్కడైనా ఒకటి, అర మిగిలిపోయి ఉంటే వాటిని కన్సిడర్ చేయటానికి ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బందీలేదు.

సహాయమైతే చాలా పెద్దయెత్తున చేయటం జరిగింది. 40,000 ఇళ్లు కట్టే కార్యక్రమం తీసుకున్నాము. యూనిట్ కాస్ట్ రూ.40,000గా తీసుకున్నాము. సబ్సిడి కూడా రూ.28,000 వరకు పెట్టుకున్నాము. బోట్‌గాని, నెట్‌గాని టోటల్ కాస్ట్ రూ.28,000 లోపు ఉంటే సెంట్ పర్సంట్ సబ్సిడి ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. ప్రాబ్లమ్ ఎక్కడ వచ్చిందంటే ఒకేసారి కోస్తా ఆంధ్ర, కేరళ, తమిళనాడులలో రావటంవలన నెట్స్, బోట్లు సరఫరాచేసే కార్యక్రమం త్వరితగతిన చేయటానికి అవకాశం లేకుండాపోయింది. డిపార్ట్‌మెంటల్‌గా రోజూ పర్స్యూ చేస్తున్నాము. అంతా సవ్యంగా జరుగుతోంది. అవసరమైన స్టెప్స్ తీసుకుంటున్నాము. చిన్నచిన్న ఇన్సిడెంట్స్ ఏవైనా జరిగితే, వాటిని సభ్యులు మా దృష్టికి తీసుకువస్తే సంబంధిత కలెక్టర్లకు పంపుతాము. ఎక్కడైనా ఏవైనా కుటుంబాలకు సహాయం అందకపోయి ఉంటే తప్పకుండా అందించే ప్రయత్నం చేస్తాము. ఇతర సభ్యులవద్ద కూడా ఏదైనా ఇన్ఫర్మేషన్ ఉంటే తప్పకుండా మాకు పంపించమని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా,………….. (అంతరాయం)

MR.SPEAKER: It is a very important subject. I am not disputing it. You can discuss in the Revenue Demands and Housing Demands. It is very big subject. ఇది ఒక్క సప్లిమెంటరీతో సంతృప్తిపొందే ఇస్యూ కాదు. సునామీ అనేది చాలా పెద్ద సబ్జక్ట్. It requires comprehensive action. కాబట్టి డిమాండ్స్‌మీద మాట్లాడండి. Single Supplementary, that is a Rule. I cannot help you. We will take it up in Demands.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, చిన్నదుంకలు ఉన్న వలల అవసరం ఉండగా పెద్దదుంకలు ఉన్న వలలను సప్లైచేసిన మాట వాస్తవమా? ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నప్పటికీ క్రిందిస్థాయి అధికారులు కమీషన్ లేకుండా పనిచేయటంలేదు. చాలా ఇబ్బందులపాలు చేస్తున్నారు. దీనిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? హైదరాబాద్‌నుండి, సికింద్రాబాద్ కంటోన్మెంట్‌నుండి తమిళనాడుకు వెళ్లి మరణించినవారికి సహాయం అందలేదు. దీనిపై ఏమైనా చర్యలు తీసుకుంటారా? ఈ విషయాలను పరిశీలించాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఈ వలల సప్లై విషయం నేను సమాధానంలోనే చెప్పాను. జిల్లాల్లో బెనిఫిట్ పొందుతున్న మత్స్యకారులకు, అమ్మకందార్లకు మధ్యన అధికారులు ఒక సమావేశం ఏర్పాటుచేశారు. వారి అభిప్రాయంమేరకే చేయటం జరుగుతోంది. ఏదైనా ఒక ప్రత్యేకమైన జిల్లాలో, ఒక ప్రత్యేకమైన ప్రాంతంలో ఈవిధంగా జరిగిందని మీరు చెబితే రీకన్సిడర్ చేస్తాము. అవసరమైతే మరలా చర్యలు తీసుకుంటాము. ఇతర ప్రాంతాల్లో ఉన్నవారికి, రాష్ట్రం వెలుపల ఉన్నవారికి సహాయం అందచేయాలని అన్నారు. ఇంతకుముందు ఎవ్వరూ చేయలేదు, కాని ఈసారి చేయటం జరిగింది. సముద్రం ఒడ్డున షిప్ దిగగానే వారికి సహాయం అందించే కార్యక్రమం చేశాము. ఇది చాలా భారీయెత్తున చేశాము. చనిపోయినవారికి సహాయం చేయవలసి వచ్చినప్పుడు, ఇతర ప్రాంతాల్లో ఉన్నవారికి, స్టేట్ వెలుపల ఉన్నవారికి ఏ సహాయం అందించాలో సమాచారం అందించగలిగితే ప్రభుత్వం సహాయం చేయగలుగుతుంది తప్ప రెండుచోట్లా సహాయం చేయటం అనేది సాధ్యం కాదు. వీటిని అందించటం డిపార్ట్‌మెంటల్‌గా ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ చూస్తోంది. తొందరగా అందించమని చెప్పాము. ఒకేసారి కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో ఈ కెలామిటి రావటంవలన, మెటీరియల్ సప్లైచేసే ఇండస్ట్రీస్ ఎక్కువగా లేనందున త్వరితగతిన పూర్తికాలేదు. డిపార్ట్‌మెంటల్ లోపం, అధికారుల లోపం నాకు కన్పించలేదు. ఇంకా తొందరగా అందించే ఏర్పాటుచేయటం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

## మహబూబ్‌నగర్ జిల్లాలోని మహాత్మాగాంధీ ఎత్తిపోతల నీటిపారుదల పథకం

ప్రశ్న నెం. 54(2244)

సర్వశ్రీ డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి), ఎస్. స్వర్ణసుధాకర్ (అమరచింత), వంశీకృష్ణ (అచ్చంపేట), సి. లక్ష్మారెడ్డి (జడ్చర్ల) – గౌరవనీయులైన భారీ సాగునీటిశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) మహబూబ్‌నగర్ జిల్లాలోని మహాత్మాగాంధీ ఎత్తిపోతల సాగునీటి పథకం క్రింద సాగుచేయాలని ప్రతిపాదించిన భూమి విస్తీర్ణం ఎంత?

ఆ) మొత్తం ఆయకట్టుకు ఎప్పటిలోగా నీటిని సరఫరాచేసే అవకాశం ఉన్నది?

**భారీ సాగునీటిశాఖామంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

అ) 3,40,000 ఎకరాలు (మూడు లక్షల నలభై వేల ఎకరాలు).

ఆ) నాలుగు సంవత్సరాలు.

**మ.10.40**

డా.జి.చిన్నారెడ్డిః అధ్యక్షా, గౌ. మంత్రివర్యులు మహబూబ్‌నగర్ జిల్లాలోని మహాత్మాగాంధీ ఎత్తిపోతల సాగునీటి పథకం క్రింద సాగులోనికి వచ్చేందుకు ప్రతిపాదించిన భూమి విస్తీర్ణం ఎంత అంటే మూడు లక్షల 40 వేల ఎకరాలని వారు తెలపడం జరిగింది. అధ్యక్షా, నేను మీ ద్వారా మంత్రి గారిని తెలపాలని కోరుతున్నాను. ఏయే నియోజకవర్గాలలో ఎన్నెన్ని ఎకరాలు కేటాయించారు? ఈ మహాత్మా గాంధి ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని గతంలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం గా పిలిచేవారు. మొన్నగౌ. ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర రెడ్డి గారు ఈ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు శంకుస్థాపన చేసిన సందర్భంలో దీనిని మహాత్మా గాంధి ఎత్తిపోతల సాగునీటి పథకంగా నామకరణం చేయడం జరిగింది. ఈ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలో ప్రధానంగా మూడు లిఫ్టులున్నాయి. మూడవ లిఫ్ట్ కాంటూర్ 502లో గుడిపల్లిగట్టు దగ్గరున్న బ్యాలన్సింగ్ రిజర్వాయర్ వద్ద శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి తోడి పోయడం జరుగుతుంది. స్ట్రాటెజిక్‌గా చూస్తే ఇది జిల్లాలోనే హయ్యస్ట్ పాయింట్. అందుకనే ఈ పాయింట్ నుండి జిల్లాలోని చాలా ప్రాంతాలకు సాగు నీరు తీసుకు పోయే అవకాశాలున్నాయి. కాబట్టి ముఖ్యంగా కరువుకు నిలయమైన వనపర్తి నియోజకవర్గం ఈ గుడిపల్లిగట్టుకు ఎడమ ప్రక్కనే వుంది కాబట్టి ఈ పథకం ద్వారా వనపర్తి నియోజకవర్గానికి కూడా సాగు నీరు అందించాలని కోరడం జరిగింది. అలాంటి ప్రతిపాదనలతో కూడా మేము గతంలో చాలా ప్రయత్నాలు చేయడం జరిగింది. వనపర్తి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు కూడా సాగునీరు అందించడానికి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కింద సర్వే చేయించి అందులో ఈ ఏరియాను కూడా ఇన్‌క్లూడ్ చేయమని గతంలో జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులు చేసిన ప్రతిపాదనలను ఆ నాటి ప్రభుత్వం కన్సిడర్ చేయలేదు. అందుకనే కనీసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అయినా ఈ విషయాన్ని కన్సిడర్ చేసినట్లయితే వనపర్తి నియోజకవర్గంలో దాదాపు 80 వేల ఎకరాలు సాగులోకి వస్తుందని సంబంధిత ఇంజనీర్లు నిర్ధారణ చేసి ప్రభుత్వానికి ఒకరిపోర్టు కూడా సబ్మిట్ చేయడం జరిగింది. అదేవిధంగా మొన్న ముఖ్యమంత్రి గారు ఈ పథకానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఈ ఆయకట్టును అందులో ఇన్‌క్లూడ్ చేస్తామనే మాట కూడా చెప్పడం జరిగింది. కాని కొన్ని కారణాల వల్ల అది ఈపథకంలో ఇన్‌క్లూడ్ కాలేదు. లిఫ్టులు ఒకటి, రెండు, మూడు అని అయితే దీనికి ఎలాంటి అదనపు లిఫ్టుల అవసరం లేకుండా కేవలం గుడిపల్లి గట్టు నుండి గ్రావిటేషన్ ఫ్లో ద్వారానే దానిని చేపట్టినట్లయితే వనపర్తి, అదేవిధంగా మహబూబ్‌నగర్ నియోజకవర్గాలలో వున్న చాలా ప్రాంతాలకు సాగునీరు వచ్చే అవకాశముంది. కేవలం రు. 250 కోట్లు మీరు అదనంగా కాల్వలల గురించి ఖర్చు పెడితే 80 వేల ఎకరాలకు వనపర్తి నియోజకవర్గంలో సాగునీరు వచ్చే అవకాశముంది. అందువల్ల ఈ మహాత్మా గాంధి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు సంబంధించి లిఫ్ట్ వన్ మరియు సివిల్ వర్క్సుకు ఏవైతే టెండర్స్ పిలిచారో ఆ ప్యాకేజీలోనే వనపర్తి నియోజకవర్గానికి కూడా సాగు నీరందించే ఈ ప్యాకేజీని కూడా ఇంక్లూడ్ చేసి టెండర్లు పిలిస్తే బాగుతుందని మంత్రి గారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను. బచావత్ అవార్డు ట్రిబ్యునల్‌లో కూడా చాలా క్లియర్‌గా ఒక ఫైండింగ్ వుంది. అదేమంటే It is a matter of natural justice that there are no legally established users in the basin. Mahabubnagar District enjoying the uppermost riperian position in the basin should get the first priority in utilizing surplus waters than other areas either located downstream or outside the basin. As such, surplus waters of Krishna should be allocated to Kalwakurti and Nettempadu schemes in preference to other schemes proposed in the basin. అందువల్ల దయచేసి బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ఫైండింగ్ ఏదైతే వుందో దానిని దృష్టిలో పెట్టుకొని మహబూబ్‌నగర్ జిల్లాలో 13 నియోజకవర్గాలుంటే ఒక్క మహాత్మా గాంధి ఎత్తిపోతల సాగునీటి పథకం క్రింద జిల్లాలోని దాదాపు ఏడు నియోజకవర్గాల్లో లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం వుందన్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రివర్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న కల్వకుర్తిలోని మాడుగుల గ్రామంలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు శంకుస్థాపన చేసిన సందర్భంలో అక్కడి ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులకు స్పందించి నాలుగవ లిఫ్ట్ ఏర్పాటు చేసి తప్పనిసరిగా జడ్చర్ల నియోజకవర్గంలో కూడా లక్ష 20 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామనే మాట చెప్పడం జరిగింది. ఆ నాలుగవ లిఫ్టును మీరు ఎప్పుడు నిర్మిస్తారు? అదేవిధంగా నాలుగవ లిఫ్ట్ అవసరం లేకుండా కేవలం భూమ్యాకర్షణ ద్వారానే జిల్లాలోని వనపర్తి నియోజకవర్గంలో 80 వేల ఎకరాలకు, మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో 50 వేల ఎకరాలకుమరియు జడ్చెర్ల నియోజకవర్గాలలో కూడా సాగునీరు అందించేందుకు ప్రతిపాదనలు

ఇవ్వడం జరిగింది కాబట్టి ఆ ప్రతిపాదనల విషయంలో కూడా ఈ ప్యాకేజీలోనే ఇన్‌క్లూడ్ చేసే విషయాన్ని పరిశీలించాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు చిన్నా రెడ్డి గారు అడిగినట్లుగా ఈ పథకంను మహబూబ్‌నగర్ జిల్లాలోని సుమారు 19 మండలాలలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో విస్తరించడం జరుగుతున్నది. ఇందులో కొల్లాపూర్ నియోజకవర్గంలో లక్ష ఎకరాలు, అచ్చంపేట్ నియాజకవర్గంలో 90 వేల ఎకరాలు, నాగర్ కర్నూలు నియోజకవర్గంలో 80 వేల ఎకరాలు, జడ్చెర్ల నియోజకవర్గంలో 10 వేల ఎకరాలు కల్వకుర్తి నియోజకవర్గంలో 60 వేల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించే పథకం ఇది. ముఖ్యంగా నాలుగవ లిఫ్ట్ లేకుండా మూడవ లిఫ్ట్‌తోనే వనపర్తి నియోజక వర్గంలో సుమారు 80 వేల ఎకరాలకు సాగునీరందించే అవకాశముందని గౌ.సభ్యులు చెబుతున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం దగ్గర ప్రాథమికంగా ఒక అంచనా వుంది. గౌ.సభ్యుల ఆందోళన, అవసరాన్ని గుర్తించి వచ్చే 15 రోజులో సాంకేతికపరమైన అంశాలను పరిశీలించే విషయమై ఒక రిపోర్టును తెప్పించడం జరుగుతుంది. తరువాత గౌసభ్యులతో సంప్రదించి దాని యొక్క సాధ్యాసాధ్యాలను ఇతర సాంకేతికపరమైన అంశాలను జోడించి ఈ వనపర్తి నియోజకవర్గంలోనూ, అదేవిధంగా మహబూబ్‌నగర్, జడ్చర్ల నియోజకవర్గంలోనూ లక్షా 40 వేల ఎకరాలకు సాగునీరు, త్రాగు నీరందించే కార్యక్రమాలను ప్రభుత్వం తప్పనసరిగా పరిశీలిస్తుంది.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, గౌ.మంత్రివర్యులు 15 రోజుల్లోగా సాధ్యాసాధ్యాలను, సాంకేతికపరమైన అంశాలను తెప్పించుకొని ఈ విషయాన్ని పరిశీలిస్తామని చెప్పడం జరిగింది. కాని గతంలోనే ఇది సాధ్యమౌతుంది అనే రిపోర్టు వుంది కాబట్టి వీలైనంత తొందరలో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇప్పుడు పిలిచిన టెండర్లలోనే ఈ టెండర్లను కూడా ఇన్‌క్లూడ్ చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే గౌ.ముఖ్యమంత్రి గారు కూడా మొన్ననే in principle గా ఒప్పుకోవడం జరిగింది. కాబట్టి దీనిని కూడా అందులోఇన్‌క్లూడ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఐదు సంవత్సరాల్లో చేస్తామంటే రెండు సంవత్సరాల్లోనే ఎందుకు చేయకూడదంటారు. రెండు సంవత్సరాల్లో చేస్తామంటే రేపే ఎందుకు చేయకూడదంటారు. అధ్యక్షా, నేనే స్వచ్ఛందంగా 15 రోజుల్లోపల సాంకేతికపరమైన విషయాలు పరిశీలించడం జరుగుతుందని చెప్పాను. తప్పనిసరిగా 15 రోజుల్లోపల ఈ విషయాన్ని పరిశీలిస్తాము.

## స్వల్పవ్యవధి ప్రశ్నలు

### మెదక్ జిల్లా ఐ.డి.ఎ. బొల్లారంలో కలుషిత, వ్యర్థజలాలను శుద్ధిచేసే (ఎ ఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్) ప్లాంటు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 1(2734-డి)

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి – గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా:

అ. మెదక్ జిల్లా జిన్నారం మండలం, ఐడిఎ బొల్లారం వద్ద వున్న ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఉపయోగంలో లేని విషయం వాస్తవమేనా?

ఆ. అయితే దీనిని ఉపయోగంలోనికి తీసుకురావడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

**పర్యావరణ, అడవులు, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంతి(శ్రీ ఎస్. విజంరామరాజు):**

అ. అవునండీ.

ఆ.	ఐడిఎ బొల్లారం వద్ద వున్న కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్(సి ఇ టి పి)ను పునరుద్ధరించే ప్రతిపాదన ఏదీ లేదు. ఈ సి ఇ టి పి కి చెందిన సభ్య పరిశ్రమలు తమ కాలుష్య పదార్థాలను పటాన్‌చెరులో వున్న సిఇటిపికి తరలిస్తున్నాయి.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డిః అధ్యక్షా, ఐడిఎ బొల్లారం కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంటుకు 1989లో ఎన్ ఒ సి లభిస్తే 1994 ఏప్రిల్‌లో అంటే ఐదు సంవత్సరాల తరువాత ప్రారంభించడం జరిగింది. ఈ ప్లాంటును రు.236 లక్షలతో నిర్మించారు. దీనిలో రు.143 లక్షలు ఇండస్ట్రీల వారి కాంట్రిబ్యూషన్ వుంటే రు. 87 లక్షలు ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ అండ్ వైల్డ్ లైఫ్ వారు ఇవ్వడంతో పాటు 20 ఎకరాలు కూడా కేటాయించడం జరిగింది. జిల్లా చుట్టుప్రక్కల వున్న ఇండస్ట్రీస్ అన్నింటినీ దీని పరిధిలోకి తీసుకురావడం వల్ల దీని కెపాసిటీ కేవలం 25 ట్యాంకులు మాత్రమే వుండడం వల్ల దీని స్టాండర్డ్ లెవెల్ కరెక్ట్‌గా లేదు కాబట్టి ఆ స్టాండర్డ్ లెవెల్‌కు తీసుకురావాలని సుప్రీం కోర్టు డైరెక్షన్ ఇస్తూ దీని స్టాండర్డ్‌నుఅప్‌గ్రేడ్ చేయమని చెప్పిన మాట వాస్తవమా కాదా అని నేను మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. అయినప్పటికీ సుప్రీం కోర్టు ఆర్డర్‌ను ఇంప్లిమెంట్ చేయకుండా లీగల్ హియరింగ్ పెట్టి 2001 మార్చిలో ఈ ప్లాంట్‌ను క్లోజ్ చేసిన మాట కూడా వాస్తవమేనా? ఈప్లాంటును ఎన్ ఒ సి లభించిన తరువాత ప్రారం భించడానికి ఐదు సంవత్సరాలు పడితే ప్రారంభించిన ఐదు సంవత్సరాల తరువాత దీనిని క్లోజ్ చేయడం వల్ల అక్కడ పొల్యూషన్ సమస్య తీవ్రతరమైపోయినందువల్ల ప్రస్తుతం అక్కడున్న అఫ్లూయెంట్‌ను పటాన్‌చెరుకు తీసుకుపోవాలంటే దాదాపు 25 నుండి 30 కిలోమీటర్ల దూరం తీసుకెళ్లాలంటే ట్రాన్స్‌పోర్టేషన్‌కు అధిక మొత్తం ఖర్చవుతుందని ఆ పరిశ్రమల వారు ఆ అఫ్లూయెంట్‌ను అక్కడే వున్న ఫారెస్ట్ ఖాళీ స్థలంలో పారబోసి పొల్యూషన్‌ను మరింతగా ఇన్‌క్రీజ్ చేస్తున్న విషయాన్ని గౌరవ మంత్రి గారి దృష్టికి ఈ సందర్భంగా తీసుకొస్తున్నాను.

ఉ 10.50

అదే విధంగా ఈ ఫ్యాక్టరీలకు సంబంధించి ఏవైతే అవుట్‌లెట్స్ వున్నాయో వాటిని డైరెక్టుగా కుంటల్లోకి, చెరువుల్లోకి పాస్ చేసి అక్కడ కూడా పొల్యూషన్ ఇన్‌క్రీజ్ చేయడం జరుగుతోంది, కాబట్టి ప్రజలు ఈ పొల్యూషన్ బారినపడకుండా ఏవిధమైన చర్యలు తీసుకుంటారో తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు : అధ్యక్షా, బొల్లారంలో వున్న సిఇటిపి ను మూసేసే టైములో దాదాపు 25 పరిశ్రమలకు గాను పదకొండు పరిశ్రమలు దీనికి సభ్య పరిశ్రమలుగా వుండేవి. ఇవి కేవలం ప్రతి రోజూ 130 లీటర్లు దీనికి పంపించడం జరుగుతుండేది. అయితే ఇది ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడం, రెమ్యునరేటివ్ కాకపోవడం వల్ల మూసేశారు. అప్పటి నుంచి పటాన్‌చెరువులో వున్న సిఇటిపి కు పంపిస్తున్నారు. అందుచేత కాలుష్యం అన్నది ఉత్పన్నం కాదు. మిగతా ప్రాంతాలలో ఏదైనా కాలుష్యం వున్నట్లు గౌరవ సభ్యులు ఏదైనా చెబితే తప్పకుండా చర్యలు తీసుకుంటాం . ఫారెస్ట్‌ను డిస్పోజ్ చేయడం జరగడం లేదు.

శ్రీమతి ఎం . పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట): అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతున్నపుడు పటాన్ చెరువులో వున్న సిఇటిపి కు ఎఫ్ల్యూయెంట్స్‌ను తరలిస్తున్నారని చెప్పడం జరిగింది. అసలు పటాన్ చెరువు ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పని చేస్తోందా? దాని కెపాసిటీ ఎంతో తెలుసుకోకుండానే దానికి తరలిస్తున్నారని చెప్పడం జరిగింది. మెదక్ జిల్లా వాసుల దురదృష్టమో లేక అక్కడ పుట్టడమే నేరమో అర్థం కావడం లేదు, అక్కడ వున్న నీటిని హైదరాబాదుకు తరలిస్తున్నారు, ఫర్వాలేదు గాని ఇక్కడున్న ఫ్యాక్టరీలు విడుదల చేసే పొల్యూషన్ మంజీరా రివర్‌కు పదిహేను కిలోమీటర్ల వరకు పాకింది. అంటే హైదరాబాదుకు తరలించే నీరు కూడా కలుషితం అయ్యే అవకాశం వుంది. అసలు పిసిబి పని చేస్తోందో లేదా

అన్నది గమనించాలి. పిసిబి అంటే పొట్ట కొట్టే బోర్డు లా తయారైంది. ఇలాంటి పరిస్థితుల్లో మెదక్ జిల్లా వాసులు అన్యాయమై పోతున్నారు. ట్యాంకర్ల ద్వారా ఎఫ్ల్యూయంట్స్‌ను తీసుకపోవాలని చెప్పారు, అయితే ఈ ట్యాంకర్స్‌కు చిన్న చిన్న హోల్స్ పెట్టి లీక్ చేస్తూ వెళుతున్నారు, ఆవిధంగా అది అక్కడ వరదలై పారుతోంది. అలాగే అయిదు వందలు, ఆరు వందల అడుగుల్లో బోర్లు వేసి అందులోకి ఈ ఎఫ్ల్యూయంట్స్‌ను పంపించడం జరుగుతోంది, అధ్యక్షా, ఎప్పుడో విన్నాం, రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జపాన్ లోని హిరోషిమా, నాగసాకియాలపై అమెరికా అణుబాంబులు వేస్తే ఆ ప్రాంతాలతో బాటు పరిసరాలు కూడా ఇప్పటికీ పనికి రాకుండా పోయాయి, వ్యవసాయం చేసుకోవడానికి ఆ భూములు పనికి రావడం లేదనే విషయాన్ని విన్నాం . అయితే మా మెదక్ జిల్లాలో ఇంకొక పది సంవత్సరాలైతే అంతకంటె ఎక్కువగా ఏ అణు బాంబు లేకుండానే ఈ పొల్యూషన్ వల్ల పరిస్థితి విషమించేలా వుంది. మంత్రిగారి సమాధానం బట్టి చూస్తే పర్యావరణంపై ఎటువంటి శ్రద్ధ తీసుకునే ఆలోచన వున్నట్లు కనిపించడం లేదు. దయచేసి మెదక్ జిల్లా వాసులను రక్షించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డిః అధ్యక్షా, అక్కడ వున్న ట్రీట్‌మెంటు ప్లాంటును ఎత్తేయడంవల్ల చాలా ఇబ్బంది జరుగుతోంది. అవుట్‌లె ట్స్ ద్వారా ఈ ఎఫ్లూయంట్స్ వాటర్‌ను కుంటలు, చెరువుల్లోకి పంపించడం జరుగుతోంది. ఆవిధంగా బొల్లారం చుట్టుప్రక్కల వుండే ఆశానికుంట,గాజుపల్లి చెరువు, పిచ్చారెడ్డిపేట చెరువు, జిన్నారం చెరువు, గండిగూడెం చెరువు, గడ్డపోచారం చెరువులు ఈ పొల్యూషన్‌తో నిండిపోయాయి. గ్రౌండ్ వాటర్ మొత్తం పొల్యూట్ అయిపోయింది. కొత్త ఎఫ్లూయంట్ ప్లాంట్స్ ఎన్ని కావాలన్నా ఇవ్వడానికి సిద్ధంగా వున్నామని మొన్న ముఖ్యమంత్రిగారు ఒక సెమినార్‌లో చెప్పడం జరిగింది. ఈ ప్రాంత ప్రజలను రక్షించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. మాకు కొత్త ట్రీట్‌మెంటు అవసరం లేదు, ఉన్న బొల్లారం ట్రీట్‌మెంటు ప్లాంటునే రివైవ్ చేయండి. పటాన్ చెరువు ప్లాంటు నుంచి బొల్లారం వరకు 18 కిలోమీటర్ల పైపులైన్ వేస్తున్నారు. ఆ పైప్‌లైన్ మాకు మియాపూర్‌లో టచ్ అవుతోంది. బొల్లారం ప్లాంటును రివైవ్ చేసి, బొల్లారం నుంచి నాలుగైదు కిలోమీటర్లు పైపు లైన్ వేసి, పైప్‌లైన్ ద్వారా ఈ ఎఫ్లూయంట్‌ను దాంట్లో చేర్చినట్లయితే ఇక్కడ పొల్యూషన్ తగ్గించవచ్చు, ఆవిధంగా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు బొల్లారం ట్రీట్‌మెంటు ప్లాంటును రివైవ్ చేయమంటున్నారు, అది కాదు. దానికి వేరే ప్రత్యామ్నాయాలు అంటే పైప్ లైన్ ద్వారా తీసుకెళ్లే విషయానికి సంబంధించి చర్యలు తీసుకుంటాం . అలాగే కుంటలు, చెరువులు కలుషితమై పోతున్నాయని చెప్పారు, ఆ విషయంపై మా అధికారులను ఆదేశించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా గౌరవ సభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డిగారు సిఇటిపి కెపాసిటీ గురించి అడిగారు, దాని కెపాసిటీ 7500 కిలోలు .

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము – 1)

MR. SPEAKER : Now, Zero Hour. I request the Members to take only two minutes. Janardhan Reddy garu, Please speak.

## జీరో అవర్

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి : మాకు కొంచెం ఎక్కువ టైము ఇవ్వాలి సార్. నేను ఎప్పుడు లేచి మాట్లాడినా నిముషాలు, సెకండ్ల టైమే ఇస్తే ఎలా? నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. అధ్యక్షా, నిన్న ముఖ్యమంత్రిగారు అనంత నగర

బాట ను చేపట్టారు.   ఈరోజు పత్రికలలో చూశాం – అనంత నగర బాటలో భానుమతి హడావుడి, రాజబాటలో భానుమతి హవా – అని పత్రికలు ప్రచురించాయి.   ఈరోజు ముఖ్యమంత్రిగారు సూటిగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

MR. SPEAKER : In Zero Hour, it would only be noted.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : నోట్ చేసుకున్న తర్వాతైనా సమాధానం చెప్పాలి. ఇంతవరకు ఒక్క దానికి కూడా సమాధానం రాలేదు. సార్, పరిటాల రవి హత్య గురించి మనం ఇక్కడ నాలుగు రోజులు చర్చించుకున్నాం . రవి హత్యకు సంబంధించిన ప్రధాన ముద్దాయిల్లో భానుమతి ఒకరు. ఆ భానుమతిగారు యాంటిసిపేటరి బెయిల్‌కోసం కోర్టులో ప్రయత్నించారు, అయితే కోర్టు బెయిల్ రెజెక్ట్ చేసింది. సిబిఐ వాళ్లు కూడా ఈ కేసును క్షుణ్ణంగా పరిశోధిస్తున్నారు. రేపో, మాపో అక్కడ ఆమెను కూడా వాళ్లు విచారించే అవకాశం వుంది. నిన్న ముఖ్యమంత్రిగారు స్వయంగా మైకు పట్టుకుని ఆమెను వారు పయనిస్తున్న బస్సులోకి ఆహ్వానించడం, ఆమెను వేదికపైకి తీసుకొచ్చి ఈవిధంగా చేతులూపించి ...

(ఈసందర్భంగా ఒక దినపత్రికలో ముద్రించబడిన ఫోటోను చూపించారు.)

ఈవిధంగా చేయడం వల్ల ముఖ్యమంత్రిగారు రాష్ట్రానికి ఏవిధమైన సంకేతాలు పంపిస్తున్నారు? కలెక్టర్‌గారు, ఎస్‌పి ప్రవీణ్ కుమార్‌గారు, స్పెషల్ ఐ.జి. మీనాగారు అందరూ అక్కడే వున్నారు. ఇంతమంది సమక్షంలో ఈరోజు ఒక ముఖ్యమంత్రిగారు ఒక ముద్దాయిని తన ప్రక్కన నిలబెట్టుకుని ఏమి సందేశం ఇస్తున్నారు? రేపు ఎవరైనా హత్య చేయవచ్చు, చేసొచ్చి నా ప్రక్కన నిలబడొచ్చనే విధంగా ప్రవర్తించడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. ఈరోజు సూటిగా అడుగుతున్నాను, ఇక్కడ ప్రభుత్వం వుందా లేదా? ముఖ్యమంత్రిగారికి చట్టం గురించి తెలియదా?

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

MR. SPEAKER : You have raised an issue, the Minister will make a note of it and the reply will be sent to you. This is Zero Hour Procedure.

SRI K. JANA REDDY : Speaker Sir, I have noted the point.

మిస్టర్ స్పీకర్ : మీరు జీరో అవర్‌లో రెండు, మూడు నిముషాల పాటు మాట్లాడుతూ ఒక ఇష్యూను రెయిజ్ చేశారు, వాళ్లు నోట్ చేసుకున్నారు కదా .

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : ఈరోజు చట్టాన్ని రక్షించవలసిన ముఖ్యమంత్రే చట్టంలోని రూల్స్, సెక్షన్స్ తెలియని విధంగా వ్యవహరించడం ఏవిధంగా సమంజసం? మేము ఆనాడు ప్రధానమంత్రి దగ్గరకు, ప్రెసిడెంటు దగ్గరకు, గవర్నర్ దగ్గరకు పోయి వాళ్లను వేడుకుని, అదే విధంగా మీదృష్టికి తీసుకొచ్చి రక్షణ కల్పించాలని మేము కోరితే , ఈవిధంగా హత్య చేసిన వాళ్లను ప్రక్కన నిలబెట్టుకుని మాట్లాడుతుంటే , వారు రాష్ట్రానికి ఏవిధమైన సందేశాన్ని ఇస్తున్నారు?

MR. SPEAKER: Janardhan Reddy garu, you have made your point. Please take your seat.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, మేము గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, దాన్ని పరిశీలిస్తాం .

(ఈ దశలో సభ్యులు డా .ఎన్. జనార్ధన్ రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేయసాగారు.)

MR. SPEAKER : Janardhan Reddy garu, you cannot demand like this. This is Zero Hour, the Minister has made a note of it. Rajaiahgaru, kindly speak.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, భద్రాచలం పట్టణంలో వున్న మంచి నీటి సమస్య తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తీసుకరావడానికి ప్రయత్నం చేస్తున్నాను. నా నియోజకవర్గ కేంద్రమైన భద్రాచలం పట్టణంలో 50వేల పైచిలుకు జనాభా వుంది. సీతారామచంద్రస్వామి వెలసిన ఈ పుణ్యక్షేత్రం దక్షిణ భారతదేశంలోనే పెద్ద పుణ్యక్షేత్రం . భక్తులు, పట్టణంలో వివిధ కాలనీలలో వున్న ప్రజానీకం త్రాగునీరు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. గోదావరి నది ప్రక్కనే ప్రవహిస్తున్నా సుమారు 20 కాలనీలలో వున్న ప్రజానీకం త్రాగడానికి నీరు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి వుం

ఉ.11.00

అక్కడ ఇన్‌టేక్‌వెల్ పంప్ హౌస్ కడితే దానికి రు.3.5 కోట్లు ఖర్చు అవుతుందని స్థానిక ప్రజా ఆరోగ్య శాఖ అధికారులు అంచనా తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. భద్రాచలంలో ఉన్న అన్ని కాలనీలకు మంచినీరు అందించాలంటే, గోదావరి నీటిని పైప్‌లైన్ ద్వారా అన్ని కాలనీలకు మంచినీరు ఇవ్వడానికి వీలవుతుంది. గత అక్టోబర్ 31న ముఖ్యమంత్రిగారు నా నియోజక వర్గంలో పర్యటన నిర్వహించారు. అక్కడ మంచినీటి సమస్య ప్రధానంగా ఉంది. గోదావరి ప్రక్కన ఉన్న ప్రజలకు గొంతు ఎండిపోయే పరిస్థితి ఉంది. త్రాగడానికి నీరు లేదు. పరిశుభ్రమైన నీళ్లు ఇవ్వడానికి రు.3.5కోట్లు నిధులు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి: వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఆ శాఖకు నివేదించడం జరుగుతుంది.

శ్రీ పి. వెంకటేశ్వర్లు:అధ్యక్షా, ఖమ్మం పట్టణంలో వంద ఎకరాల ప్రభుత్వ భూమిలో సిపిఐ ఆధ్వర్యాన గత కొద్ది కాలం నుండి పేదలు గుడిసెలు వేసుకున్నారు. అక్కడ హరిజన, బడుగు, బలహీన వర్గాల వారు నివసిస్తున్నారు. నిన్న 20.3.05న తెల్లవారుజామున మున్సిపల్, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా అక్కడ దాడి చేసి విచక్షణా రహితంగా వ్యవహరించి స్త్రీలు , పిల్లలు అని చూడకుండా నిర్దాక్షిణ్యంగా సామన్లు బయటకు విసిరి వేసి, ఇళ్లను తగుల పెట్టిన పరిస్థితి ఉంది. ఖమ్మం పట్టణ పరిసర ప్రాంతాలలో పేద ప్రజలకు సంబంధించి ఇళ్ల స్థలాలు లేక వేలాది కుటుంబాల వారు సంవత్సరాల తరబడి ఎన్నో విజ్ఞప్తులు చేసినా మండలాలలో ఎమ్ఆర్ఒ ఆఫీసుల చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. భూస్వాముల ఫాసిస్టుల ధోరణిలో దౌర్జన్యంగా పోలీసులు వ్యవహరించి, 21 మంది మహిళలను, 70 మంది పురుషులను ఈడ్చుకుంటూ తీసుకు వెళ్లి వ్యాన్‌లో ఎక్కించి అరెస్ట్ చేశారు. దానిలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ సిద్ది వెంకటేశ్వర్లు, శ్రీ మేకల సంగయ్యలను అరెస్టు చేయడాన్ని హేయమైన చర్యగా భావిస్తున్నాము. ఇళ్ల స్థలాల విషయంలో సిపిఐ నాయకులను, పేద ప్రజలను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని ప్రభుత్వానికి తెలియ చేస్తున్నాము. ఈ విషయంలో ఫాసిస్టు ధోరణిలో వ్యవహరించి ఇళ్లను తగుల పెట్టి, మహిళలను సైతం వీధులపాలు చేసిన ప్రభుత్వాధికారులపై తగిన చర్య తీసుకోవాలి. ఇళ్ల స్థలాలు లేని పేద వారికి ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న వారికి ఇళ్లు ఇచ్చేందుకు సరైన చర్యలు తీసుకొని, తగిన న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకుంటాము.

جناب محمد مقتداء خان ۔ نظام شوگر فیکٹری بودھن میں نظام حیدرآباد نے بنوائی تھی ۔ اُن کا اس فیکٹری کو قائم کرنے کا اصل مقصد یہ تھا کے وہاں کہ مقامی لوگوں کو روزگار ملے ۔ یہ فیکٹری برسہا برس سے چل رہی تھی ۔ گورنمنٹ کو اس سے فائدہ بھی ہوتا رہا لیکن سابقہ حکومت تلگو دیشم کی غلط پالیسی کی وجہہ سے یہ فیکٹری خسارہ میں چلتی رہی ۔ اسکا نتیجہ ہوا کہ فیکٹری کو فروخت کردینا پڑا ۔ جسکی وجہہ سے وہاں کےمقامی ہزاروں لوگ بے روزگار ہوگئے ۔ ہائیکورٹ نے ایک فیصلہ دیا تھا جسمیں یہ کہا گیا کہ فیکٹری جب بھی چلے گی وہاں کے مقامی لوگوں کو روزگار دیا جائے ۔ اس تعلق سے حکومت نے ایک جی ۔ او بھی جاری کردیا تھا ۔ وہاں کے لوگ ایک مہینہ سے بھوک ہڑتال کررہے ہیں ۔ جس کی وجہہ سے ایک آدمی کی موت واقع ہوگئی ۔ حکومت کوئی دلچسپی نہیں لے رہی ہے ۔ اس فیکٹری میں باہر کے لوگوں سے کام لیا جارہا ہے ۔ جسکی وجہہ سے وہاں کے لوگ روزگار سے محروم ہوگئے ہیں ۔ لوگ ایک مہینہ سے بھوک ہڑتال پر بیٹھے ہوئے ہیں ۔ حکومت کو چاہیئے کہ ایک نمائندے کو بھوک ہڑتال کے مقام پر بھیجیں اور دیکھیں کے کس طریقہ سے لوگ پریشان ہیں ۔ وہاں کے لوگ فاقہ کشی میں مبتلاء ہیں ۔ انہیں کم از کم daily wages پر روزگار فراہم کیا جائے ۔ حکومت کیوں بے حس ہوگئی ہے ۔ میری حکومت سے درخواست ہیکہ وہاں پر کوئی منسٹر جائیں اور اُن کے مسائل سے واقفیت حاصل کرتے ہوئے اُن کے مطالبات کو پورا کریں ۔

شریمتی ڈاکٹر جے ۔ گیتا ریڈی ۔ میں نوٹ کرلی ہوں اس پر ضروری کاروائی کی جائے گی ۔

MR. AKBARUDDIN OWAISI - Sir , it is a breach of agreement . One man has died from one month, they are on hunger strike . People are suffering .
بھوک ہڑتال کی وجہہ سےایک آدمی کی موت واقع ہوگئی ۔ حکومت کی جانب سے کوئی بھی نمائندہ وہاں جاکر جائزہ لیں ۔

جناب اسپیکر ۔ آپ نے جو بھی کہا ہے اسکو منسٹر صاحب نے نوٹ کرلیا ہے ۔ وہ ضروری کاروائی کریں گے ۔

శ్రీమతి డి.కె.అరుణ (గద్వాల): ఇది మార్కెట్ యార్డ్స్ ప్రయివేటైజ్ చేస్తారనే విషయం గురించి. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి దళారుల దోపిడి నుండి రైతులను రక్షించడానికి 1966లో మార్కెటింగ్ చట్టం చేశారు. ఈ చట్టం పరిధిలో ప్రభుత్వం మార్కెట్ యార్డ్స్ ఏర్పాటు చేసి దానిలో దళవాయిలు, హమాలీలు ఇతర కార్మికులను నియమించారు. వారంతా కూడా రైతులకు సేవలు అందిస్తున్నారు. అటువంటి వ్యవసాయ మార్కెట్ యార్డ్స్‌ను ప్రయివేటు పరం చేయాలనే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉన్నట్లు పత్రికల ద్వారా తెలుస్తుంది. అది వాస్తవమా? రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్లలో సుమారు మూడు వేల మంది ఉద్యోగులు, మూడు వేల మంది సెక్యూరిటీ గార్డ్స్, 5000 మంది వెయిమెన్స్, 70 వేల మంది హమాలీలు, చాడా, మహిళా కూలీలు పనిచేస్తున్నారు. అది ప్రయివేటు పరమైతే 80 వేల మంది ఉపాధి కోల్పోయే ప్రమాధం ఉంది. రైతులు దళారీల దోపిడీకి గురయ్యే ప్రమాదం ఉంది. ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్లను ప్రయివేటు పరం చేసే ఆలోచన ఉంటే దానిని పునరాలోచన చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: డి.కె.అరుణగారు చెప్పినట్లుగా ప్రయివేటీకరణ చేసే ఆలోచన లేదు. కాబట్టి మిగతా సమస్యలు ఉత్పన్నం కావు.

శ్రీ ఎల్.రాజారావు (పాడేరు): అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు తమ పట్టా భూములలో చింతపండును పండిస్తున్నారు. దానిని వ్యవసాయ ఉత్పత్తిగా గుర్తించకుండా అటవీ ఉత్పత్తిగా గుర్తించి జిసిసి వారికి, ధరకు బదులు కూలీ మాత్రమే చెల్లిస్తుంది. ఇది చాలా అన్యాయం . జిసిసి నిర్ణయించే కూలి రేటుకు గిరిజనులు అమ్ముకోవలసి వస్తుంది. ఆ చింతపండును బహిరంగ మార్కెట్‌లో రు.10, వైజాక్ రైతు బజారులో రు.15 లు వరకు ఉంది. వారికి మార్కెట్‌లో అమ్మే హక్కు లేకుండా చేస్తుంది. జిసిసి ద్వారా అమ్ముకునే నిబంధన ఉంది. ఆ విధంగా చేయడం దోపిడీ కాదా అని అడుగుతున్నాను. ప్రభుత్వం వారికి కూలి చెల్లిస్తుంది. అది వ్యవసాయ ఉత్పత్తి అయినందున జిసిసి ఆధిపత్యం నుండి తప్పించి ఓపెన్ మార్కెట్ చేయాలని, వారిపై గవర్నమెంట్ దోపిడీని అరికట్టాలి.

ఉ 11.10

అధ్యక్షా, చింతపండు రైతులపై గవర్నమెంట్ దోపిడీని అరికట్టాలి. జిసిసి., చెల్లిస్తున్న కూలీకి బదులు ధర చెల్లించాలని, గిరిజన రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారికి మెమోరాండంను తమ ద్వారా అందజేస్తున్నాము.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి బి. శారారాణి : అధ్యక్షా, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌లో రాష్ట్రపతి ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఆరు సూత్రాల నియమావళిని ఉల్లంఘించి వాటర్ బోర్డులో తెలంగాణాయేతర ఉద్యోగులను నియమించడం జరిగింది. బోర్డు స్పష్టంగా తన నిర్ణయాన్ని ట్రిబ్యునల్ ద్వారా కూడా తెలియచేయడం జరిగింది. దీని ద్వారా తెలంగాణా వారికి కాకుండా ఆంధ్రా వారికి ఉద్యోగాలు ఇవ్వడం చాలా శోచనీయం. బోర్డు నియమావళిని అనుసరించి తెలంగాణా వారైన స్థానికులను ఉద్యోగాలలో నియమించి, వారికి న్యాయం చేయవలసిన అవసరం వుంది.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, నోట్ చేసుకున్నాను, పరిశీలన చేస్తాము.

శ్రీ బి. వేదవ్యాస్ (మల్లేశ్వరం ): అధ్యక్షా, ఇది అనేక వందల గ్రామాల యొక్క త్రాగునీటి వాడకానికి సంబంధించిన విషయం. అక్కడ చాలా ఫ్యాక్టరీలు భీమవరంలో, తణుకులో ఆంధ్ర షుగర్ ఫ్యాక్టరీ, దాని అనుబంధ సంస్థల వారి వేస్ట్‌ను అంతా కూడా గోస్తినీ నది ద్వారా, అలాగే భీమవరంలో వున్న డెల్టా పేపర్ మిల్స్ వారి Effluent Treatment Plant పెట్టుకోకుండా ఈ గోస్తినీ నది ద్వారా వదలడం మూలంగా ఎలముదురు డ్రెయిన్ నుండి ఉప్పిటేరు లోకి రావడం మూలంగా కైకలూరు నియోజక వర్గము, మల్లేశ్వరం నియోజక వర్గము ముదినేపల్లిలో సుమారు అరవై గ్రామాల ప్రజలు నీటిని వాడుతున్నారు. ఈ కలుషితమైన నీటి వలన దురదలు రావడం, అక్కడ వున్న మత్స్య సంపద అంతా కూడా చనిపోవడం జరిగింది. అంతేగాకుండా భీమవరం, అత్తిలి నియోజక వర్గాలలో కూడా కొన్ని వందల గ్రామాలలో త్రాగునీటి క్రింద ఉపయోగిస్తున్నారు. కెసిపి., షుగర్ ఫ్యాక్టరీ కృష్ణా జిల్లాలోని ఉయ్యూరులో వుంది. అది చాలా పెద్ద ప్లాంట్. Effluent Treatment Plant పెట్టినా, దానిని వాడకపోవడం మూలంగా ఫ్యాక్టరీలో నుండి వదిలే మొలాసిస్ అంతా, వేస్ట్ అంతా కూడా పుల్లేరు కాలువలోకి వచ్చి ముదినేపల్లి, మల్లేశం నియోజక వర్గాలలో అనేక వందల మంది ఈ త్రాగునీటిని ఉపయోగిస్తున్నారు. ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్ వారు, పొల్యూషన్ డిపార్టుమెంట్ వారు కూడా కలుగజేసుకోకపోవడం మూలంగా, ఇంకా ఐదు పేపర్ మిల్స్‌కి పశ్చిమ గోదావరి జిల్లాలో పర్మిషన్ ఇచ్చారు. ఇది అనేక వందల గ్రామాలలోని ప్రజల త్రాగునీటికి సంబంధించిన సమస్య. ఈ వేసవి కాలంలో కనుక ఈ నీటిని త్రాగినట్లయితే చాలామంది అనారోగ్యం పాలయ్యే పరిస్థితి వుందని, దీని మీద వెంటనే చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వమును కోరుతున్నాను.

శ్రీ యస్. విజయరామరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తప్పకుండా చర్యలు తీసుకుంటాను.

శ్రీ డి. సాంబయ్య (సంతనూతలపాడు): అధ్యక్షా, నా నియోజక వర్గములోని టంగుటూరు మండలములో పొందూరు అనే గ్రామం వుంది. అక్కడ శ్రీ వేణుగోపాల స్వామి, ఆంజనేయ స్వామి దేవస్థానాల క్రింద యాభై ఏడున్నర ఎకరాల పొలం వుంది. ఈ పొలాన్ని 1972లో ఐదుగురు పూజారులకు కేటాయించడం జరిగింది. వారి జీతభత్యాలకు సంబంధించి ఈ కేటాయింపు జరిగినప్పుడు ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. చనిపోయినటువంటి వారిని బ్రతికి వున్నట్లుగా చూపెట్టి వారికి ఈ పొలం కేటాయించడం జరిగింది. Section 20, Indian Contract Act ప్రకారం చనిపోయిన వ్యక్తులకు భూమిని కేటాయించడం అనేది చట్ట విరుద్ధము. ఈ ఐదుగురి వ్యక్తులలో ముగ్గురు, ఐదుగురి పక్షాన ఆ భూమిని అన్యాక్రాంతము చేసుకొని, అక్రమంగా అనుభవిస్తున్నారు. ఇందులో ఒక్కొక్క ఎకరం పొలమును వేలం వేసినట్లయితే ఐదు వేల రూపాయలు వస్తుంది. సంవత్సరానికి ఒక లక్షా ఇరవై ఐదు వేల రూపాయలు ప్రభుత్వానికి నష్టం వస్తుంది. ఇందులో ముగ్గురు పూజారులు వున్నారని కాదు. వీళ్లు పూజారులని చెప్పుకుంటున్నారు. పరాంకుశం కేశవాచారి అనేటటువంటి ఈయన ఒంగోలులోని ఉల్చిలో పూజారిగా వున్నాడు. ఈయన పొందూరులో పూజలు చేయడం లేదు. అక్కడి ఆంజనేయ స్వామి దేవాలయం, వేణుగోపాల స్వామి దేవాలయం రెండూ కూడాను శిథిలావస్థలో వున్నాయి. అక్కడికి ఈ పూజారులు రావడం లేదు. కాని ప్రతి సంవత్సరమూ వచ్చి అతని వాటా పుచ్చుకొని వెళుతున్నాడు. అట్లాగే పరాంకుశం రంగాచారి అని చెప్పి ఇంకొక అతను వున్నాడు. ఇతను ప్రభుత్వ ఉద్యోగి. మార్క్ఫెడ్‌లో నెలకు పదమూడు వేల రూపాయల జీతం తీసుకుంటూ పూజారిగా కూడా నమోదు చేయించుకొని, అక్కడ అతని వాటా అతను తీసుకుంటున్నాడు. ఇంకొక వ్యక్తి నరసింహచారి. ఈయన నలభై సంవత్సరముల క్రితమే చనిపోయాడు. ఆయన పేరు మీద అతని మనవడు అక్కడి దేవాలయాల్లో ధూప,దీప నైవేద్యాలు ఏమీ చేయకుండానే వాటా పుచ్చుకుంటున్నాడు. ఈ విషయాలన్నింటినీ మా నియోజక వర్గములోని పొందూరు గ్రామ ప్రజలు దేవాదాయ కమీషనర్ దృష్టికి తీసుకొని వెళితే ఆయన దర్యాప్తు చేయమని చెప్పి అసిస్టెంట్ కమీషనర్, డిప్యూటీ కమీషనర్‌లను ఆదేశించారు.

MR. SPEAKER : Yes, Minister garu,

శ్రీ దారా సాంబయ్య : అధ్యక్షా, పూర్తి కాలేదు, Kindly permit me to complete my version.

మిస్టర్ స్పీకర్ : ఇది జీరో అవర్, తొందరగా పూర్తి చేయండి.

శ్రీ డి. సాంబయ్య : అధ్యక్షా, మా వాళ్లు ఇచ్చినటువంటి పిటీషన్ మీద దర్యాప్తు చేయిస్తే ఇందులో వున్న ముగ్గురు పూజారులు కూడా అక్కడ లేరు. అందులో ఒక పూజారి అరవై రెండు సంవత్సరముల వ్యక్తి. ఆయన యాభై రెండు సంవత్సరములకు రిటైర్ కావలసి వుండగా, ఇంకా పూజారిగానే కొనసాగుతున్నాడు. ఇంకొక వ్యక్తి ఉద్యోగం చేసుకుంటున్నాడు. కాబట్టి కమీషనర్ గారి దర్యాప్తులో ఇదంతా అక్రమంగా అనుభవిస్తున్నారని తెలిసి, దాని మీద వేలం వేయమని చెప్పి కమీషనర్ గారు ఉత్తర్వులు ఇచ్చారు. అయితే ఇందులో ఒక పూజారి హైకోర్టుకు వెళ్లి డైరెక్షన్ తెచ్చాడు. అది ఆక్షన్. ఈ రోజున హైకోర్టు ఆక్షన్ వేయమంది గాని ఫైనలైజ్ చేయవద్దంది. కాని అసలు ఆక్షన్ వేయవద్దని కమీషనర్ గారి ఆఫీసు నుండి ఉత్తర్వులు వెళ్లాయి. ఆక్షన్ వేయమని హైకోర్టు చెప్పింది కాబట్టి గౌరవ మంత్రివర్యులు ఆ భూమిని ఈ రోజు ఆక్షన్ వేసి, ఫైనలైజ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ యం. సత్యనారాయణ రావు : అధ్యక్షా, వారు చెప్పింది ఏదైతే వుందో, దాని పైన తప్పకుండా ఎంక్వయిరీ చేయించి, సీరియస్ యాక్షన్ తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ : స్పెషల్ మెన్షన్ మోహనరావు గారు.

శ్రీ కె. మోహన్‌రావు (పాతపట్నం) : అధ్యక్షా, తమరు నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు, మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు సభలో వున్నారు. నేను ప్రస్తావించబోయే అంశం వంశధార నదిపై, హీర మండలము రిజర్వాయర్ ఫేజ్-2కి సంబంధించినది. దీనికి సంబంధించి చాలా చరిత్ర వుంది. గతంలో, 1962లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ సంజీవయ్య గారు న్యారేడ్ బ్యారేజ్‌ని నిర్మించాలనే ఉద్దేశ్యముతో న్యారేడ్ గ్రామం వద్ద ఫౌండేషన్ స్టోన్ వేశారు. ఈ నది ఇటు ఒరిస్సా, అటు ఆంధ్ర రెండు రాష్ట్రములలో నుండి ప్రవహిస్తుంది. అందుచేత ఈ రెండు రాష్ట్రాలలో అంగీకరించితే తప్ప ఇక్కడ రిజర్వాయర్ నిర్మించడం వీలు కాదని ఆనాటి నుండి ఈనాటి వరకూ చాలా సందర్భాలలో మన రాష్ట్ర ప్రభుత్వాలు, ఆ రాష్ట్ర ప్రభుత్వముతో డిస్కస్ చేయడం జరిగింది. అదే విధంగా ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం వుంది, ఒరిస్సాలో కాంగ్రెస్ ప్రభుత్వం వుంది, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వుంది. కాబట్టి ఆ విషయాన్ని ప్రస్తావన చేయడం జరగాలి. దానికి ఒరిస్సా ప్రభుత్వం అంగీకారం అవసరం. సుమారు నలభై సంవత్సరముల క్రితం బ్యారేజ్ నిర్మాణం ఆగిపోయింది. ఈ మధ్య ఫేజ్-2కి టెండర్లు కూడా పిలిచినట్లు, 225 కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచినట్లు చూశాము. టెండర్స్ కూడా కన్‌ఫర్మ్ అయినట్లు మేము పేపర్స్‌లో చదివాము.

ఉ. 11.20

అధ్యక్షా, ఒక విషయం మీకు చెబుతున్నాను. మనకు ఫస్ట్ ఫేజ్‌కే నీళ్లు రావడం కష్టంగా ఉంది. ఒక వేళ సెకెండ్ ఫేజ్ నిర్మాణం చేపట్టినప్పుడు ఒరిస్సా అనుమతి తీసుకోనట్లయితే ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగదు. ఒరిస్సా ప్రభుత్వం ఇద్దరి మంత్రుల్ని మన రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు పంపించింది. అప్పుడు కూడా వాళ్లు వ్యతిరేకించారు. ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షులు కాట్రగడ్డ దగ్గర ఓపెన్ హెడ్ ఛానెల్‌ని వచ్చి చూసారు. దీని వల్ల 500 గ్రామాలు మునిగిపోతాయని, దీనికి మేము కూడా వ్యతిరేకమని వారు చెప్పడం జరిగింది. ప్రస్తుత ముఖ్యమంత్రి కూడా నిర్ద్వంద్వంగా

చెప్పారు. అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళ్లి ప్రాజెక్టులు ఆపడానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. గతంలో కూడా స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, జె.బి. పట్నాయక్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చర్చలు జరిగాయి, సంతకాలు జరిగాయి, అయితే ఒరిస్సా ప్రజల తాలూకు గుణుపూరు, కాశీ నగర్ ప్రజల కోరిక మేరకు వాళ్లు అంగీకరించలేదు. ఆ తరువాత చంద్రబాబు నాయుడు గారి హయాంలో కూడా గౌరవ పార్లమెంట్ సభ్యులు ఎర్రంనాయుడు గారు కూడా ఒరిస్సా వెళ్లి వారితో సంప్రదింపులు జరిపారు. అప్పుడు కూడా వాళ్లు ఒప్పుకోలేదు. ఎక్కడైతే కాట్రగడ్డ దగ్గర రిజర్వాయర్ ఓపెన్ హెడ్ ఛానెల్ నిర్మించాలని అనుకున్నామో దాని మీద ఒరిస్సా ప్రాంతం ఉంది. గుణుపూరు దగ్గర రిజర్వాయర్ కడితే మనకు సెకెండ్ ఫేజ్‌కే కాదు, ఫస్ట్ ఫేజ్‌కే నీరు వచ్చే పరిస్థితి లేదు. అందుచేత ప్రభుత్వం చాలా లోతుగా పరిశీలించి ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి వాళ్ల అనుమతితో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే బాగుంటుందని మంత్రి గారికి చెబుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ ప్రత్యేక ప్రస్తావనను చాలా వివరాలతో గౌరవసభ్యులు చెప్పారు. ప్రభుత్వం ఖచ్చితంగా అన్ని వివరాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తరువాత ఈ ప్రస్తావనను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటుంది.

శ్రీ వి. శ్రీనివాసులు రెడ్డి (కంభం): అధ్యక్షా, నేను అడిగే ప్రశ్న పనికి ఆహారానికి సంబంధించినది. మహబూబ్‌నగర్ జిల్లాలో డా.ఎన్. జనార్థన రెడ్డి గారి ఆధ్వర్యంలో లారీల లారీల బియ్యం అమ్ముక్కున్నట్లుగా గతంలో పత్రికలలో వచ్చాయి. దీని మీద ఈ ప్రభుత్వం వచ్చి పది నెలలైనా ఎటువంటి చర్య తీసుకోలేదు. తప్పకుండా దీని మీద ఎంక్వయిరీ చేయించి, వివరాలను మాకు తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: అధ్యక్షా, ఆ రకంగా కాకుండా స్పెసిఫిక్‌గా ఏదైనా ఇస్తే విచారణ చేసి వెంటనే చర్యలు తీసుకోడానికి అవకాశం ఉంటుంది.

## అర్జీ సమర్పణ

శ్రీ జి. దేముడు: అధ్యక్షా, ఇది కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో జరిగిన అవినీతి గురించి. దీనిపై దర్యాప్తు జరిపించి బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చెయ్యవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

## ప్రభుత్వ బిల్లు

## 2005, ఆంధ్రప్రదేశ్ వీడియో క్యాసెట్ రికార్డర్ల ద్వారా టెలివిజన్లలో చలన చిత్రాల ప్రదర్శన (క్రమబద్ధీకరణ)(సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

Dr. J. GITA REDDY (ON BEHALF OF CHIEF MINISTER) : Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Exhibition of Films on Television Screen through Video Cassette Recorders (Regulation) (Amendment) Bill, 2005."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Exhibition of Films on Television Screen through Video Cassette Recorders (Regulation) (Amendment) Bill, 2005."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **XXXIX** | **(39)** | – | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన నెం. **XL** | **(40)** | – | ప్రభుత్వరంగ సంస్థలు |
| అభ్యర్థన నెం. **XXXVII** | **(37)** | – | పర్యాటన, కళలు, సంస్కృతి |
| అభ్యర్థన నెం. **XXXVI** | **(36)** | – | పరిశ్రమలు, వాణిజ్యం |
| అభ్యర్థన నెం. **XXVI** | **(26)** | – | మతసంబంధ ధర్మాదాయ నిర్వహణ |
| అభ్యర్థన నెం. **XXIX** | **(29)** | – | అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం |
| అభ్యర్థన నెం. **XX** | **(20)** | – | కార్మిక, ఉపాధి కల్పన |

(ప్రతిపాదించబడినవి)

SRI PONNALLA LAKSHMAIAH (ON BEHALF OF CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 82,30,46,000/- under Demand No. XXXIX (39) - Information Technology and Communications."

SRI J.C. DIWAKARA REDDY(ON BEHALF OF CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 26,04,08,000/- under Demand No. XL (40) - Public Enterprises."

Dr. J. GITA REDDY: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 95.98,11,000/- under Demand No. XXXVII (37) - Tourism, Art and Culture."

SRI B. SATYANARAYANA: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 380,73,08,000/- under Demand No. XXXVI (36) - Industries and Commerce."

SRI M. SATYANARAYANA RAO: Sir, I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs. 19,44,86,000/- under Demand No. XXVI (26) - Administration of Religious Endowments."

SRI S. VIJAYARAMA RAJU: Sir, I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs. 419,61,85,000/- under Demand No. XXIX (29) - Forest, Science, Technology and Environment."

SRI G. VINOD: Sir, I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs. 132,54,79,000/- under Demand No. XX (20) - Labour and Employment."

MR. SPEAKER: Demands moved. Cut-Motions from Sl. No. 1203 to 1250 are deemed to have been moved.

The House is adjourned for ten minutes for Tea.

(The House then adjourned at 11.28 A.M for Tea break.)

## THE HOUSE REASSEMBLED AT 11.45AM

## {HON'BLE SPEAKER IN THE CHAIR}

### సభా కార్యక్రమము

SRI Y. RAMAKRISHNUDU: Speaker sir, small submission.

MR. SPEAKER: You have too many doubts.

శ్రీ వై. రామకృష్ణుడు:- ఈ హౌస్‌లో ఒకరిని ఒకరు నిందించుకోవడం అన్నటువంటిది రూల్స్‌లో నోటీసు ఇచ్చి నిందించుకునే సంప్రదాయం ఉంది. కానీ ఎవరికి వారు నిందించుకునే సంప్రదాయం కొత్తగా లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరు గారు ప్రవేశ పెట్టారు. అధ్యక్షా, ఇందాక వాకౌట్ తరువాత మాట్లాడుతూ లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరు గారు ఒక అన్ పార్లమెంటరీ వర్డ్ మాట్లాడారు. చాలా ఇన్‌డీసెంట్ వర్డ్, అన్‌డిగ్నిఫైడ్ వర్డ్. వారి గురించి వారు మాట్లాడుకున్నప్పటికీ కూడా హౌస్‌లో మాట్లాడడం సభా సంప్రదాయం కాదు. సంస్కృతి కాదు. ఆ మాటను నేను పలకలేని పరిస్థితిలో ఉన్నాను. వారు విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది. ఆ మాట మీకు పంపుతున్నాను. ఆ వర్డ్‌ను తమరు లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరు గారికి పంపండి. ఎందుకంటే నేను డైరెక్టుగా పంపకూడదు. వారిని దానిని చూసి విత్‌డ్రా చేసుకోమనండి.

శ్రీ కె. రోశయ్య:- స్పీకర్ గారి అనుమతితో మీరు పంపండి. ఫర్వాలేదు. అటువంటిది ఏమైనా ఉండే తప్పకుండా నేను చూసి సభకు గౌరవప్రదం కాదు, హుందాతనం కాదు అనుకుంటే విత్‌డ్రా చేసుకోవడానికి నాకు ఏమీ భేషజం అడ్డురాదు.

శ్రీ వై. రామకృష్ణుడు:- ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. వారు చెబితే బాగుంటుంది. It looks very awkward and it already went to the public.

MR. SPEAKER: The Minister has expressed his willingness to withdraw it.

శ్రీ వై. రామకృష్ణుడు:- తమరు చూశారు కదా అధ్యక్షా, అది వారిని చూసిన తరువాత చెప్పమనండి. అది నా నోటి వెంట పలకలేని మాట.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇది సందర్భాన్ని బట్టి వాడి ఉండవచ్చు. ఎవరికైనా బాధ కలిగి ఉంటే గౌరవం ప్రదం కాదని ఏ ఒక్కరు భావించినా – ఇప్పుడు రామకృష్ణుడు గారు భావిస్తున్నారు. నేను విత్‌డ్రా చేసుకోవడానికి నాకేమీ అభ్యంతరం లేదు. At the same time వారు చేసిన విజ్ఞప్తి అవతలి నుంచి వచ్చే మాటలు కానీ, వారి బిహేవియర్ కానీ మీ పక్కన కానీ, మీ వెనుక కూర్చున్న వారు కానీ సభలో హుందాగా ఉండేట్లుగా చూడమని నేను మిమ్ములను ప్రార్థిస్తున్నాను. ఇంతముందు లోపల 'ఏయ్'

'ఏయ్' అంటే గౌరవప్రదంగా ఉందా? మీ పార్టీకి ప్రతిష్ట పెరుగుతుందా? సభకు ప్రతిష్ట పెరుగుతుందా? ఎవరిని ఉద్దేశించి అన్నట్లు? దయచేసి అది కూడా నోటీసులోకి తీసుకోమని కోరుతున్నాను. మమ్ములను గైడ్ చేయండి. మీ పార్టీ వారికీ చెప్పండి. అలాంటి అన్‌పార్లమెంటరీ వర్డ్స్ కాదు, అసలు వారి బిహేవియర్ కూడా. మా వారు ఇలా తప్పు మాట్లాడారు అని మీరు హుందాగా చెబితే మీ గౌరవం కూడా పెరుగుతుంది. మీరు ఈ మాట అన్నారు. నేను విత్‌డ్రా చేసుకోవడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. అలాగే మీ వైపు నుంచీ కూడా అలాంటి స్పందన ఉండాలి.

శ్రీ వై. రామకృష్ణుడు:- సర్. రోశయ్య గారికి ఆరోగ్యం ఎలా ఉన్నదో తెలియదు కానీ ఆయనను ఆయన అనుకున్నారు. ఆయన అలా అనుకున్నా మేము బాధ పడడం లేదు. కానీ సభ సంప్రదాయం ప్రకారం ఆయనను ఆయన తిట్టుకోకూడదు. This is not permitted in the House. ఆయనను ఆయన తిట్టుకోవడం ఏమిటి?

MR. SPEAKER: The Minister has responded. Normally in the fit of emotion .......

శ్రీ కె. రోశయ్య:- నన్ను నేను అనుకోవడం వారికి బాధ కలగడం వారికి నా పట్ల ఉన్న ఉదారతకు, గౌరవానికి వారికి ధన్యవాదాలు. నన్ను నేను అనుకోవడం ఉచితం కాదు. మిమ్ములను అనడం అంతకంటే కూడా ఉచితం కాదు. కానీ సభను ఉద్దేశించి ఆ రకమైన అనాగరికమైన భాషలో మాట్లాడడం గౌరవప్రదమా? దీనికి దయచేసి ఒకసారి జవాబు చెప్పమనండి.

శ్రీ వై. రామకృష్ణుడు:- నేను రెయిజ్ చేసింది ఏమిటి? అన్‌పార్లమెంటరీ వర్డ్ గురించి. ఒకవేళ దానిని గురించి డిస్కషన్ పెడదాము అంటే పెట్టండి. రోశయ్య గారు విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం ఉంది.

MR. SPEAKER: It is not like that. He has withdrawn it. And after withdrawing his words, the Minister has made an appeal, which is very valid. Normally, in the fit of emotion, the Hon'ble Members at times err in their language. So an opportunity is given to rectify it and set it right. We should respond more magnanimously and that is my request.

SRI Y. RAMAKRISHNUDU: I do agree. మనం ప్రొవొకేటివ్‌గా మాట్లాడడంలో వేరే విధంగా వెళతాము. ఒకరిని ఒకరు తిట్టుకోవడం కాదు మనల్ని మనం తిట్టుకునే పరిస్థితికి వెళతాము. ఇలాటివి భవిష్యత్తులో రాకుండా రోశయ్య గారు చూడాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- ఎంతసేపు చెప్పినా నన్ను గురించి, నేను మాట్లాడినది బాధ కలిగించింది అని చెబుతున్నారు తప్ప సభాపతిని, సభను ఉద్దేశించి అనాగరికంగా మాట్లాడుతున్న వారి గురించి ఒక్క మాట కూడా ఇది బాగోలేదు అనే మాట అనకూడదు అనే మాట అనరా మీరు.

MR. SPEAKER: We leave it here now.

### ప్రకటన

**1.** **2004,** ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు

**2.** **2005,** ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ ( రెండవ సవరణ) బిల్లు

**3.** **2005,** ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ ( మూడవ సవరణ) బిల్లు

**4.** **2005,** ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల ( సవరణ) బిల్లు

MR. SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting tomorrow, i.e., 22nd March, 2005. The amendments to the Bills will be received upto 5.00 p.m., today.

1) The Andhra Pradesh Excise (Amendment) Bill, 2004
(L.A. Bill No.15 of 2004)

2) The Andhra Pradesh Excise (Second Amendment) Bill, 2005
(L.A. Bill No.4 of 2005)

3) The Andhra Pradesh Excise (Third Amendment) Bill, 2005
(L.A. Bill No.5 of 2005)

4) The Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 2005
(L.A. Bill No.3 of 2005)

ఉ. 11.50

## 304 నియమం క్రింద ప్రస్తావించబడిన అంశము

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలోని సౌకర్యాలగురించి

( శ్రీ సి. నర్సిరెడ్డి అధ్యక్ష స్థానంలో వున్నారు )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమకు ధన్యవాదాలు. ఇది చాలా ప్రాముఖ్యత గల విషయం . ప్రజల ప్రాణాలకు సంబంధించింది కనుక 10 నిముషాలు ఎక్కువ మాట్లాడినా నన్ను అనుమతించవలసిందిగా కోరుతున్నాను. నేను సూచనలు ,సలహాలు మాత్రమే యిస్తాను. ఇబ్బందులను తెలియజేస్తాను. మంత్రిగారు యిచ్చిన సమాధానం నూటికి నూరు పాళ్లు సంతృప్తికరంగా వుంది. ఇది కాగితాల మీదనే వుంటుంది. గతంలో వున్న పెద్దలు యిటువంటి సమాధానాలు చాలా యిచ్చారు. ' మాటలు మాత్రం కోటలు దాటుతాయి, కాళ్లు మాత్రం కడప దాటవు ' అన్నట్లుగా కాగితాల మీద వుండడం తప్ప అమలు కావడం లేదు. హాస్పిటల్స్‌లో ఏవీ సవ్యంగా జరగడం లేదు. తమ ద్వారా మనవి చేసేది ఏమంటే యిప్పుడున్న పరిస్థితుల్లో వైద్యం కూడా వ్యాపారంగా మారిపోయింది. రోగి వినియోగదారునిగా మారిపోయాడు. హిపోక్రాటిక్ ఓత్ ఎక్కడికి పోయిందో దుర్భిణీ వేసినా, భూతద్దం వేసి వెదికినా దొరకకుండా పోయింది. నేను ఎందుకు అంటున్నానంటే కార్పొరేట్ వైద్యం రంగంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ వైద్యం కోసం ఎవరు రిఫర్ చేస్తే వారికి 30, 40,50 శాతం వరకు అందే విధంగా మార్కెటింగ్ విధానం వచ్చింది. పేదవానికి వైద్యం ఎండమావిగా మారిపోయింది. వారు ప్రాణాలు విడుస్తున్నారు. ఆర్థికంగా కుంగిపోతున్నారు. మంత్రిగారు చెప్పిన లెక్కల ప్రకారం 1570 పిహెచ్‌సిలు వున్నాయి. 1490 పిహెచ్‌సిలు వున్నట్లుగా నా దగ్గర సమాచారం వుంది. నా దగ్గర సమాచారం కరెక్ట్ కాకపోతే రెక్టిఫై చేసుకుంటాను. గిరిజన ప్రాంతాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మొబైల్ ఆరోగ్య కేంద్రాలు యివన్నీ అట్టడుగు ప్రజలకు సేవలు అందిస్తున్న కేంద్రాలు. రోశయ్యగారు ఈ శాఖకు యిన్‌ఛార్జ్‌గా వుండి ఫైనాన్స్ చేస్తున్నారు కనుక తమ ద్వారా ఒక్క మాట చెప్పదలచుకున్నాను. అది ఏమంటే భారత ఆరోగ్య సంస్థ వారు విధించిన కొన్ని నిబంధనల

మేరకు ప్రతి లక్ష జనాభాకు 2.7 హాస్పిటల్స్ – సగానికంటే ఎక్కువ వుంటే పూర్ణాంకానికి సవరించాలి – అంటే 3 హాస్పిటల్స్ వుండాలి. లక్ష జనాభాకు 10.7 అంటే 11 మంది డాక్టర్స్ వుండాలి. అంటే మొత్తం మీద మన ఆంధ్ర దేశంలో 85 వేలమంది డాక్టర్లు వుండాలి. నా దగ్గరున్న సమాచారం మేరకు 32 వేలమంది డాక్టర్స్ వున్నారు. వారి సమాచారం కొద్దిగా తేడాగా వుంది. నేను ఆ వివరాలలోకి పోను. మహరాష్ట్రలో 84,196 మంది, కర్నాటకలో 63,560 మంది డాక్టర్లు వున్నారు. మన దగ్గర డాక్టర్ల సంఖ్య అతి తక్కువగా వుంది. గత పాలకులకు కార్పొరేట్ అని చెప్పుకోవడం గొప్పగా వుంటుంది. స్టేట్‌మెంట్‌ను బట్టి చూస్తే మీ కాన్‌సెప్ట్‌లో తేడా వున్నట్లుగా కనబడుతోంది. పిహెచ్‌సిలలో చాలా పోస్టులు ఖాళీగా వుంటున్నాయి. సుమారు 900 పోస్టులు ఖాళీగా వున్నాయి. పిహెచ్‌సిలు చేసే పని మీకు బాగా తెలుసు. జనాభాను అరికట్టడం కోసం కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ చేయవలసిన ప్రధాన బాధ్యత పిహెచ్‌సిలకు వుంది. అంతే కాకుండా యస్‌సి, యస్‌టి, బలహీన వర్గాలకు , బడుగు వర్గాలకు గ్రామస్థాయిలో ప్రాథమిక వైద్యం చేయవలసి వున్నది. ఆ లక్ష్యం ఎక్కడికి పోతోంది? సిబ్బంది కొరత, డాక్టర్స్ లేకపోవడం వల్ల ఆ లక్ష్యం నెరవేరడం లేదు. వున్న సిబ్బంది కూడా మరొక రకంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పిహెచ్‌సిలకు సంబంధించి ఉపకేంద్రాలు, హెల్త్ వర్కర్స్ చాలామంది వున్నారు. ఇవికూడా దీని క్రిందికే వస్తున్నాయి. వీటిని సరిచేయాలంటే డాక్టర్స్ వుండడం లేదు. డాక్టర్లు లేకపోతే అడిగేవారు, మాట్లాడేవారే వుండడం లేదు. పోస్టులను ఖచ్చితంగా నింపవలసిన అవసరం వుంది. లేనట్లయితే కుటుంబ నియంత్రణ కొరకు కేటాయించిన డబ్బు అటు, యిటు పోతోంది. ' సుఖీభవ ' క్రింద గవర్నమెంట్ ఆఫ్ యిండియా యిచ్చే డబ్బు ప్రాపర్‌గా ప్రజలకు పోవడం లేదు. పిహెచ్‌సి స్థాయిలో దుర్వినియోగం జరుగుతోంది. దుర్వినియోగం గురించి మేము పలుమార్లు చెప్పాము. కేతేపల్లిలో పనిచేసిన డాక్టర్ నథాయెల్ గొప్ప వాడు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ చాలా చేశారు. కానీ డబ్బు లెక్క మాత్రం యింకా తేలలేదు. కానీ ఆయన మరలా అక్కడే చేరాడు. మరొక డాక్టర్ పేరుకు మాత్రం దాశ్యానాయక్. నల్గొండ పక్కన పిహెచ్‌సిలో వుంటాడు. అక్కర లేని ఆపరేషన్స్ చేస్తాడు. అక్రమ వైద్యం చేస్తాడు. అదృష్ట జాతకుడు, ఇటువంటి కార్యక్రమాల్లో ముందుంటాడు. లైసెన్స్డ్ కిల్లర్. ఆయన గురించి యింత పెద్ద కట్ట తెచ్చి యిచ్చాను. ముఖ్యమంత్రిగారి దగ్గరకు, ప్రిన్సిపల్ సెక్రటరీ గారి దగ్గరకు పోయింది. అక్కడ, యిక్కడ తిరిగి వచ్చిన తరువాత వెళ్లగొట్టిన చోటనే పోస్టింగ్ యిచ్చారు. మొత్తం మీద ప్రాథమిక స్థాయిలో వైద్యం అనేది ఎండమావిగా మారిపోయింది. నేను తమ ద్వారా ఈ ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. వైద్యానికి సంబంధించి నిర్లక్ష్యం లేకుండా వుండండి. సరిగా మానిటర్ చేయండి. రు. 6000 , మూడు నెలలకు ఒక్కొక్క పిహెచ్‌సికి యిస్తున్నారు. రు. 18000తో సంవత్సరం పొడుగునా మందులు యివ్వవలసి వుంటుంది. ' అరచేతిలో బెల్లం పెట్టి మోచేతితో నాకించే విధానం ' రోశయ్య గారికి బాగా తెలుసు. ఒక వైపు డబ్బు లేకపోగా మరొక వైపు ఈ విధానం . పిహెచ్‌సిలలో వైద్యం తగు విధంగా వుండడం కోసం నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మెడిసిన్ అయిపోయిన తరువాత గిరిజన,ఏజన్సీ ప్రాంతాలకు ఖచ్చితంగా మెడికల్ గ్రాడ్యుయేట్ వెళ్లాలి. అందుకోసం నిబంధన పెట్టండి. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో ఈ నిబంధన వుంది. ఆ రకంగా వెళ్లే వారికి కొన్ని ఫెసిలిటీస్ కల్పించాలి. పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో యిటువంటి వారికి వెయిటేజ్ మార్కులు యివ్వండి. ఇతరత్రా సౌకర్యాల విషయంలో వారికి ఫెసిలిటీ కల్పించండి. దీన్ని గ్రేడింగ్ చేసి ర్యాంకింగ్ మార్క్స్ యివ్వండి. అందులో మీకు యిబ్బంది వుందా? ఇందువల్ల మనం వైద్యానికి సంబంధించి సెంట్ పర్సెంట్ ఎఛీవ్ కావడానికి అవకాశం వుంది. ప్రైమరీ హెల్త్ సెంటర్స్ విషయం తమకు తెలుసు. అక్కడ ఎవరి నియంత్రణ వుండదు. డియంహెచ్‌వోకు జిల్లాలో బోలెడు యాపగేషన్స్. యంఆర్‌వో, యండివోలను ఒక కమిటీగా వేసి, టాస్క్ ఫోర్స్‌గా వుంచి వీరి పనితీరును ఎప్పటికప్పుడు చెక్ చేయాలి. వీరికి తగు విధంగా జవాబుదారీతనంతోబాటు టాస్క్ ఫోర్స్‌గా కూడా వ్యవహరించాలి. వారు వీరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే వీలు కూడా వుండాలి. దీని కోసం ప్రభుత్వం యిబ్బందిపడవలసిన అవసరం లేదు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను ఫలవంతంగా చేయడం కోసం వీటన్నింటిని గమనించవలసిందిగా కోరుతున్నాను. ఏరియా హాస్పిటల్స్, జిల్లా హాస్పిటల్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీస వసతులు లేవు. పేద, బలహీన, బడుగు వర్గాల వారు అక్కడికి వైద్యం కోసం పోతారు. మా దగ్గర చెబుతూ వుంటారు 'బరువు వుందని తుంట క్రింద పడేసి మొద్దు ఎత్తుకున్నాడట. ' ఏరియా హాస్పిటల్, జిల్లా హాస్పిటల్స్‌లో వైద్యం అలా వుంది. ఇక్కడ కూడా 228 హాస్పిటల్స్ వుంటే 2280 మంది డాక్టర్స్‌కు గాను 800 ఖాళీలు వున్నాయి.

మ.12.00

ఈ 800 ఖాళీలు పెట్టేసి, మనం వైద్యం ఎక్కడ అందిస్తాము? దీనితోపాటు, డిసిహెచ్. అని ఒక పెద్దాయన ఉంటాడు. ఏరియా హాస్పిటల్స్‌కు అయితే రాజులు వాళ్లే. ఈ డిసిహెచ్.ను జిల్లా మొత్తం తిరగమంటే ఎక్కడ తిరుగుతాడు? ఈ ఏరియా హాస్పిటల్స్‌కు సంబంధించి ప్రపంచ బ్యాంక్ నిధులతో బ్రహ్మాండమైన భవనాలు కట్టారు. చివరకు భవనాలే మిగిలాయి. గుడి మాత్రం కట్టాము, గుడి లోపల దేవుడు లేడు. అంటే అంత ఇబ్బందికరమైన పరిస్థితులను తయారుచేసి పెట్టేసి, అంటే మీరు అంత వంచించే పరిస్థితికి తీసుకుని వచ్చారు. దేవుడు లేకుండా ఎట్లయితే వంచిస్తామో, అట్లా మీరు హాస్పిటల్ బిల్డింగ్ కట్టేసి, కొద్దోగొప్పో డాక్టర్లు ఉన్నా, వాళ్లను పనిచేయకుండా పెట్టడం జరిగింది. దానికి చెకప్ లేదు. చెకప్ చేయడానికి డబ్బులేమి పడవు. ఒక ఆర్‌డిఓ నాయకత్వంలో ఒక టాస్క్‌ఫోర్స్ పెట్టండి ఏరియా హాస్పిటల్‌కు సంబంధించి. ప్రతి రెండు మాసాలకు ఒకసారి పిహెచ్‌సిలను, ఏరియా హాస్పిటల్స్‌ను, జిలా హాస్పిటల్స్‌ను రెవ్యూ చేసి, జిల్లా కలెక్టరు ద్వారా హెల్త్ సెక్రటరీకి రిపోర్టు పంపించమని చెప్పండి. కొంతైనా పని మెరగవుతుంది. అది జరగకుండా ఉంటే మాత్రం ప్రయోజనం కాదు. ఏ రకంగా చూసిన ఇది ఎలా ఉందంటే జాలి లేని బొంగరం మాదిరిగా, దారం తెంచేస్తే గాలి పటం దొరుకుతుందా? ఆ పరిస్థితి ఉంది. దానిని మీరు గమనించండి. ఇటువైపు నుండి అయినా సరే మీరు ఈ ఏరియా హాస్పిటల్స్‌కు సంబంధించి ఒక ఆలోచన చేయవలసిన బాధ్యత ఉంది.

జిల్లా హాస్పిటల్స్‌కు సంబంధించి అదే పరిస్థితి. నిర్లక్ష్యం సార్. ఫోర్త్ క్లాస్ స్టాఫ్ కాని, నర్సింగ్ స్టాఫ్ కాని, అసలు వారు ఎక్కడకు ఎందుకు వస్తున్నారు వారికే తెలియనే తెలియదు, పోయిన వారు ఎందుకు పోతున్నారో తెలియదు. వారికి నెలనాడు జీతం వస్తే చాలన్నట్లుగా ఉన్నారు. వారిని నియంత్రించేది ఎట్లా? వారి మీద క్రమశిక్షణ చర్య తీసుకునేదెవరు? ఖాళీ పోస్టులను నింపే ఆలోచన కూడా లేదు. జిల్లా హాస్పిటల్స్ చూసే బాధ్యతలను జిల్లా కలెక్టరుకు ఇవ్వవద్దు. జిల్లా హాస్పిటల్స్‌కు సంబంధించి పెద్దలు రోశయ్యగారికి తమరి ద్వారా తెలియచేసేదేమిటంటే, ఇప్పటికే కలెక్టర్లకు మోయలేనంత భారం ఉంది జిల్లా అడ్మినిస్ట్రేషన్ మీద. కాబట్టి మీరు ప్రతి జిల్లాకు జాయింట్ కలెక్టరుకు బాధ్యతలు ఇవ్వండి. డి.సి.హెచ్.లతో అడగండి. మిగిలిన స్టాఫ్‌ను పెట్టండి. జిల్లా హాస్పిటల్, ఏరియా హాస్పిటల్‌ను రెవ్యూ చేయమనండి. ఏమవుతున్నది, ఎన్ని మందులు వస్తున్నాయి, వారు కోరిన మందులు ఏమైనా వచ్చాయా లేదా, not available అనే దాని మీద ఏమన్నారు, వైద్యానికి సంబంధించి ఏమన్నారు అని చెప్పి తెలుసుకోండి. సార్, దీనికి ఎం.ఎల్.ఏ. ఛైర్మన్. ఎం.ఎల్.ఏ. వట్టి ఛైర్మన్, దీంట్లో ఏమీ ఉండదు. ఏమి లేకుండా ఛైర్మన్ ఏమి? నేను అంటున్నాను ఒక టాస్క్ ఫోర్స్‌ను వేసి వారి మీద యాక్షన్ తీసుకోవాలి. సౌకర్యాలు కల్గించాలి. అటువంటి పనులు జరిగేలా చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేయండి. అప్పుడే అన్ని రకాల ఉపయోగం జరుగుతుంది. ఈ విషయాలన్నింటిని ప్రతి రెండు, మూడు నెలలకు ఒక సారి హెల్త్ సెక్రటరీని రెవ్యూ చేయమనండి. సంవత్సరానికి ఆరు సార్లు చేయలేడా? చేయకపోతే ఎందుకుసార్ ఆ డిపార్టుమెంట్? పై నుండి కింది వరకు ఉన్నా ఏమి, లేకున్నా ఏమి? మీరు ఇటు వైపు నుండి ఆలోచిస్తే, కొంత ప్రాధాన్యత ఉంటుంది. జిల్లా ఆసుపత్రులకు పోతే, మందులు ఉండవు. హైదరాబాద్ నుండి మొదలుపెడితే పల్లెటూరు దాకా కొన్ని మందులే మాత్రమే ఉంటాయి తప్ప అన్నీ ఉండవు. డిస్పోజిబుల్స్ కాస్ట్ ఆరు కోట్ల రూ.లు కాని వాటికి కావలసిన ప్రైమరీ బ్యాండేజ్, కాటన్ కొనుగోలు చేయడానికి పైసలుండవు. మీరు వీటిని ఎప్పటికప్పుడు పరిశీలన చేయకపోవడం వల్ల, ఎప్పటికప్పుడు చెకప్ చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది.

ఇంకొకటి సార్, అసలు ప్రభుత్వ హాస్పిటల్స్ అంటే ఒక అలెర్జీ కలిగే విధంగా తయారుచేశారు. దీనికి కారణం ఎవరు? డాక్టర్లు కాదు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వోద్యోగులు. ఎందుకంటె సార్, వీళ్లకు ఏ నొప్పి వచ్చినా, ఏ జబ్బు చేసినా కార్పోరేట్ హాస్పిటల్స్ కావాలి. లేకపోతే ఆ స్థాయి ఉండే నిమ్స్ హాస్పిటల్ కావాలి. ఏరియా హాస్పిటల్స్‌కు, జిల్లా ఆసుపత్రులకు వెళ్లరు. ప్రజలకు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రజలను ఏలే ప్రభువులకు మాత్రం కార్పోరేట్ హాస్పిటల్స్ కావాలి. ఇదెక్కడి

కిరాతకము? అందుచేత పరిస్థితులు ఈ విధంగా మారాయి. ఈ మార్పుకి కారణం మరేవెరో కాదు, మనం ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుంటే, అధికారి ఒళ్లు దగ్గర పెట్టుకుని ఉంటాడు, డాక్టరు పనిచేస్తాడు, మనకూ అందులో ఉన్న సాధకబాధకాలు అర్థమవుతాయి. అసలు మేము ప్రజల కోసమే ఉన్నామని ఇందిర రాజ్యం అని, శ్రేయో రాజ్యం అని ఏవేవో అంటున్నారు కదా, వీటి గురించి మీరేమైనా ఆలోచన చేసారా? చేయవలసిందిగా కోరుతున్నాను.

సార్, ఇకపోతే, హాస్పిటల్స్ అఫిలియేషన్‌తో రాష్ట్రంలో 35 బోధనా కళాశాలలు ఉన్నాయి. దీంట్లో సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు లేరు. వీరి ముచ్చట ఒకసారి వినండి. ఎంత బాధాకరంగా ఉంటుందో మనకు తెలుస్తుంది. మన తెలంగాణా వాళ్లకు, కోస్తాంధ్ర, రాయలసీమ పేద వాళ్లకు తెలుసు. మొత్తం 663 ప్రొఫెసర్లుకు 179 ఖాళీలు ఉన్నాయి. అట్లాగే అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఈరోజు 391 ఉండవలసి ఉంటే, 143 ఖాళీలు. వీటన్నింటిని చూసి Medical Council of India మీ చదువు బాగానే ఉంది, మీ చక్కదనం బాగానే ఉందని చెప్పి 250 మెడికల్ సీట్లు తగ్గించేసింది. ఇది లజ్జాకరం కదా పాలకులకు? వారు చేసి ఉండవచ్చు. అయితే ఇది continuous process. మనం ఏమి చేయాలనుకుంటున్నాము? ఎట్లా చేస్తారు? కాని ఇందులో ప్రధానమైన అంశం ఒకటి ఉంది. ఎందుకంటే 1987 తరువాత ఈ ఖాళీలు ఏర్పడటానికి కారణం ఏమిటి? 9 వేల మంది డాక్టర్లు అపాయింట్ అయినట్లుగా నా నోటీసులో ఉంది. 5500 మంది సెలవు మీద బయటకు వెళ్లిపోయారు. మిగిలిన వారు ఎంత మంది అంటే 3500 మంది. అంటే సార్, 1987 సంవత్సరంలో జారీ చేసిన జి.ఓ. నంబరు 374లో ఉన్న వివక్షత కారణం అని డాక్టర్స్ కమిటీ వేసి రిపోర్టు ఇచ్చారు మీకు. మీరు ఇప్పుడు ఏదో చేస్తే ఆ బదనాం మన నెత్తిన పడుతుందనే ఆలోచన ఉంటే ఉండొచ్చు. నేను ముఖ్యమంత్రిగారికి, రోశయ్యగారికి రెండు మూడు సార్లు కలిసి చెప్పాను. అధికార్లకు కూడా చాలాసార్లు చెప్పాను. మీరు స్ట్రిక్ట్‌గా ప్రయివేట్ ప్రాక్టీస్‌కు అలౌ చేయండి. మీరు 1987 సం. వాళ్లకు ఇచ్చారు, వీళ్లకు ఇవ్వలేదు, అందుకే వెళ్లిపోతున్నారు. ఉస్మానియా హాస్పిటల్‌కు పోతే, మొత్తం పది సూపర్ స్పెషాలిటీ విభాగాలుంటే, ఒక్కరు అంటే ఒక్కరు కూడా క్వాలిఫైడ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లేడు. ప్రొఫెసరు లేడు. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో తొమ్మిది ఉంటే ఒక్కరూ లేరు. వరంగల్ హాస్పిటల్‌లో పది విభాగాలుంటే, అందులో నిల్. కార్డియాలజీ, న్యూరాలజీ, ప్లాస్టిక్ సర్జరీ వంటి సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఒక్కరు కూడా లేరు. విశాఖకు సంబంధించి కింగ్ జార్జ్ ఆసుపత్రి చూస్తే, పాపం బ్రిటీష్‌వాడు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు వైద్యం అందించాలని చెప్పేసి అక్కడ హాస్పిటల్ పెట్టారు, అసిస్టెంట్ ప్రొఫెసరు, ప్రొఫెసరు పోస్టులు కలుపుకుని 53 మంది ఉండవలసింది, 23 మంది ఉన్నారు. గాంధీ హాస్పిటల్ పరిస్థితి అదే. గాంధీ హాస్పిటల్ మొత్తాన్ని అమ్మేసుకుంటే, వెంట పడి, వెంట పడితే భవనం మిగిలింది తప్ప, డాక్టర్లు లేరు. కాబట్టి గాంధీ హాస్పిటల్‌ను సూపర్ స్పెషాలిటీ స్థాయికి తీసుకొని రావడానికి ప్రయత్నం చేయండి. నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, ఇవన్నీ ఎట్లా భర్తీ కావాలంటే, మీరు వివక్షతో కూడిన జి.ఓ.ను సడలించండి. దానితోపాటు, ఎం.డి.లు. ఎం.డి. చేయగానే బయటకు వెళ్లిపోతాడు. ఒక సంవత్సరం ఖచ్చితంగా వర్క్ చేయాలని చెప్పండి. మినిమమ్ ఒక సంవత్సరం పెట్టండి. అంతకు ముందు రెండు, మూడు సంవత్సరాలు అని పెట్టేసరికి, పాపం జనార్దనరెడ్డిగారు ఎంతో ఆగమాగం చేసి వెంటపడితే, ఆయన మీద తిరగబడ్డారు. కాబట్టి కనీసం ఒక సంవత్సరం పెట్టండి. డిఎంఓలకు సంబంధించి ప్రతి సంవత్సరం మన రాష్ట్రం నుండి 20 మంది డి.ఎం.ఓ.లు తయారవుతున్నారు. వీళ్లను ముందు మనకు సర్వ్ చేయమనండి, లేకపోతే వాళ్ల పేరెంట్ ఇనిస్టిట్యూషన్‌కు సర్వ్ చేయమనండి, ఎక్కడి నుండి వస్తారో అక్కడ . ఇట్లా చేస్తే ప్రభుత్వానికి ఏదో చెడ్డపేరు వస్తుంది అనుకుంటే, మీరు ఆల్ పార్టీస్‌తో ఒక కమిటీని వేయండి. వేసి, ప్రజల వైద్యం కోసం చర్చించండి. దీని వల్ల మీపై అయిదు పైసల బిల్ల భారం పడదు అని చెప్పదలచుకున్నాను.

ఇకపోతే, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో వీటన్నింటిని ఒకసారి చూస్తే, మన ప్రభుత్వానికి, వైద్యానికి సంబంధించి గతంలో ప్రయివేటీకరణపై మోజు ఉండేది. అయితే ఇప్పుడు కాదు. మీ కాన్సెప్ట్‌లో తేడా వచ్చింది కాబట్టి, ఈ రకమైన విషయాలను ఆలోచించండి. 374 జి.ఓ. వల్ల ఏమి జరిగింది? డాక్టర్స్ అసోసియేషన్ వారు ఒక రిపోర్టు ఇచ్చారు. దాని గురించి ఆలోచించండి. ఎం.డి.ల, డి.ఎం.ఓ.ల విషయం ఆలోచించండి. ఎం.బి.బి.ఎస్. డాక్టర్స్‌కు సంబంధించి మీరు ఆలోచించండి. ఖచ్చితంగా

వేయిటేజ్ మార్క్స్ ఇస్తే, ఖచ్చితంగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లతాడు. ఎం.డి. సీటులో ఈ మార్కులకు ప్రాధాన్యత ఇస్తామంటే ఖచ్చితంగా వెళ్లతాడు.

సార్ తరువాత అంశం ఏమిటంటే, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో నిమ్స్ హాస్పిటల్ చాలా గొప్ప హాస్పిటల్. నిజాం కాలంలో కట్టారు. కాని అందులో ఎంత మందికి వైద్యం అందుతుంటే, 1200, 1500 బెడ్స్ మాత్రమే ఉన్నాయి. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్లో కూడా ఇంచు మించు అదే కెపాసిటీ. కాని నిమ్స్ వారికి 10 కోట్ల రూ.ల బడ్జెట్ అలోకేషన్. అయితే వారు వైద్యం చేసింది ఎవరికి? నేను వెంట పడి, సర్కునూరు, మంగాపురం వంటి ప్రాంతాలకు చెందిన ఇద్దరు ముగ్గురు పేషెంట్లకు ప్రభుత్వం నుండి సి.ఎం.ఆర్.ఎఫ్. ఇప్పించి, తీసుకుని వెళ్లితే, ఆపరేషన్లు చేయకపోవడం వల్ల పేషెంట్లు చనిపోయారు. ఎందుకు సార్ మరి 10 కోట్ల రూ.లు ఇస్తున్నారు? ఈ పది కోట్ల రూపాయలనే ఉస్మానియాకు కాని, గాంధీకి కాని ఇచ్చి ఉంటే, ఇంకా ఎక్కువ ట్రీట్‌మెంట్ చేస్తారు.
మ. 12.10

ఈ ఆలోచన మీకు రాదా? ఏం సర్వీసు చేస్తున్నారని వాళ్లకి రూ.10 కోట్లు ఇస్తున్నారు? వీళ్లేం చేయడం లేదని వీళ్లకి ఆ సొమ్ము ఇవ్వడం లేదు? వాళ్లు డబ్బు వసూలు చేసుకుంటున్నారు. ప్రజాప్రతినిధులకు ట్రీట్‌మెంటు చేసి డబ్బు రీయింబర్సుమెంటు తీసుకుంటున్నారు. ఉద్యోగులకు వైద్యం చేసి డబ్బు రీయింబర్సుమెంటు తీసుకుంటున్నారు. ప్రభుత్వం ఆలోచించాలి.

ఇప్పుడున్న పరిస్థితులలో వైద్యానికి సంబంధించి ప్రభుత్వంలో తగిన వైద్య సహాయం లేకపోవడంతో బయటకు పోతున్నారు. పోతే శవానికి వైద్యం చేస్తున్నారు సార్. శవాలను అమ్ముకుంటున్నారు ప్రయివేటు హాస్పటల్స్‌లో. నిమ్సు కూడా ఏం తీసిపోలేదు. అదే కోవలో ఉంది. అర్థం చేసుకోవాలి. నేను ఎందుకు చెబుతున్నానంటే, మాదగ్గర ఒక అడ్వకేటు తన తండ్రికి హార్టు స్ట్రోక్ వచ్చిందని ఒక కార్పొరేట్ హాస్పటల్‌లో జాయిన్ చేశాడు. తీసుకు పోయిన దగ్గర నుంచి ఎవరినీ రానీయలేదు. ఆయన అడ్వకేటు కాబట్టి ఆయనకు బాగా తెలుసు. ఆరోజు ఆయన వాళ్ల ఫాదరు షేవింగ్ చేయించి హాస్పటల్‌లో జాయిన్ చేయించాడు. తీరా వారం రోజుల తర్వాత మీ నాయనకు మేము అంతా చికిత్సలు చేశాం, పాపం మా చేతులలో లేకుండా పరలోకానికి పోయాడు, ఇంత బిల్ అయిందని చెప్పి బయటకు తీస్తే, చూస్తే ఏముంది . గడ్డం ఒక్క పోచ కూడా మొలవ లేదు. వెంటనే ఆయన పట్టుకున్నాడు . అసలు మీరు చేసింది వైద్యమా లేక చచ్చిపోయిన శవాన్ని దాచారా అని.

అలాగే వనస్థలిపురం, ఎన్‌జిఓ కాలనీకి సంబంధించి ఒక అమ్మ తన పాపను డెలివరీకి హాస్పటల్‌కు వైద్యానికి తీసుకు పోతే , ఆ పాపను 15 రోజుల తర్వాత 36 వేల రూపాయలు ఇస్తేనే చూపిస్తామని అన్నారు.

వీటిని ఎవరు రెగ్యులేట్ చేస్తారు? నేరం చేస్తున్నారు. ఆర్థిక దోపిడీ చేస్తున్నారు. పేదలను నాశనం చేస్తున్నారు. దీనిని రెగ్యులేట్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేకపోవచ్చు. ఇప్పుడు ఉండాలి. పోయిన సారి ఒక బిల్లు పెట్టాము. ఆ బిల్లు మీద చర్చ జరిగింది. రెగ్యులేట్ చేయాలనుకున్నాం. అలా రెగ్యులేట్ కాకపోవడం వల్ల వాళ్లు విచ్చలవిడిగా రెచ్చిపోయి విజృంభించి, ప్రజలను దోచుకుతింటున్నారు. ప్రభుత్వంలో వైద్యం లేదు. కార్పొరేట్‌కు వెళ్లినవాడు ఇంటికి రాడు. అక్కడే ఉరేసుకోవాలి ఆర్థిక భారంతో.

దయచేసి, నేను కోరేది, నిమ్సుకు ఇస్తున్నట్లే మీరు మిగతావాటికి కూడా ఇవ్వండి. కింగ్‌జార్జికి ఉత్తరాంధ్ర ప్రజల కోసం; గాంధీ, ఉస్మానియాలకు నల్గొండ, తెలంగాణా జిల్లాల కొరకు; కర్నూలు హాస్పిటల్‌కు రాయలసీమ వారికోసం ఇవ్వండి. ఒక్క

ఉదాహరణ, 6 సార్లు శాసనసభలో ప్రశ్న వేసి, 9 సంవత్సరాల రాజ్యంలో ఉస్మానియా ఆసుపత్రికి ఒక్క సి.టి. స్కానింగును సాధించగలిగాము. ఆఖరుకి, రాఘవరెడ్డి గారి వారసత్వంలో నేను కూడా కొలాబరేటెడ్‌గా ఒక ప్రశ్న వేశాను. ఆఖరుకు నేను ముఖ్యమంత్రి గారి ఇంటికి కూడా పోయాను. ఇది చూస్తే 2002లో 5005 సిటి స్కానింగులను చేసింది. 2003లో 6900; 2004లో 11 వేలు స్కానింగులు చేసింది. 2005లో ఇప్పటివరకూ 3 వేలు చేసింది. నేను అడిగేది, ఇవి వర్క్ చేస్తున్నాయి, ట్రీట్‌మెంటు చేయడానికి రెడీగా ఉన్నాయి. మీరు కొన్ని ఫెసిలిటీస్ ఇవ్వండి. కమిటీ వేయండి. టాస్క్‌ఫోర్సు కమిటీని, ఎక్స్‌పర్టు కమిటీని వేయండి. వీటిని పరిశీలించండి. ఒక కేటగిరీ ఇప్పించండి . ప్రతి దానికి ఉస్మానియా వెడతారు. నేను గాని, నా భార్య గాని ఎవరో పేషంట్సును తీసుకునో, లేక మా వైద్యానికో వెడతాము. ఇది చేయడం వల్ల ప్రయోజనం ఉంటుంది.

సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీకి సంబంధించి 1987లో ఉస్మానియాకి మంజూరు చేశారు ఘనంగా. అది అటే పోయింది. పాపం, భజరంగ్ ప్రతాప్ గారు చాలా సేవ చేసే గుణం కలిగిన వాడు. ఆయన పోయాడు. అది మాత్రం మిగిలిపోయింది. ఎంఎన్‌జెకి సంబంధించి మీరిచ్చినది బిల్డింగ్సే. దీనికి సంబంధించి క్యాన్సర్ రోగులకు నయం చేయడానికి పాలకులకు మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్, దానికి తగిన విధంగా వ్యవహరించవలసిన బాధ్యత ఉంది. రెండు నెలల్లో రిపోర్టులు రావాలి. Within no time, సమస్య పరిష్కారం అన్నట్లుండాలి.

నీలోఫర్ హాస్పిటల్. పాపం, పోయిన సి.ఎం. గారు వాగ్దానం చేశారు. ఇవ్వలేదు. పిల్లల్ని కింద పండబెడుతున్నారు. బెడ్సు లేవు. ఈ పరిస్థితిని గురించి ఆలోచించాలి.

సర్కారు వైద్యం లేకపోవడం వల్ల , నిర్లక్ష్యం అనేది పెరిగిపోవడం వల్ల, పాలకులకు ప్రైవేటు మోజు పెరిగిపోవడం వల్ల, పెద్ద వారు కార్పొరేట్ హాస్పిటల్సుకు పోతున్నందు వల్ల, పేదలు అణగారిపోతున్నారు.

ఇకపోతే ఇది రోశయ్య గారికి ఇంట్రెస్టు అయిన విషయం. నేచురోపతి. దీనిని నిమ్సు టైములోనే దీనికి ఒక స్వతంత్ర ప్రతిపత్తి కల్పించారు. దీని విషయంలో ఏమాత్రం ఆలోచన లేదు. దీనిలోని డైరెక్టరుకు, అక్కడ ఉండే డాక్టర్లకు ఏ మాత్రం సమన్వయం ఉండదు. ఆయన గేటు పెడదామంటే, వాళ్లు తీసెయ్యమంటారు. నేను అడిగేది, ప్రకృతి వైద్యానికి 5 పైసల బిళ్ల ఖర్చు కూడా లేకుండా పని చేసుకునే వీలుంది. స్టీం బాత్ తీసుకుంటే శరీరానికి స్వస్థత కలుగుతుంది. దీనికి ఎంత ఖర్చవుతుంది? ప్రభుత్వం పడే భారం ఎంత? మసాజ్ చేస్తే బ్యాక్‌పెయిన్ పోతుంది. కేరళ నుంచి వచ్చి వైద్యం చేస్తున్నారు. వేల రూపాయలు తగలబెట్టాల్సిన అవసరం లేకుండా నయం అవుతుంది. వీటికి సంబంధించి మీరు కొంత ఇవ్వడానికి ఇబ్బంది ఏమిటి? పిహెచ్‌సి స్థాయిలో వీటిని పెట్టడానికి ఏమిటి ఇబ్బంది? తమకు మనవి చేస్తున్నాను. ఇది చేయడానికి వీలుంది. మీరు వేయబోయే ఎక్స్‌పర్టు కమిటీ దీనిని డిస్కస్ చేయాలి.

ఇక ఆయుర్వేదం. ఇది మన భారతీయ వైద్యం. దీనికి సంబంధించి డాక్టర్ల బాధ అరణ్య రోదనే అవుతోంది. ఇంతకు ముందు డాక్టర్లుగా ఉన్నవాళ్లకు కొంత ఫెసిలిటీ ఇవ్వండి. అదే కాకుండా యునాని, హోమియోపతి పాతబస్తీలో ఉన్నాయి. వాటిని తీసివేస్తామంటే వాళ్ల గోల వాళ్లకుంది. సాంప్రదాయంగా ఉండే వైద్యం. సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఉంటుంది. దయచేసి ఆలోచించాలి.

పేరా మెడికల్ స్టాఫ్ ఉన్నారు. ఎక్కడ విరోచనాలైనా, ఎక్కడ విషజ్వరాలు, డయేరియా అయినా ఆ గ్రామీణ ప్రాంతాలలో వీరు అక్కడ ఉండాలి. వాళ్లు నిన్న, మొన్న సమ్మె చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చాను. 2001లో 217 సెం. జీవో ప్రకారం, అలాగే 2002లో 459 జీవో ప్రకారం 5,500 పోస్టులు మొత్తం కేటగిరీవైజ్ డిఎస్‌సి పెట్టి, ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్సు ఫాలో

అవుతున్నారు. వారికి కాస్త భద్రత కల్పించాలి. అన్ని ఫెసిలిటీస్ గవర్నమెంటు ఎంప్లాయీస్ లాగా ఇస్తున్నారు. కాని భద్రత లేదు. ఐదవతనం లేకపోతే పని చేస్తారా సార్? అందుచేత మేము అడిగేది, వారికి భద్రత కల్పించండి. మీకు ఏం ఇబ్బంది? రోశయ్య గారికి 5 పైసల బిళ్లంత భారం కూడా వారి ఖజానా మీద పడదు. నిన్న, మొన్న పోలీసులు అరెస్టు చేశారు. నిరాహార దీక్షలో ఉన్నారు వాళ్లు . దయచేసి, ఆలోచించండి.

అధ్యక్షా, చివరి అంశం ఏమిటంటే, మందులు. మందులకు చాలా కొరత ఉంది. డాక్టరుగా ముఖ్యమంత్రి గారికి తెలిసే వుంటాయి. ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ వారు మందులు కొనడం ఏమిటి? ఇంజనీర్స్‌ని మందులు కొనమంటే, పశువుల డాక్టర్లను మనుష్యులకు వైద్యం చెయ్యమనడం కరెక్టా? దుర్వినియోగం జరుగుతోంది అంటే జవాబుదారీ పెట్టండి. 50 శాతం ఇనిస్టిట్యూట్సుకు ఇచ్చి, టాస్క్‌ఫోర్సు, లోకల్ ఆఫీసర్సును పెట్టి, అడ్డగోలుగా కొంటే, మీ మీద యాక్షను ఉంటుందని, జవాబుదారీ పెట్టాలి. మందుల కోసం లెటరు పంపితే not available, N.A. `అంటారు. ఉస్మానియా హాస్పిటలుకు సంబంధించి, హెల్త్ సెక్రటరీ గారిని అడిగి నేను కన్‌ఫర్మ్ చేసుకున్నాను. రూ.26 లక్షల మందులు ఈ మార్చి నెల వరకూ రాలేదు. మందులు డాక్టర్లు ఇవ్వడం లేదు. ఎట్లా? ఇది ఎంత కరెక్టు?

దయచేసి, మందుల్ని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డిపార్టుమెంటు వారి నుంచి తీయండి. 50 శాతం ఇనిస్టిట్యూట్స్ కి ఇవ్వండి. కమిటీ వేయండి. ఆ కమిటీ చెప్పిన విధంగా పర్చేజ్ చేయండి.

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, గొప్ప విషయం. కొన్ని మందులు కేంద్ర ప్రభుత్వ సంస్థలకు, సింగరేణి, దక్షిణ మధ్య రైల్వే వారికి ఒక రేటు, మన ఆంధ్రప్రదేశ్‌కు ఒక రేటుకి ఇస్తున్నారు. దాదాపు 50 శాతం నుంచి 100 శాతం తేడా ఉంది. ఉదాహరణకు, ఎరిత్రోమైసిన్ 250 ఎంజి రూ.128 గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి ఇస్తే మనకు రూ.220కి వస్తుంది. అట్లాగే యాంప్లిసిన్ 250 ఎంజి రూ.78కి వాళ్లకు వస్తే, మనకు రూ.125కి వస్తుంది. ఎమాక్సిన్ 550 ఎంజి వారికి రూ.168కి వస్తే మనకు రూ.250కి వస్తుంది. ఫెప్లాక్స్ 250 ఎంజి రూ.159కి వారికి వస్తే, మనకు రూ.250కి వస్తుంది. దండుకున్నకాడికి బొక్కేక ఏం మిగులుతుంది? మన డబ్బు మనం ఆదా చేసుకోవచ్చు. నేను ఆథెంటిక్‌గా మాట్లాడుతున్నాను.

పేదలకు వైద్యం చేయాలి. దీనికి సంబంధించి ఒకటి చెప్పాలి. కేంద్రంలో యుపిఎ గవర్నమెంటు ఉంది. మేము మద్దతు ఇస్తున్నాము. మీరు అధికారంలో ఉన్నారు. దాని కాన్‌సెప్ట్ ఏమిటంటే, మొత్తం స్థూల ఉత్పత్తిలో దీనికి సంబంధించి 5 శాతం ఇవ్వాలంటే, మనం 0.59 శాతంలో ఉన్నాం. ఇంకా పెరిగినట్లు లేదు. ఈ మందులకు సంబంధించి, ఎంత దగా ఉందో! రకరకాల రంగురంగుల మందులు. డాక్టర్లకు బహుమతులు. ఎక్కడెక్కడో విమానాలలో తీసుకుపోయి డాక్టర్లకు, ఆఫీసర్లకు ఫెసిలిటీస్ ఇస్తారు.

మ 12 . 20

నేను వద్దని అనడం లేదు . నువ్వు చేసే దగా గురించి అడుగుతున్నాను నిమ్యులేట్ రకానికి చెందిన 10 ట్యాబ్‌లెట్స్ , కంపెనీ కాకుండా టోకుధర అయితే రు 1 . 10 పైసలు పడితే కంపెనీ పేరుతో వస్తే రు 30 పడుతుంది . డా రెడ్డి ల్యాబ్స్ కు సంబంధించి గతంలో పార్లమెంటులో చర్చ జరిగింది . నైస్ బ్రాండ్ పైన పెయిన్ కిల్లర్ ఇది రు . 38 . 6 పైసలు ఉండి అబ్ నార్మల్‌గా ఉంది . అని సింధు కమిటి రసాయనాలు, ఎరువులు శాఖకు సంబంధించిన సంయుక్త కార్యదర్శిగారి అధ్యక్షతన కమిటీ వేసి ఆరోగ్యానికి న్యాయపరమైన ప్రాధాన్యత పెడితే ఇప్పటివరకు దిక్కులేదు . ఇది తల్లి విషం పెట్టినట్లు కాదా ? ఈ ధరలను ఎవరు నియంత్రిస్తారు ? ఈ ప్రభుత్వ వైద్యానికి నమ్మకం లేకుండా పోవడానికి కారణం మనమే . పెద్దలు ముఖ్యమంత్రిగారు ఉస్మానియా హాస్పిటల్‌కు సడన్‌గా విజిట్ చేశారు . మనం

అందరం ప్రతి మంత్రి, ప్రతి ఎంఎల్ఏ మనం ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వెళితే , గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, నిమ్స్, మనం మనకు సంబంధించిన వైద్యానికి వెళ్లాలి . ఎట్లా బాగు కాదో చూద్దాము . నిర్దాక్షిణ్యంగా ఒక సంవత్సరం అమలుచేస్తే సరిపోతుంది . దయచేసి అనారోగ్యంగా ఉన్న ఆరోగ్య శాఖ ఉండవద్దని చేతులు జోడించి ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను . దయచేసి ఉన్న డబ్బును ఉన్నట్లుగా ఖర్చుపెట్టి వైద్యం ఇవ్వండి అని కోరుతున్నాను . ఇందులో వివక్షత చూపి డాక్టర్లు వెళ్లిపోయేట్లుగా తీసుకు రావద్దని తెలియజేస్తున్నాను . ధన్యవాదాలు .

శ్రీ బి కృష్ణార్జున చౌదరి (ఆలమూరు) : స్పీకర్ సర్, మిత్రపక్షాల నాయకులు శ్రీ నోముల నర్సింహయ్యగారు పనితీరు, ప్రభుత్వ హాస్పిటల్స్ గురించి 304 లో ప్రైమరీ హెల్త్ సెంటర్స్ గురించి అన్ని విషయాలు చెప్పారు . ఒక డాక్టరుగా చాలావరకు ఆయనతో ఏకీభవిస్తున్నాను . గత ప్రభుత్వ వైఫల్యం కారణంగా దాదాపు 10 సంవత్సరాల నుండి వైద్యాన్ని అన్ని రకాలుగాను నిర్లక్ష్యం చేస్తున్న ఘనత తప్పకుండా దీనికి కారణం అని చెబుతున్నాను .

{Interruptions from the Hon'ble Members belonging to T.D.P.}

We are ready to tell everything, sir. Please, wait and listen to me. మేము రడీగానే వున్నాము . ఒక డాక్టరుగా చెబుతున్నాను . కొంచెం ఓపిక పట్టండి . ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్ గానీ ఫీవర్ హాస్పిటల్స్ గానీ, ప్రైమరీ హెల్త్ సెంటర్లలో గానీ ప్రజలు ఆర్థికపరమైన ఇబ్బందులలో ఉండగా, వారి జీవితాలు చాలా ఇబ్బందులలో ఉన్నపుడు తినడానికే ఇబ్బందిగా ఉన్న పరిస్థితిలో యూజర్‌చార్జీలు పెట్టిన ఘనత గత ప్రభుత్వానికే చెందుతుంది . ఈ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు ఒక వైద్యునిగా , పేదప్రజానీకానికి ప్రభుత్వ హాస్పిటల్స్‌కు ఉచిత విద్యను పునరుద్ధరించడం , యూజర్‌చార్జీలు రద్దుచేసి, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్‌కు రు 4 కోట్లు మిగతా పిహెచ్‌సి లకు రు 4 కోట్లు మొత్తం రు . 8 కోట్లు రిలీజ్ చేసినందుకు గౌరవ ముఖమంత్రిగారికి రాష్ట్రప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . తినడానికి గతిలేని పరిస్థితిలో యూజర్‌చార్జీలు వేస్తే, హాస్పిటల్‌కు ఎందుకు వస్తారు . టాపిక్ జనరల్ హాస్పిటల్ కాబట్టి అక్కడి పనితీరు గురించి మాట్లాడాలంటే స్టాఫ్ ప్యాట్రన్ ప్రొఫెసర్స్ దగ్గర నుండి శానిటేషన్ వరకు , టీచింగ్ పెసిలిటి జనరల్ హాస్పిటల్లో ఉంది . ఇంకొకటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎక్విప్‌మెంట్ మిగతా విషయాలు, డ్రగ్స్, డైట్, శానిటేషన్ ఇవన్నీ పరిపూర్ణంగా ఉన్నపుడే జనరల్ హాస్పిటల్స్ పనితీరు, వచ్చే రోగులకు పూర్తి న్యాయం జరుగుతుంది . మొట్టమొదటిగా చెప్పాలంటే స్టాఫ్ ప్యాట్రన్ గత 5 సంవత్సరాలుగా జనరల్ హాస్పిటల్స్‌లో ప్రొఫెసర్స్ 66 పోస్టులు శాంక్షన్ అయితే 616 మంది ఉన్నారు 51 పోస్టులు ఖాళీగా వున్నాయి . అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు 383 శాంక్షన్ ఉంటే 291 మంది పనిచేస్తున్నారు . 92 పోస్టులు భర్తీచేయలేదు . అసిస్టెంట్ ప్రొఫెసర్స్ 2363 పోస్టులు ఉంటే 2213 పోస్టులు భర్తీచేసి, 144 ఖాళీగా వున్నాయి . డెంటల్ 48 ప్రొఫెసర్స్ ఉన్నారో అందులో 36 మంది పనిచేస్తున్నారు . 12 పోస్టులు ఖాళీగా ఉంది . స్టాఫ్ నర్సులు 2829 పోస్టులు ఉంటే 2737 పోస్టులు చేస్తున్నారు 92 ఖాళీగా వున్నాయి . టెక్నీషియన్స్ 1031 అయితే 865 మంది ఉన్నారు, 169 పోస్టులు ఖాళీగా వున్నాయి . క్లాస్‌ఫోర్ ఉద్యోగులు 6069 అయితే, 5024 ఉన్నాయి . 1040 ఖాళీగా వున్నాయి . గత 5 సంవత్సరాల నుండి గత ప్రభుత్వం ఈ పోస్టులు భర్తీ చేయలేదు . చాలా నిర్లక్ష్యం చేసింది . ఇది లేకుండా రోగులకు ఏ రకంగా వైద్యం చేస్తారు ? చేయగలుగుతారు ? ఈ ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు డాక్టరు కాబట్టి తక్షణం పోస్టు భర్తీ చేయాలి కాబట్టి నిర్ణయం తీసుకుని భర్తీ చేసే కార్యక్రమం చేపట్టడమే కాకుండా, పేపర్ నోటిఫికేషన్ ఇచ్చి, పోస్టింగ్ కూడా ఇవ్వడం జరిగింది . ఎల్ ఆర్ 25000/ ఇ/11/బి/ తేదీ 9 . 8 . 2004 ద్వారా పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారు . గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన ఈ పని చేయవలసి వచ్చింది . జనరల్ హాస్పిటల్స్‌లో టీచింగ్ సదుపాయాలు చాలా దెబ్బతిన్నాయి . టీచింగ్ స్టాఫ్, ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ను నాన్ టీచింగ్ హాస్పిటల్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేయడం వలన వాళ్లు కొన్ని సంవత్సరాలు దాదాపు 5, 7 ఏండ్లపాటు టీచింగ్‌కు దూరంగా ఉండి దానిపై గ్రిప్ కోల్పోయిన పరిస్థితిలో టీచింగ్

దెబ్బతింటుంది . జనరల్ హాస్పిటల్స్‌లో టీచింగ్ చాలా ముఖ్యమైనది . గత ప్రభుత్వం దాని గురించి ఏ మాత్రం పట్టించుకోలేదు . క్వాలిటీ కూడా తద్వారా తగ్గిపోయే పరిస్థితి ఉంది . దానిని సరిచేయడానికి ఈ ప్రభుత్వం డా వై ఎస్ రాజశేఖర రెడ్డి -- This Government has decided to make separation of teaching cadre, which was envisaged several years ago and to improve the quality of medical education, patient care and to promote medical research. So the teaching facilities -- ఈ సదుపాయం ఎంత ముఖ్యమైనదో తమకు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు . అది కూడా ఈ ప్రభుత్వం దీనిమీద దృష్టి పెట్టి సరిచేసే కార్యక్రమం చేపట్టింది . ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ .....

(బెల్ )

చాలా ముఖ్యమైనది సార్, ప్రత్యేకించి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్‌లో సి .టి .స్కాన్, అల్ట్రా సౌండ్ ఉంది . ల్యాబ్ సదుపాయం ఉంది కానీ కొన్ని చోట్ల ఎంఆర్ ఐ చేయాల్సిన అవసరం ఉంది . కొన్ని కొన్ని కేసులలో ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే రోగులకు ఎంఆర్ ఐ చేయాల్సిన అవసరం ఉంటే దాని కొరకు ప్రైవేటుగా వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేయవలసిన అవసరం ఉంది . కాబట్టి డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టి కనీసం సంవత్సరానికి 1, 2 హాస్టిటల్స్‌లో ఈ సదుపాయం ఏర్పాటుచేసి, రాబోయే సంవత్సరాలలో మిగతా అన్ని జనరల్ హాస్పిటల్స్‌లోనూ చేసే విషయంలో దృష్టి సారించాలని తెలియజేస్తున్నాను . డయాలిసిస్ కేసులకు సంబంధించి పేషెంట్లు బిపి, డయాబెటీస్ వంటి వ్యాధులు చాలామంది ఎదుర్కొంటున్నారు . అట్లాగే ఇన్‌డిస్‌క్రిమినేట్ కేసులు అంటే నొప్పుల మాత్రలు ఇష్టం వచ్చినట్లు వాడడం, వాడ డానికి ఆ పేషెంట్లు షాపులకు వెళ్లి వారి ఇష్టం వచ్చిన మాత్రలు కొని వాడడం వలన కొన్ని జబ్బులు సంక్రమించి మూత్రపిండాల పనితీరు తగ్గుతుంది .

మ.12.30

దానిని సేవ్ చేయాలంటే, డయాలసిస్ యూనిట్ ఉండవలసిన అవసరం ఉంది. నెఫ్రాలజి యూనిట్స్ 10 ఆసుపత్రులకుగాను 8 ఆసుపత్రులలో ఉన్నాయి. మిగతా రెండు ఆసుపత్రులలో ప్రవేశపెట్టాలి. డయాలిసిస్ యూనిట్స్ 4 ఆసుపత్రులలో ఉన్నాయి, మిగతా హాస్పటల్స్‌లో ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే, డయాలిసిస్ లేకుంటే మనిషి ప్రాణం పోతుంది. మెడికల్ ట్రీట్‌మెంట్ ఫెయిల్ అయినప్పుడు డయాలిసిస్ ఒకటే ఆ పేషంట్‌ని సేవ్ చేస్తుంది. దీని మీద దృష్టి పెట్టాలని మరొకసారి కోరుతున్నాను. జనసంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. నంబర్ ఆఫ్ డెలివరి కేసెస్ పేరుగుతున్నాయి. డెలివరి రూమ్స్‌లో టేబుల్స్ పెంచవలసిన అవసరం ఉంది. ప్రీ మెచ్యూర్ కేసెస్, అంటే 7,8,9 మాసాలకే నెలలు నిండకుండానే పురిటి నొప్పులు వచ్చినప్పుడు, డెలివరీ అయ్యే సమయంలో ప్రీమెచ్యూర్ బేబీని వెంటనే రీసర్చ్ చేసి అవసరమయితే ఇంక్యుబులేటర్‌లో పెట్టాలి.

లేబర్ రూమ్‌లో డ్యూటీ అసిస్టెంట్ డాక్టర్ ఉంటారు. ప్రీ మెచ్యూర్ కేసు వచ్చినప్పుడు ఒక పీడియాట్రిషన్ అక్కడ ఉండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న ఇంక్యుబులేటర్‌ల సంఖ్యను పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. రానూ రానూ ఈ కేసులు ఎక్కువ అవుతున్నాయి. దీని మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని తమ ద్వారా కోరుతున్నాను. కార్డియో థొరాసిక్ యూనిట్స్‌ని గౌరవనీయులైన ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు ఎవరూ తలపెట్టని విధంగా ఈ దేశంలో యాజ్ ఎ డాక్టర్‌గా చేయడం జరిగింది. చిన్నపిల్లలు గుండె జబ్బులతో బాధపడే పేద పిల్లలు పుడుతున్నారు. వారికి న్యాయం చేయాలనే ఆయనకు డాక్టర్‌గా ఆలోచన వచ్చింది. కాబట్టి ఉచిత శస్త్ర చికిత్స చిన్న పిల్లలు గుండె జబ్బుతో బాధపడేవారికి ఏర్పాటు చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారికే దక్కింది కాబట్టి వారికి తమ ద్వారా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను.

కార్డియాలజి యూనిట్స్ 8 ఆసుపత్రులలో ఉన్నాయి. విజయవాడ, అనంతపురంలలో కూడా ప్రవేశపెట్టాలని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్కువగా డెవలప్ చేయాలని ఉచిత శస్త్ర చికిత్స ఏర్పాటు చేసినప్పుడు కార్పొరేట్ హాస్పటల్స్ అంతా మిస్‌యూజ్ చేస్తున్నారు. ప్రభుత్వ సొమ్ము కొల్లగొడుతున్నారు. ఈ మధ్య కొద్ది రోజుల క్రిందట చిన్న పిల్లల శస్త్ర చికిత్సకి సంబంధించి టి. గోపాలకృష్ణగారు ప్రశ్న వేసినప్పుడు దీని మీద మాట్లాడడం జరిగింది. ఆసుపత్రులలో యూనిట్స్ పెంచాలి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెంచాలి. దానికి సంబంధించి సూపర్‌స్పెషాలిటీస్ పెంచవలసిన అవసరం ఉంది. దానిని దృష్టిలో పెట్టుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

ట్రామా సెంటర్స్ గురించి చెప్పదలచాను. ప్రయాణీకులు పెరుగుతున్నారు. ఎక్కడపడితే అక్కడ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ప్రతీ జనరల్ హాస్పటల్‌లో ట్రామా సెంటర్స్ ఇంప్రూవ్ చేయాలి. హైవేకి దగ్గరలో ఉన్న జనరల్ హాస్పటల్స్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండవలసిన అవసరం ఉంది. హైవేలో పోలీసువారు పెట్రోలింగ్ చేస్తున్నారు. అక్కడ అంబులెన్సుల ఫెసిలిటి అవసరం. యాక్సిడెంట్స్ అయినప్పుడు ఒక్కోసారి కొన్ని నిమిషాల్లో పేషంట్‌ని డాక్టర్ అటెండ్ కాకపోతే వారి ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. ప్రయాణీకులను రక్షించాలి. దాని నిమిత్తం రీసెంట్‌గా డా.రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం ట్రామా సెంటర్స్, కర్నూలులో రు.1.50 కోట్లతో శాంక్షన్ చేశారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలో, హై వే దగ్గర ఉన్న వాటిలో ఈకార్యక్రమాలు తలపెట్టిన గౌరవ ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

ఆసుపత్రులలో ఇక్విప్‌మెంట్‌తోబాటు పి.జి. సూపర్‌స్పెషాలిటి సీట్లు పెంచవలసిన అవసరం ఉంది. పేషంట్ ఆసుపత్రికి వచ్చినప్పుడు పేషంట్ కేర్ చాలా అవసరం. పి.జిలు సూపర్‌స్పెషాలిటీస్‌లలో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లతో డిస్కస్ చేయడంవల్ల పేషంట్ కండీషన్ రోజు రోజుకు ఇంప్రూవ్ ఉందా, లేదా లేకుంటే, ఎందుకు లేదనే డిస్కషన్ జరిగినప్పుడు సరైన న్యాయం జరుగుతుంది. ఒక్కోసారి త్వరగా డయాగ్నసిస్ చేయకపోవచ్చు. రెండు, మూడు సార్లు పరీక్ష అయితేకానీ తెలియదు. పీ.జీ సీట్స్ పెంచే ఆలోచన గత ప్రభుత్వం ఏమీ చేయలేదు. జనరల్ ఆసుపత్రులలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయనందున ప్రభుత్వం 494 సీట్స్‌కి పర్మిషన్ వ్రాస్తే ఇండియన్ మెడికల్ కౌన్సిల్ 96 సీట్స్ శాంక్షన్ చేసింది. ఎందుకంటే హాస్పటల్స్‌లో లాక్ ఆఫ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరే కారణం. సీట్స్ కావాలి. దీని కోసం ఇతర రాష్ట్రాలకు వెళుతున్నందుకు లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతోంది. సీట్స్ లేనందువల్ల అండర్ గ్రాడ్యుయేట్స్ సఫర్ అవుతున్నారు. దాని కోసం ఇబ్బంది అవుతోంది. దాని కోసం ప్రస్తుతం ఉన్న టీచింగ్ హాస్పటల్స్‌ని ఇంప్రూవ్ చేసే ఆలోచన ప్రభుత్వం చేపట్టిందా?

గత ప్రభుత్వం ఏమి చేసిందంటే, దాదాపు 19, 20 ప్రైవేట్ కాలేజీలను ఇచ్చింది. దానిలో నాలుగైదు కాలేజీలు పనిచేస్తున్నాయి. సరిపోయే టీచింగ్ స్టాఫ్ లేరు. క్లాసెస్ ఉంటే, ఉంటారు. ఈ మధ్య 60 మంది డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రులలో చేసేవారు ప్రైవేట్ కాలేజీలలో పేరు నమోదు చేసుకొని రెండు చోట్లా అంటే అటూ, ఇటూ న్యాయం చేయడం లేదు. ప్రైవేట్ హాస్పటల్‌లో కాలేజ్ ఇచ్చినప్పుడు అక్కడ అడ్మిట్ అయిన స్టూడెంట్స్‌కి సరిపడా టీచింగ్ స్టాఫ్ ఉంటుందా, లేదా? ఇన్ పేషంట్స్, అవుట్ పేషంట్స్ గురించి ఏమీ చూడడం లేదు. ఓ.పి గురించి కూడా ప్రభుత్వం చూడ లేదు. గత ప్రభుత్వం ఇలా చేసింది. ఏమీ చూడకుండా ప్రైవేట్ కాలేజెస్ ఇచ్చారు. ఈ ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయవలసిన అవసరం ఉంది. తమ ద్వారా వారిని కోరేదేమంటే, 398 పి.జి. సీట్లకు పరిమితి వచ్చే విధంగా చేసుకోవచ్చు.

ఇన్‌సెంటివ్ కేర్ యూనిట్, పేషంట్ చాలా క్లిష్టమైన పరిస్థితిలో ఉన్నప్పుడు ఐ.సి.యు.,లో అడ్మిట్ చేస్తారు. వెంటిలేటర్స్ సదుపాయం ఉంటుంది. అవి కూడా పెంచవలసిన అవసరం ఉంది. ఇక డైట్, డ్రగ్స్ నిమిత్తం నర్సింహయ్యగారు చెప్పినట్లు,

ఎవరయితే ఈ ప్రొఫెషనల్‌కి సంబంధించిన వారు ఉంటారో, వారికి ఈ అథారిటి ఇవ్వవలసిన అవసరం ఉంది. ఎవరికి మెడికల్ నాలెడ్జ్ లేదో వారిని దీని నిమిత్తం పెట్టడం సరికాదు. తప్పకుండా దీనిని సరిచేయవలసిన అవసరం ఉంది. ఆసుపత్రులలో శానిటేషన్ విషయం చూస్తే, ఇంకా ఇంప్రూవ్ చేయాలనేది గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నారు. మొన్ననే ఉస్మానియా ఆసుపత్రికి ఆకస్మిక తనిఖీ వెళితే బయట పడింది. శానిటేషన్‌ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. రిటైర్డ్ అయిన శానిటరీ ఉద్యోగులను ఏమాత్రమూ రిక్రూట్ చేసుకోలేదు.

మ.12.40

శ్యానిటేషన్‌పై ఎందుకు చెపుతున్నానంటే, ఆసుపత్రులు పరిశుభ్రంగా లేకపోతే, రోగులకు వేరే జబ్బులు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. దీన్నే ఆసుపత్రుల్లో క్రాస్ ఇన్‌ఫెక్షన్ అంటారు. ఇది ఎట్లా ఉంటుందంటే, మూలిగే నక్కపై తాటిపండు సామెతలా అవుతుంది. చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు రోగులకు వస్తాయి. కాబట్టి ఆసుపత్రుల్లో శ్యానిటేషన్ అన్నదానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేస్తున్నాను. డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యాక ట్రామాకేర్ సెంటర్స్‌ని అప్‌గ్రేడ్ చేసే కార్యక్రమం చేశారు. వెకెన్సీల విషయంలో, అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ని ప్రమోట్ చేయడం, ఆ పోస్టులను భర్తీ చేయడం, అసిస్టెంట్ ప్రొఫెసర్లను రిక్రుట్‌మెంట్ చేసి, ప్యారా మెడికల్, సబ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసే కార్యక్రమం చేస్తున్నారు. రూ. 4.76కోట్లను ప్రభుత్వం రిలీజ్ చేసింది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో యూజర్ ఛార్జీలను రద్దు చేసి రూ.8.00 కోట్లను అదనంగా విడుదల చేయడం జరిగింది, to strengthen the teaching hospitals, medical colleges with the modern and sophicated equipment to improve the quality of education and they would satisfy the Medical Council of India. దీనివల్ల రూ. 165కోట్లు మంజూరు చేయడం వల్ల..............

( ఈ తరుణంలో మైక్ కట్ చేయబడింది.) (అంతరాయం)

ఛైర్మన్ :- చాలా సమయం ఇచ్చాను. దయచేసి కూర్చోండి.

డా.కృష్ణార్జున చౌదరి :-డైట్ విషయానికి వస్తే, 2004-05వ సంవత్సరంలో రూ. 5.22 కోట్లు, 2005-06 సంవత్సరంలో రూ.696 లక్షలు డైట్ ఛార్జీలుగా ఈ ప్రభుత్వం మంజూరు చేసింది. మందుల విషయంలో,2002-03 వ సంవత్సరంలో రూ.81 కోట్లు, 2003-04 సంవత్సరంలో రూ.80 కోట్లు, 2004-05 సంవత్సరంలో రూ.100.00 కోట్లు కేటాయించగా, డాక్టర్ రాజశేఖరరెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరువాత రూ.146 కోట్లకు పెంచడం జరిగింది. ప్రయివేటు కాలేజీలు సక్రమంగా పనిచేయడానికి వీలుగా రెండు కమిటీలను వేయడం జరిగింది. భాస్కరరావు కమిటి, పాండురంగారావు కమిటి అను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రయిమరీ హెల్త్ సెంటర్లలో బడ్జెటును క్వార్టర్లీ రిలీజ్ చేస్తే బాగుంటుంది. కార్పోరేట్ ఆసుపత్రులను నియంత్రించాల్సి ఉంది. డా.వైస్. రాజశేఖరరెడ్డి గారు కూడా డాక్టరుగా ప్రాక్టీస్ చేశారు. క్రియాశీల రాజకీయాల్లోకి రాకముందు ఆయనకు ప్రజల బాధలు తెలుసు. ఆయన ముఖ్యమంత్రి కాగానే, ఈ వైద్యంపై, వైద్య టీచింగ్‌పై అన్ని రకాలుగా శ్రద్ధ తీసుకొని ముందుకు వెళుతున్నారు. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. సత్యనారాయణ మూర్తి (పాలకొల్లు) :- గౌరవనీయ సభా పతికి నమస్కారం. వ్యవసాయానికి, విద్యకి ఎంత ప్రాముఖ్యత ఉందో అంతే ప్రాముఖ్యత వైద్యానికి ఉంది. నోముల నర్సింహయ్య గారు, కృష్ణార్జున చౌదరి గారు మాట్లాడిన విషయాలపైనే మాట్లాడకుండా మిగతా విషయాలపై మాట్లాడతాను. The wealth of the State depends upon the health of the people. చెప్పాలంటే, ఆర్థిక పరిపుష్ట రాష్ట్రానికి కావాలంటే, ప్రజల ఆరోగ్యం చాలా ముఖ్యం. ఆసుపత్రులు ఉన్నాయి. డాక్టర్లు ఉన్నారు. నర్సులు ఉన్నారు. కొంత సిబ్బంది కొరత ఉన్నప్పటికీ, ల్యాబొరెటరీలు, యిక్విప్‌మెంట్ ఉన్నాయి. ఒక పద్ధతిగా,

అవసరమైన రీతిలో సకాలంలో సేవలు అందించడంలో , ఆర్గనైజేషన్ స్ట్రక్చర్‌లో లోపం ఉంది. నేను 33 సంవత్సరాలు డాక్టరుగా పనిచేశాను. చాలా విషయాలు చూసి, ఆలోచించిన ప్రాక్టికల్ విషయాలు మీకు చెపుతాను.

ముఖ్యమంత్రి గార్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను, ఎందుకంటే, ఉస్మానియా జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటువంటి తనిఖీలు తప్పకుండా చేయాలి. ఆసుపత్రుల్లో నెలకొని ఉన్న పరిస్థితులను ఆయన చక్కగా చెప్పారు. ఈ ప్రభుత్వాన్ని తప్పుపట్టడం, గత ప్రభుత్వం చేసిన గొప్ప విషయాలు చెప్పడానికి నేను ప్రసంగించడం లేదు. ఈ రోజు రాష్ట్రంలోని ఆసుపత్రుల్లో నెలకొని ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, వాటి పరిస్థితులను మెరుగుపరచడానికి ఏ ఏ కార్యక్రమాలు చేస్తే బాగుంటుందన్న విషయాలను ప్రస్తావిస్తాను. ఆసుపత్రుల్లో సరిపడ సిబ్బంది లేరు. టీచింగ్ స్టాండర్డ్స్ చాలా తగ్గిపోయాయి. శానిటేషన్ సరిగా లేదు. మందులు రోగులు బయట కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. రోగనిర్ధారణ చేయు పరికరాలు పాడైన సందర్భాలో, బాగుచేయు నిమిత్తం మూడు నుండి ఆరు మాసాల సమయం పడుతోంది. ఈ మధ్య పసి పిల్లల ఆసుపత్రుల్లో పసిపిల్లలను దొంగిలించి తీసుకువెళ్లే ముఠా తయారైంది. దీన్ని కనిపెట్టలేకపోతున్నాము. co-ordination between Doctors and Nurses లేకుండా పోతోంది. ఇది తప్పు పట్టడం కాదు, ఉన్న పరిస్థితులను వాస్తవ దృష్టితో చూసి, ఏ చర్యలు తీసుకొంటే, బాగుంటుందో, ఆలోచించి ప్రణాళిక తయారు చేసుకోవాలి. దీనికి రూపకల్పన చేసి అమలు చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. రోశయ్య గారు సలహాలను కోరుతుంటారు. నేనుచెప్పే సలహాలను పరిగణలోకి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఒక పద్ధతి ప్రకారంగా విషయాలు చెపుతాను. మెడికల్ కాలేజీల గురించి చెపుతాను. మెడికల్ కాలేజీలు, వైద్య విధాన పరిషత్, ప్రయిమరీ హెల్త్ సెంటర్స్ మరియు అర్బన్ సెంటర్స్ గురించి మనకు ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిజామ్స్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) వంటి వాటిపై చెపుతాను. బడ్జెటులో మనం కేటాయించుకొన్న సొమ్ముతోనే, మేము చెప్పే వాటిలో ఒక్క నయా పైసా కూడా అదనంగా ఖర్చు చేయకుండా వారు చేయవచ్చు. కాబట్టి వారు కూడా జాగ్రత్తగా వినాలని కోరుతున్నాను.

రాష్ట్రంలో ఎక్కడైనా సరే, మెడికల్ ఎడ్యుకేషన్ సరిగా లేక ఇప్పుడు నాణ్యత తగ్గిపోయింది. క్వాలిటీ సర్వీసెస్ డాక్టర్ల నుండి కావాలంటే, యిక్విప్‌మెంట్ బాగా పనిచేసినా, timely ఇంట్రవెన్షన్ ఉన్నప్పుడు, అకౌంటబిలిటీ ఉంటేనే ఆసుపత్రులు బాగా పనిచేస్తాయి. డిగ్రీ కాదు కావాల్సింది, మనకు నాణ్యత క్వాలిటీ కావాలి. సేవా దృక్పథం కావాలి. మానవ విలువలు తగ్గుతున్నాయి. Quality depends not on the doctors' skills or Degrees, but certainly on the tuning of the mind of the young and budding surgeons.
మ. 12.50

అందుచేత మెడికల్ కాలేజీలను ముందుగా ప్రక్షాళన చేయడం మొదలు పెట్టాలి. ఈ రోజు మెడికల్ కాలేజీలలో సీట్స్‌ను చూసినట్లయితే రూల్స్ పెట్టడం వల్ల ఒకరిపై ఒకరు కోర్టులకు పోవడం మూలంగా వచ్చిన సీట్స్‌లో విద్యార్థులు చేరకుండా ఫిలప్ కాకుండా ఆగిపోతున్నాయి. అందుచేత రూల్స్ పెట్టినా It should be simple. It should be straight and it should be trasparent. అంతేగానీ ఒకళ్ల గురించి ఒక కమ్యూనిటీ గురించి పెట్టినట్లయితే డెఫినెట్‌గా ప్రాబ్లెమ్స్ వస్తాయి. అలాకాకుండా చేయాలని నేను కోరుతున్నాను.

టీచింగ్ విషయం వచ్చే సరికి క్వాలిటీ ఆఫ్ ట్రీట్‌మెంట్, క్వాలిటీ ఆఫ్ టీచింగ్ ఈ రోజు చాలా తగ్గిపోయింది. దానికి కారణాలు ఈ రోజు టెక్నాలజీ చాలా పెరిగిపోవడమే. ఇదివరకు దేనికైనా ఆపరేషన్ సర్జరీ అనేది చాలా కష్టంగా ఉండేది. ఈ రోజు స్టోన్స్ సర్జరీని ఆపరేషన్ కాకుండా సులువుగా బ్రేక్ చేయడం ద్వారా చేస్తున్నారు. అలాగే రెండు కాళ్లు తీసేసినా ఆర్టిఫిషియల్ లింబ్స్‌తో టెన్నిస్ కూడా ఆడుకోవచ్చు. రాబోట్ సర్జరీ అన్నది వచ్చింది. ఇంత టెక్నికల్‌గా ఇంప్రూవ్

అయింది.  ఈ రోజులలో మనకు టీచింగ్ స్టాండర్డ్స్ తగ్గిపోవడం చాలా దురదృష్టకరం .  అందుచేత నేను చెప్పేది, హౌసర్జన్ అయిన వెంటనే డాక్టర్ లేక ప్రత్యేకంగా టీచింగ్ ఉన్నప్పుడు ట్రెయినింగ్ అయినటువంటి డాక్టర్సు లేక హౌస్ సర్జెన్లు అయినా వారికి ప్రాక్టికల్ ఎక్స్‌పీరియెన్సు ఎక్కడైతే నేర్చుకుంటారో, ఆ ప్రాక్టికల్ అనుభవం లేకుండా నెక్స్ట్ పోస్టు గ్రాడ్యుయేషనుకు తయారవ్వడానికి హాస్పిటల్సులో 6 లేక 8 గంటలు పని చేయాలి. అలా వాళ్లు చేయకుండా రెండు మూడు గంటలు మాత్రమే పని చేసి, వెళ్లి లైబ్రరీలలో చదువుకుంటున్నారు. హౌస్ సర్జెను అయిన వెంటనే ప్రాక్టికల్ఎక్స్‌పీరియన్స్ లేకపోవడంతో రావడం డాక్టర్సు నైపుణ్యం కోల్పోతున్నారు. దీనికి నా సజెషన్ ఏమిటంటే, పోస్టు గ్రాడ్యుయేషనులో చేరాలంటే, డాక్టరు హౌస్ సర్జెను అయిన వెంటనే చేరకుండా ఒక సంవత్సరం డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌లో ఇంకో సంవత్సరం పిహెచ్‌సిలో పని చేసి, ఆ విధంగా రెండు సంవత్సరాలు పని చేస్తే, ప్రాక్టికల్ ఎక్స్‌పీరియెన్సు బాగా వస్తుంది. మేనేజ్‌మెంటు టెక్నిక్స్ తెలుస్తాయి. సోషల్ యాక్టివిటీస్ కలుగుతాయి. అదే సమయంలో ప్రభుత్వం పే చేసినటువంటి కెపాసిటీ కమ్యూనికేషన్ స్కిల్స్ వస్తాయి. పేషెంట్స్‌తో అప్రోచ్ ఎలా అవ్వాలో బాగా అర్థమవుతుంది. గవర్నమెంటులో డాక్టర్సు లేరని అంటున్నారు. జిల్లా హెడ్ క్వార్టర్సులో, కమ్యూనిటీ హాస్పిటల్సులో డాక్టర్సు ఉండటం లేదు. ఈ విధంగా హౌస్ సర్జెను అయిన తర్వాత ఖచ్చితంగా వారు 2 సంవత్సరాలు పని చేయాలని, చేసినట్లయితే డాక్టర్సు కొరత ఉండదు. వ్యక్తిగతంగా కూడా ప్రాక్టీసెస్ చేయడానికి వారికి అనుభవం వస్తుంది. తర్వాత వారు పి.జి.కి వెళ్లడానికి అవకాశం కల్పించినట్లయితే, తప్పకుండా మంచి డాక్టర్సు వస్తారు.

సూపర్ స్పెషాలిటీ డిపార్టుమెంట్సు మొదలు పెట్టారు. అందరికీ తెలుసో తెలియదో దురదృష్టకరమైన విషయం, ఈ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్సులో సరైన ఎక్విప్‌మెంటు లేదు. ఒక ఎం.డి. కార్డియాలజీ పాసై వస్తే ఆ డిపార్టుమెంటులో యాంజియోగ్రాం చేసుకోడానికి ఎక్విప్‌మెంటు ఉండటం లేదు. అందుచేత ప్రొఫెసర్సు కూడా బయటకు వెళ్లి దేశం వదలి వెళ్లిపోతున్నారు. మనం డాక్టర్సు కోసం ఖర్చు పెట్టిన దంతా వృథా అయిపోతోంది. కాబట్టి దీనిని గురించి చూడవలసిందిగా కోరుతున్నాను. మనకు సూపర్ స్పెషాలిటీ డాక్టర్సు కన్నా ఎక్కువ ఎంబీబిఎస్ డాక్టర్సే కావాలి. An MBBS doctor is the one who knows something about everything. A Specialist is one who knows everything about a little thing and a Super Specialist is one, he is a specialist plus equipment. Without equipment a Super Specialist.

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్సు వల్ల పెద్దగా ఉపయోగం ఏమీ ఉండదు. కాన్‌సెప్ట్ పీపుల్ అందరూ ఏమనకుంటున్నారంటే, ట్రీట్‌మెంటుకి వచ్చే వారిలో ఎకడమిక్ స్టేటస్ సరిపోదని గవర్నమెంటు హాస్పిటల్సు, పబ్లిక్ హాస్పిటల్సు దానికే ఉన్నాయని అనుకుంటున్నాము. మీ దృష్టికి ఒక విషయం తెస్తున్నాను. లో మిడిల్, మిడిల్ మిడిల్ క్లాసు వారు వైద్యం చేయించుకోవడం కోసం చాలా కష్టపడుతున్నారు. గవర్నమెంటు హాస్పిటల్సులో వైద్యానికి కావలసిన సదుపాయాలు లేక కార్పొరేట్ హాస్పిటల్సులో వైద్యాన్ని భరించలేక మధ్యలో వారు కొట్టుమిట్టాడుతున్నారు. మనం వైద్యం పబ్లిక్ హాస్పిటలు నుంచి చేయించాలనుకుంటే, హాస్పిటల్సులో ఖచ్చితంగా 3 టైర్ సిస్టం పెట్టాలి. ఒకటి, హాస్పిటల్‌లో ఎంటర్ అయిన దగ్గర నుంచి, చివరి వరకూ ఫ్రీ సిస్టం , ఇంకోటి బి క్లాస్, జస్ట్ నో లాస్, నో ప్రాఫిట్ వైద్యం చేయాలి. ఎ క్లాసు వారికి వంద శాతం హాస్పిటల్సులో ఎక్స్‌ట్రా ఛార్జి చేయాలి. ఆ విధంగా పెడితే తప్పకుండా పబ్లిక్ హాస్పిటల్సు తప్పకుండా సర్‌వైవ్ అవుతాయి. మనం పెట్టే ప్రతి పైసా కూడా కరెక్టుగా ఉపయోగించుకోడానికి వీలవుతుంది. త్రీటెయిర్ సిస్టం వల్ల తప్పకుండా చాలా హాస్పిటల్సు సర్‌వైవ్ అయి, ఎక్కువ గవర్నమెంటుపై ఆధారపడకుండా ఉండటానికి అవకాశం ఉంటుంది. క్వాలిటీ డాక్టర్సు పెరుగుతారు. అలాగే మెడికల్ కాలేజీలలో ప్రొఫెసర్సు కూడా డాక్టర్సుగా రోగులను చూస్తారా, టీచింగు చేస్తారా, జాబ్ చేస్తారా? వారు బయట కూడా ప్రాక్టిస్ చేస్తున్నారు. నాలుగైదు గంటల కంటే ఎక్కువ టైము హాస్పిటల్సులో స్పెండ్ చేయడం లేదు. నా సూచన ఆ డాక్టర్సుకు బయట ప్రాక్టీసును బ్యాన్ చేయండి. ఖచ్చితంగా వారికి నలభై వేల రూపాయల జీతం ఇవ్వాలి. ఈ విధంగా చేసినట్లయితే, వారు తప్పకుండా హాస్పిటల్సులోనే ఎక్కువ టైము గడపడానికి అవకాశం ఉంటుంది. ఇది చాలా లోతుగా ఆలోచించి, జాగ్రత్తగా చేయాలని కోరుతున్నాను.

పీడియాట్రిక్, కార్డియాలజీ గురించి ఇక్కడ మాట్లాడేము. చాలా మంచి విషయం. కాని దురదృష్టవశాత్తు ఈ సర్జరీ చాలా కష్టమైనది. చాలా క్రిటికల్ సర్జరీ . కార్డియాలజీ సర్జరీ చాలా క్రిటికల్ అంటే, అందులో పీడియాట్రిక్ కార్డియాలజీ సర్జరీ అంటే ఇంకా కష్టం. ఆ విధంగా సేఫ్ పీడియాట్రిక్ కార్డియాలజీ హాస్పిటల్సు మన రాష్ట్రంలో మూడున్నాయి. తతిమా చోట్ల ఎక్కడా ఈ విధంగా జరగడం లేదు. ఈ మూడు హాస్పిటల్సులో సంవత్సరానికి 250 మంది చొప్పున 750 మంది పిల్లలకు ఆపరేషన్సు జరగడానికి అవకాశం ఉంది. చాలా బాగా జరుగుతున్నాయి. బయటకు వెళ్లినట్లయితే ఇంకా 6,7 వేల మంది పీడియాట్రిక్ రోగులు ఉన్నారు. వారు కనీసం రూ. వెయ్యి, 2 వేలు పెట్టుకుని హైదరాబాదు వచ్చి చూపించుకోలేని పరిస్థితులలో ఉన్నారు. ఈ కేసు లన్నిటినీ క్లియరాఫ్ చేయాలి. అంటే, హాస్పిటల్సులో కార్డియాలజీ యూనిట్ పెట్టడం చేయాలి. అలా పెట్టేందుకు ప్రతి సంవత్సరం రూ.5 కోట్లు ఖర్చు అవుతుంది. ఆ విధంగా సంవత్సరానికి ఒక హాస్పిటల్‌ను డెవలప్ చేస్తే, ఇంకో 250 మంది పిల్లలకు మనం తప్పకుండా పీడియాట్రిక్ ఆపరేషన్సు చేయడానికి అవకాశం ఉంటుంది.

హాస్పిటల్ ఎడ్మినిస్ట్రేషన్ గురించి. సీనియర్ డాక్టర్లు సూపరింటెండెంట్లుగా ఉంటున్నారు. నా సూచన ఏమిటంటే, సీనియర్ డాక్టర్లు సూపరింటెండెంట్లుగా అడ్మినిస్ట్రేషను చేస్తారా? క్లినికల్ వర్కు చేస్తారా? లేక టీచింగ్ వర్కు చేస్తారా? ఇవన్నీ చాలా కష్టం . కాబట్టి, అడ్మినిస్ట్రేషనులో పోస్టు గ్రాడ్యుయేట్సును ఫుల్ టైము పెట్టుకుంటే, తప్పకుండా అడ్మినిస్ట్రేషను బాగుంటుంది. ఈ రోజులలో డాక్టర్సుకి కూడా తెలియకపోవడం వల్ల వందమంది రోగులు వస్తే అందులో 35 మందికి ఎటువంటి జబ్బులూ ఉండవు. అది సైకలాజికల్ ప్రాబ్లెం. ఖచ్చితంగా నూటికి 1/3 వంతుల మంది అలా ఉంటారు. నలభై మందికి చాలా మైనర్ ఎలిమెంట్సు ఉంటాయి. వీరికి ట్రీట్‌మెంటు ఇచ్చినా ఇవ్వకపోయినా తగ్గిపోతుంది. 75 మంది అలా పోతే, తప్పకుండా క్రానిక్ డిసీజెస్ 5 మందికి ఉంటాయి. అందులో ఒకరికి మనం ఏం చేసినా లాభం లేదు. 80 మంది గురించి మనం పట్టించుకోవలసిన అవసరం లేదు. కాకపోతే, ఉన్న 20 మందిలో 15 మందికి తప్పకుండా జనరల్ ప్రాక్టీషనర్ కావాలి. నలుగురికి స్పెషల్ ప్రాక్టీషనర్ కావాలి. సూపర్ స్పెషాలిటీ ప్రాక్టీషనర్ కావలసినది ఒక్కరికి మాత్రమే. దీని వల్ల మనకు ఎంబిబిఎస్ డాక్టర్సే ఎక్కువ కావాలి. సూపర్ స్పెషాలిటీ వాళ్ల మీద ఆధారపడకుండా ఉండాలని మీకు తెలియజేస్తున్నాను.

హాస్పిటల్సులో రీసెర్చి చాలా తగ్గిపోయింది. ఈ విషయమై ఏ గవర్నమెంటూ పట్టించుకోవడం లేదు. ప్రిన్సిపల్ సూపరింటెండెంట్ కూర్చుని ఈ రీసెర్చి విషయాన్ని చూడాలి. ఈ రోజు ఎయిడ్స్ చాలా ఎక్కువ ఉంది. దానికి చాలా ఖర్చు పెట్టాలి. దానికి సంబంధించి, వెంటనే శ్రద్ధ తీసుకోవాలని కోరుకుంటున్నాను.

మ.1.00

Vaidya Vidhana Parishad hospitals are the main hospitals. మెడికల్ కాలేజెస్ చూస్తే They are the only factories to produce the docotors. నేను ఏమి అంటున్నాను అంటే process of the technicians are there and the patients are only either the books or the tools. 70% of the patients అందరు వైద్య విధాన పరిషత్తులోనే తీసుకుంటారు. వాటిని చాలా బాగా డెవలప్ చేయవలసిన అవసరం చాలా ఎక్కువగా వున్నది. దీని గురించి ఎక్కువ ఆలోచించమంటున్నాను. వైద్య విధాన పరిషత్తులో డెఫినెట్‌గా బ్లండ్ బ్యాంక్ ఖచ్చితంగా ఉండితీరాలి . చాలా రిప్రజన్సు వచ్చినాయి. అంబులెన్సు సర్వీసెస్ వాటికి తప్పకుండా ఇచ్చి తీరాలి. వైద్య విధాన పరిషత్తులో హాస్పటల్స్‌కు నర్సింగ్ స్కూల్ ఎటాచ్ చేయండి, మీకు తెలుసు, తెలియదని కాదు లాస్టు 30, 40 సంవత్సరాల నుంచి ఎక్కడ నర్సింగ్ ట్రైనింగ్ ఇస్తున్నారో అక్కడ నర్సింగ్ స్కూలు లేదు. ఒకటే రూమ్ వుంటుంది, అదే హాస్పటల్, అదే స్కూల్ రూమ్, వారికి ఎక్విప్‌మెంటు వుండదు, ఏమి ఉండదు. అట్లాగనే నర్సెస్ తయారు అవుతున్నారు, అట్లా మంచిది కాదు. నర్సింగ్ స్కూల్ ఎక్కడ పెడతారో అక్కడ మంచి ఫెసిలిటిస్ హాస్పటలకు నర్సింగ్ కూడా ఇవ్వండి. ఒకసారి నిజంగా చెక్ చేసినట్లయితే 80 శాతం నర్సింగ్‌కి సంబంధించి ఎక్కడా ఫెసిలిటిస్ లేవు. అది కూడా ఆలోచించమని కోరుతున్నాను. అట్లాగే యూజర్సు చార్జెస్ గురించి

కృష్ణార్జునచౌదరిగారు చెప్పారు, ఎవరి అభిప్రాయలు వారికి ఉంటాయి. నేను యూజర్సు చార్జీస్‌చాలా మంచిదని ఖచ్చితంగా చెబుతున్నాను. దానికి కారణం రోగికి బాధ్యత పెరుగుతుంది. ప్రభుత్వం చేసే ప్రతి ఖర్చు సద్వినియోగం అవుతుంది దాంట్లో . ఇవాళ 1800 కోట్ల రూపాయల ఖర్చు పెడుతున్నారు, ఒ.పి. టిక్కెట్టు ఒక రూపాయి వసూలు చేస్తే కోటి రూపాయలు దాకా వసూలు చేయవచ్చు. ఒ.పి. టిక్కెట్టు తరువాత రోజు చాలా జాగ్రర్తగా తీసుకొని వస్తాడు. ఒ.పి. టిక్కెట్టు మీద డాక్టర్ డైయాగ్నిసెస్ రాస్తారు, ఇచ్చిన మందులు రాస్తారు, సిమ్‌టమ్స్ రాస్తారు, సైన్సు రాస్తారు, దాని మీద లేకపోతే ఒ.పి. టిక్కెట్టు పారేస్తాడు, తరువాత రోజు ఏమి అయిందో డాక్టరుకు కూడా తెలియడం లేదు. ఇవ్వాళ ప్రభుత్వ హాస్పటల్సులో సూదులు కావాలంటే ఇవ్వడం లేదు. ఒకే సూదిని చాలసార్లు వాడేవారు. దానివల్లనే ఎయిడ్స్ ఎక్కువ అవుతుంది. యూజర్సు చార్జీస్‌తో ఆ పేషెంటు సిరంజి తీసుకొని బయటపెట్టవచ్చు అది చాలా ముఖ్యమైనది. అలాగే ఎక్విప్‌మెంటు రిపేర్సు ఏమైనా వచ్చినట్లయితే యూజర్సు చార్జీస్‌లో ఎక్విప్‌మెంటు రిపేర్సు అన్ని తీసుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి దాని గురించి వెయిట్ చేయవలసిన అవసరం ఉండదు. అలాగా ఎమర్జన్సీ కిట్సు ప్రయిమరీ ఆసుపత్రిలో సెకండరీ కేర్ ఆస్పటల్సులో కాని జిల్లా ఆసుపత్రులకు పంపించాలంటే వాళ్ల దగ్గర డబ్బులు ఉండడంలేదు. యూజర్సు చార్జీస్‌లో నుంచి తీసుకొని ప్రాక్టీస్ చార్జీస్ ఇచ్చి పంపిస్తున్నారు. ఆ రకంగానే యూజర్సుచార్జీస్ చాల బాగా ఉపయోగపడుతున్నాయి. ఎవరికి కూడా ఎక్కువ బాధ అనిపించడం లేదు. దీనిగురించి మళ్లీ ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. డాక్టర్సు అందరికి ఖచ్చితంగా 3 సంవత్సరాలకు ఒకసారి రిఫ్రెష్ కోర్సు పెట్టండి. ఇది చాలా ముఖ్యమైనది. బికాజ్ చాలా టెక్నాలజి ఇంప్రూవ్ అయిపోతున్నది. రిఫ్రెష్ కోర్సు పెడితే బాగుంటుందని నేను అంటున్నాను. న్యూ మెడికల్ కాలేజిలు వస్తున్నాయి. మెడికల్ కాలేజిలకు పర్మిషన్ ఇచ్చారు. ఫ్యాకల్టీ గురించి చూడండి. ఇవాళ ఫ్యాకల్టీ లేని చాలా మెడికల్ కాలేజీస్ ఉన్నాయి. ఒకే డాక్టర్ చాలా చోట్ల పనిచేస్తున్నట్లు చూపించారు. మెడికల్ కౌన్సిల్ డిగ్రీ తీసుకొని తరువాత పర్మిషన్ ఇవ్వాలి, మళ్లీ ప్రాక్టీస్ చేసుకోడానికి 5 సంవత్సరాల వరకు, అందుచేత ఫ్యాకల్టి సరిగా లేకుండా మెడికల్ కాలేజిలు స్టార్టు చేస్తే ఫ్యూచర్ పాపులేషన్ డిఫనెట్‌గా బాధపడుతుంది. ఇట్లాగనే కాస్టు ఆఫ్ ద ట్రిట్‌మెంటు గురించి చెబుతున్నాను. ఒక అర్బన్ హెల్త్ సెంటర్లో దగ్గర దగ్గర ఒక పేషెంటుకు 50 రూపాయలు ఖర్చు పెడుతున్నాము. అదే ప్రయిమరీ హెల్త్ సెంటర్లో వచ్చేటప్పటికి ఒక పేషెంటుకు 120 రూపాయలు ఖర్చు పెడుతున్నాము. జిల్లా ఆసుపత్రులకు, గవర్నమెంటు ఆసుపత్రులలో ఒక్కొక పేషెంటుకు 500 రూపాయలు ఖర్చు పెడుతున్నాము. అదే ఒక క్యాన్సర్ ఆసుపత్రిలో ఒక్కొక పేషెంటుకు 4 వేల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. నిమ్స్ దగ్గరకు వచ్చేటప్పుడు టోటల్‌గా తీసుకొంటే ఒక పేషెంటుకు 20 వేల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. ఒక మెడికల్ కాలేజి స్టూడెంటును తయారు చేయడానికి 10 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. వాళ్ల అందరినీ తయారు చేసి వాళ్లు పని చేయడానికి కావలసిన సదుపాయలు కలుగచేయకపోవడం మూలానీ వాళ్లు అందరు బయటకు వెళ్లి పోతున్నారు. ఆస్ట్రేలియా, అమెరికా, కెనడా,ఇంగ్లాండ్ మనం చేసిన ప్రాడక్టు వాళ్లు వాడుకుంటున్నారు. ఇది ఎంత నష్టం జరుగుతుందో చూడండి. అందుచేత ఫెసిలిటిస్ ప్రతి ఆస్పటల్‌కు కూడా పెంచినట్లయితే చాలా బాగుంటుంది. ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. పేషెంట్సు చాలా సఫర్ అవుతున్న విషయం నిజమే. డబ్బులేని వాడికి మెడికల్ వైద్యం అందించాలంటే , చాలామంది హాస్పటల్ లోపలకు వచ్చిన డబ్బు ఉన్నవాళ్లు డబ్బు లేని వాళ్లుగా అయిపోతున్నారు. ఆసుపత్రిలో ఊరకనే వైద్యం చేయించుకొని నిమ్స్‌లో కాని ఎక్కడైనా బయటకు వేళ్లేటప్పుడు చక్కగా 5 లక్షల రూపాయల కార్లో వాళ్లు పోతున్నారు. ఇటువంటివి అరికట్టమంటున్నాను. ఖచ్చితంగా కొంత పే ట్రాఫిక్ కూడా ఉండితీరాలి. నిజంగానే డబ్బులేని వాళ్లకి కరక్టుగా వైద్యం అందడంలేదు. వాళ్లల్లో నిస్పృహా అభద్రతాభావం ఎక్కువ అయిపోయింది అనుమానాలు కూడా ఎక్కువ అయినాయి. సంతృప్తి అనేది చేయడం లేదు. పూర్తిగా ఫ్రీగా ఇస్తున్నా కూడా చాలా మంచిది కాదు. ఎటలీస్టు వాళ్ల దగ్గర ఒక్క రూపాయి చార్జీ చేయండి అది కరెక్టు అంటున్నాను. లాస్టు టైము తెలుగుదేశం ప్రభుత్వం విజన్ 2020 కార్యక్రమం పెట్టింది. టోటల్‌గా అవి అన్ని కూడా చేయడం జరిగింది. ఆసుపత్రులు అప్‌గ్రేడ్ చేశారు, 840 భవనాలు అధునాతనం చేశారు, 400 ఆసుపత్రులకు మరమత్తులు చేశారు, 186 కొత్త ఆసుపత్రులు మంజూరు చేశారు. 470 ఆసుపత్రులు 24 గంటలు పనిచేసేటట్లు చేశారు. 159 భవనాలు డబ్బు ఖర్చుపెట్టిచేశారు. ఒ.పి. పెరిగింది.ఐ.టి. పెరిగింది సర్జరీస్ కూడా పెరిగాయి ఇవి అన్ని చూస్తే నేను ప్రభుత్వాన్ని ఎవరిని విమర్శించడం లేదు. లాస్టు 30,40 సంవత్సరాల నుంచి

డిఫెక్టు ఉంది. ప్రభుత్వం ఆరోగ్యం మీద డబ్బు ఖర్చు పెడుతున్నది. ప్రతి ఖర్చుకి మనం అందించే సేవలు ఎక్కడా పొంతన ఉండడం లేదు. అందుచేత జాగ్రర్తగా పరిరక్షించాల్సిన బాధ్యత మనదే, దీని గురించి డాక్టర్సు, నర్సులు కోఆర్డినేషన్ ఉండేటట్లు ఎక్విప్‌మెంటు ఎప్పుడు వర్కింగ్ కండిషన్లో ఉండేటట్లు ఇన్‌స్ట్యూషన్సు సూపర్‌వైజ్ చేసేటట్లు , డాక్టర్సు సూపర్‌విజన్ ఉన్నట్లయితే ఇన్‌స్ట్యూషన్సు కరెక్టు అయిపోతాయి. ఇప్పుడు ఉన్న ఫెసిలిటిస్ సూపర్‌విజన్ సరిగా లేక ఈ ప్రాబ్లమ్ వచ్చింది. పేషెంటును కూడా కొంత రెస్పాన్సుబిల్టి పెట్టాలని కోరుకుంటున్నాను. విజయవాడ ఆస్పటలను నిమ్స్ ఆసుపత్రిలాగాచేయాలి. ఎన్‌టిఆర్ యూనవర్శిటికి హాస్పటల్ లేదు విజయవాడ హాస్పటల్‌ను ఎటాచ్ చేసినట్లుయితే అటువైపు నుంచే వచ్చే వాళ్లు హైద్రాబాదు రావలసిన అవసరం లేదు. అట్లాగే సాధ్యమైనంత త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రిగారు ఆరోగ్యశాఖ మంత్రిని తొందరగా నియమించినట్లయితే చాలా విషయాలు చెప్పవచ్చు ని నేను కోరుకుంటున్నాను. డాక్టర్సు అందరితోటి ఒక మీటింగ్ పెడితే బాగుంటుంది ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

చైర్మన్: గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడతామని పేర్లు ఇచ్చినారు. ఇప్పుడు చాలా చాలా విషయాలు చెప్పారు. మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత క్లారిఫికేషన్సు అడగండి.

మ.1.10

ఛైర్మన్: రిపిటీషన్ ఉంటుందిగాని క్రొత్త విషయాలను చెప్పటంలేదు. దయచేసి ఒక్క నిమిషం నా మాట వినండి. మాట వింటే మీకేమిపోతుంది? గవర్నమెంట్ హాస్పటల్స్‌లో ఏమేమి ఫెసిలిటీస్ కావాలో అది చెప్పాలి. అదికాకుండా బడ్జెట్‌పైన మాట్లాడినట్లు, డిమాండ్స్‌పైన మాట్లాడినట్లు ఉపన్యాసాలు ఇస్తున్నారు. దానివలన ప్రయోజనం ఉండదు. ఏమి ఉన్నాయి, ఏమి చేస్తున్నాము అనేది గవర్నమెంట్ చెబుతుంది. ఆ తరువాత మీరు అడగవచ్చు.

శ్రీ చాడా వెంకటరెడ్డి: గవర్నమెంట్ చెప్పేదేదో స్టేట్‌మెంట్‌లోనే చెప్పింది.

ఛైర్మన్: జవాబు తృప్తికరంగా అవసరం లేదనుకుంటే మాట్లాడండి. ఆఖరి నిమిషంలో రెండు నిమిషాలు చెప్పి పోతారు. నేను చెప్పేది మీరు వినండి. పదిమందికి ఇవ్వాలి. పదిమంది మాట్లాడాలంటే పది అర్ధగంటలు 5 గంటలు అవుతుంది.

శ్రీ చాడా వెంకటరెడ్డి: పార్టీలవారీగా ఇవ్వాలి కదా సర్?

ఛైర్మన్: మీ ఇష్టం, మాట్లాడండి. నా ఒక్క మాట వినండి. మిస్‌యూజ్ చేయవద్దు. ఎవరైనా చెప్పిన మాటలు చెప్పకుండా క్రొత్త మాటలు చెప్పండి.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్: అధ్యక్షా, ఈనాడు బడుగు, బలహీన, నిరుపేదవర్గాల ప్రజలకు సంబంధించి దేశంలో వారందరికీ వైద్య సదుపాయం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ హాస్పటల్స్ ఏర్పాటుచేయటం జరిగింది. వాస్తవానికి మన ప్రభుత్వ హాస్పటల్స్ ఏవిధంగా పనిచేస్తున్నాయో మనకు తెలుసు. చాలా దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాము. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి రెండు, మూడు హాస్పటల్స్‌కు ఒక్కొక్క డాక్టర్ చొప్పున ఉండటం మూలంగా చాలా ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఎ.ఎన్.ఎమ్.లు మరియు సిబ్బంది కొరత కూడా తీవ్రంగా ఉన్నది. దాని కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అనేకమంది పేదవారికి వైద్య సదుపాయాలు అందటంలేదు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది ఉన్నచోట ఎ.ఎన్.ఎమ్.లు మొదలగువారు అనేక సంవత్సరాలనుండి ఒకచోటే పనిచేస్తూండటంవలన డాక్టర్లకు, వారికి మధ్య సమన్వయం లోపిస్తోంది. ఈ సిబ్బంది ఎక్కువ రోజులు ఒకేచోట ఉండటంవలన ఒకరి కంట్రోల్‌లో ఒకరు ఉండటంలేదు. సంవత్సరం, రెండు సంవత్సరాల తరువాత వారిని ట్రాన్స్‌ఫర్ చేయటం, ఒక హాస్పటల్‌నుండి మరొక హాస్పటల్‌కు పంపించటం చేసినట్లయితే బాగుంటుంది. ఈ దిశలో ప్రభుత్వం ఆలోచనచేయాలి.

ఫ్యామిలీ ప్లానింగ్ అవసరాన్నిగురించి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండే డాక్టర్లు, సిబ్బంది ప్రచారంచేయకపోవడంవలన వెనుకబడిన ప్రాంతాలు, ముఖ్యంగా మావంటి గిరిజనప్రాంతాలలో అవగాహనలేక అనేకమంది పిల్లలను కని పెంచి పోషించిలేని పరిస్థితుల్లో ఆడపిల్లలను అమ్ముకుంటున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ట్రైబల్స్ ఎక్కువమంది ఉన్నటువంటి మావంటి నియోజకవర్గాలలో ఈ సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. ఆరోగ్య సిబ్బంది గిరిజనతండాలలో తిరిగి ఫ్యామిలీ ప్లానింగ్ ఆవశ్యకతను తెలియచేసే ప్రచారంచేయటంద్వారా వారిలో ఎవేర్‌నెస్ తీసుకువచ్చి దీనిని కంట్రోల్‌చేయాలి. ఆపరేషన్స్ చేయించుకున్నవారికి ప్రభుత్వపరంగా ప్రోత్సహకాలను ఇచ్చి ప్రోత్సహించటంద్వారా ఈ సమస్యను పరిష్కరించటానికి అవకాశం ఉన్నది.

గిరిజనులు ఎక్కువగా ఉండే గిరిజన ప్రాంతాల్లో వారిని పట్టించుకునే నాథుడే లేరు. హాస్పటల్స్‌లో డాక్టర్స్, నర్సులు ఉండరు. ఎ.ఎన్.ఎమ్.లు కూడా స్థానిక గ్రామాల్లో ఉండకపోవటంవలన అనేకమైన ఇబ్బందులకు గురవుతున్నారు. పి.హెచ్.సి.లలో మందుల కొరత చాలా తీవ్రంగా ఉన్నది. కనీసం కుక్కకాటుకు, పాముకాటులకు సంబంధించిన మందులు కూడా లేవు. గ్రామాల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం ప్రతి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచుతూనే ఉన్నది. గత బడ్జెట్‌కు, ఈ బడ్జెట్‌కు పోలిస్తే రూ.100 కోట్లనుండి రూ.120 కోట్లకు కేటాయింపులు పెంచినప్పటికీ మందులు ఎందుకు సప్లై కావటంలేదో తెలియదు. గ్రామీణ ప్రాం తాల్లో కూడా ప్రభుత్వ హాస్పటల్స్‌కు ఎందుకు వెళ్లటంలేదో ఒక్కసారి ఆలోచించాలి. పి.హెచ్.సి.లలో కనీసం బి.పి. చెక్‌చేసే పరికరాలుగాని, కంట్రోల్‌చేసే మందులుగాని లేకపోవటంవలన ఎటువంటి దారుణమైన పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నాయో ఒక్కసారి ఆలోచించాలి.

ఎయిడ్స్‌కు సంబంధించిన గణాంకాలను ఒక్కసారి పరిశీలిస్తే భారతదేశం మొత్తంలో 46 లక్షలమంది ఎయిడ్స్ రోగులు ఉండగా ఒక్క ఆంధ్రరాష్ట్రంలోనే 4 లక్షలకు పైబడి వీరు ఉన్నారని సర్వేలు చెబుతున్నాయి. అటువంటి ఎయిడ్స్ పరీక్షలు నిర్వహించటానికి పి.హెచ్.సి.లలో సరైన పరీక్షా పరికరాలు లేవు. ఎయిడ్స్ కిట్స్‌ను సరఫరాచేయటంద్వారా గ్రామీణ ప్రాంతాలలో వారిని ఆదుకోవలసిన అవసరం ఉన్నది. అదేవిధంగా పి.హెచ్.సి.లలో పనిచేసే డాక్టర్స్‌కు ఇన్‌సర్వీస్ ట్రైనింగ్ ఇప్పించటంద్వారా, క్రొత్తక్రొత్త వ్యాధులకు సంబంధించిన ట్రైనింగ్ ఇప్పించటంద్వారా, మహిళలకు సంబంధించి గైనకాలజీలో, అదేవిధంగా పిల్లలకు సంబంధించిన ఇన్‌సర్వీస్ ట్రైనింగ్ ఇప్పించటంద్వారా మెరుగైన ఫలితాలను సాధించటానికి అవకాశం ఉంటుంది.

గత ప్రభుత్వం విధించిన యూజర్ ఛార్జెస్‌ను క్రొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రద్దుచేయటం సంతోషకరమైన పరిణామం. యూజర్ ఛార్జెస్‌ను రద్దుచేసిన తరువాత ప్రభుత్వం హాస్పటల్స్ మెయింటెనెన్స్ కోసంగాని, పరిశుభ్రత కోసంగాని బడ్జెట్‌ను అధికంగా కేటాయించాలి. వాస్తవంగా చూస్తే హాస్పటల్స్‌లో ఎప్పుడు చూసినా ఏదో ఒక ఎక్విప్‌మెంట్ రిపెయిర్‌లోనే ఉంటుంది. ఎక్స్‌రే, ఎండోస్కోపి లేక మరొక ఎక్విప్‌మెంట్‌గాని ఎప్పుడూ రిపెయిర్‌లోనే ఉంటుంది.

ఈ హాస్పటల్‌లో చేయించుకునే టెస్ట్‌లకు, బయట చేయించుకునే టెస్ట్‌లకు తేడా వస్తోంది. నిర్లక్ష్య ధోరణి ప్రబలుతోంది. హాస్పటల్స్‌లో పనిచేస్తున్న వీరిపై నిఘాపెట్టాలి.

ప్రభుత్వ హాస్పటల్స్‌లో కొంచెం కూడా పారిశుభ్రత కన్పించదు. ఉస్మానియా హాస్పటల్‌కు పేషెంట్ వెంట వెళ్లేవారు వచ్చేప్పటికి వారు పేషెంట్స్‌గా వస్తారు. నీట్‌నెస్‌గాని, క్లీన్లీనెస్‌గాని ఉండటంలేదు. ఇటువంటి వాటిపై శ్రద్ధపెట్టాలి. గ్రామీణ ప్రాంతాల్లో, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో అనేకమంది డాక్టర్లు పెద్దపెద్ద సర్జరీలు ఆ హాస్పటల్స్‌లోనే నిర్వహిస్తూ అనేకమంది మహిళల, పురుషు మరణాలకు కారణమౌతున్నారు. వీరిమీద నిఘాపెట్టాలి. బోగస్ డాక్టర్స్‌మీద కఠిన చర్యలు తీసుకోవాలి. మా దేవరకొండ కాన్‌స్టిట్యుయెన్సీ మల్లేపల్లి చౌరాస్తావద్ద ఒక ఆర్.ఎమ్.పి. డాక్టర్ ఆపరేషన్ నిర్వహించిన సందర్భంలో పేషెంట్ మృత్యువాత పడినందున ఎంతోమంది మహిళలు దాడిచేసి పోలీసుకేసు పెట్టిన సంగతి తెలిసినదే. సివిల్ హాస్పటల్స్‌లో కూడా ఈమధ్య కాలంలో చూస్తున్నాము. ఏదైనా యాక్సిడెంట్స్ జరిగినప్పుడు ప్రభుత్వ హాస్పటల్‌కు తీసుకువచ్చిన సందర్భంలో పేషెంట్ మృత్యువాతపడితే, పేషెంట్‌కు అన్యాయం జరిగితే ఆ పేషెంట్‌తోపాటు వచ్చిన వారందరూ ఆ హాస్పటల్‌పై పడటం, డాక్టర్స్‌ను కొట్టడం జరుగుతోంది. గాంధీ హాస్పటల్‌లో నిన్నమొన్న జరిగిన సంఘటన మనకు తెలిసినదే. డాక్టర్స్‌ను కాపాడటం కోసం, ఎలాంటి అల్లర్లు జరగకుండా ఉండటానికై సెక్యూరిటీని ఏర్పాటుచేయాలి.

ఉస్మానియా హాస్పటల్‌లో సిక్‌నెస్ ఫండ్ రూ.50 లక్షలు ఇప్పటివరకు ఖర్చుపెట్టలేదనేది మాకున్న సమాచారం. ప్రభుత్వం దీనిని ఎందుకు ఖర్చుపెట్టటంలేదు? దానికిగల కారణాలు ఏమిటి? ఇది వాస్తవమా, కాదా అనేది మంత్రివర్యులు చెప్పాలి. ఆ రూ.50 లక్షలతో హాస్పటల్‌కు సంబంధించిన ఎక్విప్‌మెంట్ రిపెయిర్ చేయించటానికి, కొనటానికి అవకాశం ఉంది కాబట్టి ఆవిధంగా చేయాలని కోరుతున్నాను.

మ.1.20

అదేవిధంగా అధ్యక్షా, కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ మండంలో ఒక ప్రభుత్వ హస్పిటల్ వుంది. అక్కడ పోస్ట్‌మార్టం చేయడం కోసం మార్చురీ గదులు మరియు అన్ని సౌకర్యాలున్నాయి. కాని ఏం లాభం? ఇన్ని సౌకర్యాలున్నప్పటికీ అక్కడ పోస్ట్‌మార్టం జరిపే అవకాశం లేకుండా చేశారు. దానికి కారణం డాక్టర్లు లేకపోవడమే. ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి పరిస్థితులు ఎన్ని చోట్ల వున్నాయో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలోనూ మరియు గ్రామీణ ప్రాంతాలలోనూ వున్న పి హెచ్ సిలకు సంబంధించి సౌకర్యాలు కల్పించే విషయంలోనూ, డాక్టర్ల కొరత విషయంలోనూ ఎప్పటికప్పుడు నిఘా వేసి ఎలాంటి సమస్యలు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవలసిన అవసరముందని మంత్రి గారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యుల నుంచి అంతరాయం )

చైర్మన్: మీరు కొంచెం నేను చెప్పేది వినండి దయచేసి....... దీనిపై గవర్నమెంటు రిప్లై ఇవ్వాల్సి వుంది. ఇదంతా ఒకటిన్నరకల్లా అయిపోవాలి. ఇప్పుడు 1. 20 అయ్యింది. ఇంకా పది నిమిషాలే వుంది. ఎట్లా అయిపోతుంది? నేను అడ్జర్న్ చేస్తే పర్పస్ ఎట్లా సర్వ్ అవుతుంది? వాళ్లు కూర్చోడానికి సిద్ధంగా లేరు. ఎట్లా? అందువల్ల నేను చెప్పేది వినండి.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Sir, You should have fixed time for each party at the beginning, itself.

چیرمین۔ آپ جو بول رہے ہیں مجھے سمجھنے دو ۔

جناب اکبر الدین اویسی ۔ Debate شروع ہونے سے پہلے وقت کا تعین کریں ۔

چیرمین ۔ میں وقت کا تعین کرنے تیار ہوں ۔

---

మీరు పదిమంది ఒకేసారి మాట్లాడితే నేనేమి చేయగలను? నేను మీకు చెప్పడానికి సిద్ధంగా వున్నాను. మీరేమి చెప్పినా వినడానికి కూడా సిద్ధంగా వున్నాను. కాని గడబిడ చేస్తే ఎలా? మీరేమైనా మాట్లాడాలంటే ఒకరి తరువాత ఒకరు మాట్లాడండి. కొత్త పాయింట్స్ వుంటే చెప్పండి. ఉపన్యాసాలు చెబితే లాభం లేదు. అవి వినడానికి అందరికీ విసుగొస్తుంది. కాబట్టి మీరేమైనా సలహాలు సూచనలు ఇవ్వదలచుకుంటే ఒక్కొక్కరికి రెండు నిమిషాలు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాను. కాబట్టి ఈ రెండు నిమిషాలకే స్టిక్ అయి వుండాలి. రెండు నిమిషాల్లో చెప్పవలసిన సూచనలు చెప్పండి. హాస్పిటల్స్‌లో వున్న సమస్యల గురించి, దానిపైన ఏమైనా రెమిడీ వుంటే చెప్పండి. ఒక్కొక్కరు రెండు నిమిషాలకంటే ఎక్కువ టైం తీసుకోకుండా మాట్లాడతామంటే నేను టైం ఇస్తాను.

جناب اکبر الدین اویسی ۔ Clarification کیلئے وقت دیں ۔

---

డా. కె. నగేష్ (ఆలేరు): అధ్యక్షా, ఈ మెడికల్ వ్యవస్థ అంగాంగం కుళ్లిపోయింది. ఈ కుళ్లిపోయిన వ్యవస్థమీద మలాము రుద్ది చాలా చక్కగా వుందని ఒక్కొక్క అంగాన్ని ప్రదర్శించుకోవడం కోసం గత 15/20 సంవత్సరాల్లో ఈ వ్యవస్థను చాలా భయంకరంగా తయారు చేయడం జరిగింది. దీనిని మీరు రెండు మూడు నిమిషాల్లో మాట్లాడమంటే సరిపోదు. నేను ఖచ్చితంగా గతంలో వున్న సమస్యల గురించి సూచనలు తప్ప వేరేమీ మాట్లాడను. దీనిలో.... ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ వారు, తెలుగుదేశం నాయకులు ఈ మెడికల్ వ్యవస్థను నాశనం చేశారు అధ్యక్షా.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

మీరు వినాలి....... దయచేసి మమ్మల్ని అడ్డుకోవద్దు...... నేను అన్నీ చూశాను కాబట్టి చెబుతున్నాను. దయచేసి వాస్తవాల్ని గ్రహించండి. ఈ రాష్ట్రంలో డాక్టర్లను పని చేయకుండా 1987లో అధికారంలో వున్న పార్టీ ప్రభుత్వం 374 జి ఒ తెచ్చి.......

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం )

ఏ డాక్టర్ కూడా ప్రభుత్వ సర్వీసులో చేరకుండా ఆనాటి ప్రభుత్వం వ్యవహరించింది అధ్యక్షా, అప్పటి నుండి జాయిన్ కాని డాక్టర్లు ఇప్పటిదాకా కూడా సర్వీసులో చేరకుండానే........ తొమ్మిది వేల డాక్టర్లను రిక్రూట్ చేసినప్పటికీ 68 శాతం డాక్టర్లు లీవులు పెట్టి పోయారు అధ్యక్షా. దానికి కారణం ఈ 374 జి ఒ నే అధ్యక్షా. ఈ జి ఒ ప్రకారం నాన్ ప్రాక్టీసింగ్ అలవెన్స్ రాదు. హెచ్ ఆర్ ఎ 15 శాతం రాదు. నాన్ ప్రాక్టిసింగ్ అలవెన్స్ 25 శాతం రాదు. అదేవిధంగా వారికి రావలసిన పెన్షన్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్..... ఇవి కూడా రావు. అధ్యక్షా, ఇవి బలమైన కారణాలు. కాబట్టే నేను ఖచ్చితంగా చెప్పగలుగుతున్నాను. ప్రూవ్ చేయడానికి వీలుగా జి ఒ లతోసహా ఇస్తాను. అదేవిధంగా దాని తరువాత హాస్పిటల్ బిల్డింగ్స్‌ను దాదాపు రు.660 కోట్లు వర్ల్డ్ బ్యాంకు నుండి అప్పు

తెచ్చిన డబ్బుతో కట్టారు. ఆ డబ్బుతో కమీషన్ల కోసం బిల్డింగులు కట్టారు. దాని తరువాత20/30 ఏరియా హాస్పిటల్స్‌ను ఐదు సంవత్సరాలకు లీజ్‌కు ఇవ్వడం కోసం ఒక జి ఒ తీశారు. దాని తరువాత అన్ని ఏరియా హాస్పిటల్స్ లోనూ, దాని చుట్టుపక్కలనున్న హాస్పిటల్స్‌లోనూ ఒక్క డెలివరీ కూడా అయ్యేందుకు వీల్లేని పరిస్థితి తీసుకొచ్చారు. కేవలం ఒక్క జి ఎం హెచ్ లోనే 16 వేల డెలివరీలు జరిగాయి తప్ప మిగతా హాస్పిటల్‌లో డెలివరీ కేసులు రావడం లేదు. దానికి కారణం చెబుతున్నాను. ఈ వ్యవస్థ కునారిల్లడం కోసమే అప్పటి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పేరుకు తెలుగుదేశం ప్రభుత్వం కాని అంతా ఇంగ్లీషు మయమై పోయింది. ఇంగ్లీష్ మయం చేశారు తప్ప లాభం జరగలేదని మీకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా మా తోటి డాక్టర్ చెప్పింది మీకు చెబుతున్నాను. ఇంకా మీకు పేదవారి మీద కనికరం లేదు. పేదవారంటే ఒక పక్క మీకు ఇష్టం లేదు. ఇంకా యూజర్స్ ఛార్జెస్ అంటున్నారు. కార్పోరేట్ సెటప్ అంటున్నారు. త్రీ టైర్ సిస్టం అంటున్నారు. యూజర్స్ ఛార్జెస్ పెంచాలంటున్నారు. దయచేసి ఇకనైనా మీ ప్రభుత్వం ఓడిపోయిన తరువాతైనా పేదవారిని కనికరించండి. దేశంలో ఎవరూ కూడా డాక్టర్ ముఖ్యమంత్రిగా లేరు. కాని మన ముఖ్యమంత్రి గారున్నారు. మీరు రాష్ట్ర ప్రజలకు నిజంగా సలహాలు ఇచ్చినట్లయితే మంచి సహకారం అందుతుంది. వై. ఎస్.రాజశేఖర రెడ్డి గారికి మంచి పేరు వస్తుందని నేను మనవి చేస్తున్నాను. అంతే కాకుండా.....

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం )

అదేవిధంగా మెడికల్ కౌన్సిల్‌ను ఎంత దారుణమైన స్థితికి తీసుకువచ్చారంటే 1985లో మీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు ఓపెన్‌గా చెబుతున్నాను అధ్యక్షా...... ప్రైవేట్ మెడికల్ కాలేజీల కోసం దానిని ఇష్టమొచ్చినట్లు వాడుకున్నారు. ఈ ప్రైవేట్ మెడికల్ కాలేజీల కోసం నా జీవితం రాజకీయాల్లోకి రావడం కోసం అప్పటి నుండి నేను విద్యార్థి నాయకుడిగా వుండి..... ఇదివరలో గత ప్రభుత్వం చేసిన అవకతవకలపై పోరాడి గత ప్రభుత్వాన్ని పడగొట్టడంలో మీతో పాటు వున్న వ్యక్తినే కాబట్టి ఈ వాస్తవాలు గ్రహించాలని మనవి చేస్తున్నాను. 1985లో సిద్ధార్థ మెడికల్ కాలేజీ పెట్టి దానికి అటాచ్‌మెంట్ ఇవ్వడం కోసం తెలంగాణాలో వున్న వారికి అన్యాయం జరిగే విధంగా జిఒ తీసుకొచ్చి 85:15 రేషియోలో అడ్డదోవన పెట్టడం కోసం అక్కడ ఒక యూనివర్సిటీ పెట్టారు. అక్కడ యూనివర్సిటిలో ఒక క్యాంప్ ఆఫీసు, రెండు గదులు తప్ప అక్కడేమీ లేదు. కాలేజీ యూనివర్సిటీ కావాలంటే కాలేజీకి అనుబంధంగా కాలేజీ వుండాలి. రీసర్చ్ సెంటర్ వుండాలి. లేకుంటే హాస్పిటల్ వుండాలి. ఈ రెండూ కూడా విజయవాడలో లేవు. ఎన్టీ ఆర్ ఘాట్ ఇక్కడుంది. ఎన్టీఆర్ గార్డెన్స్ ఇక్కడుంది. ఎన్టీఆర్ సమాధి ఇక్కడే వుంది. ఎన్టీఆర్ స్టేడియం ఇక్కడే వుంది. కాని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మాత్రం విజయవాడకు పోయింది అధ్యక్షా. నేను అడిగేదేమంటే ఎన్టీఆర్ పేరు ఇక్కడే పెట్టుకోండి. ఇక్కడే హాస్పిటల్ వుంది. ఆయుర్వేద వుంది. హోమియో వుంది. యునాని వుంది. సిద్ధ వుంది. నేచర్ క్యూర్ వుంది. అన్నిరకాలైన మెడికల్ సిస్టమ్స్ ఇక్కడున్నాయి. కాబట్టి .... దానికి ఆల్‌రెడీ మా ఉస్మానియా కాలేజీలో జాగా వుంది. లేదంటే గాంధి మెడికల్ కాలేజీలో ఇప్పుడు జాగా కూడా వుంది. మీరు పెట్టుకోవడానికి అవకాశముంది అధ్యక్షా. ఎందుకంటే మెడికల్ సిస్టాన్ని ఒక కాలేజీ ద్వారా, ఒక సిస్టం ద్వారా, ఒక యూనివర్సిటీ ద్వారా అదేవిధంగా వివిధ పద్ధతుల ద్వారా రూపుదిద్దవలసిన అవసరముంది. కాబట్టి దీని మీద మీరు తగిన చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. అదేవిధంగా డాక్టర్స్ గురించి ఎన్ని చేసినా ఎవరూ చేరడం లేదంటున్నారు. దీని కోసం 374 జి ఒను విత్‌డ్రా చేసుకోవలసిన అవసరముంది. అప్పుడు మాత్రమే ప్రభుత్వానికి సరియైన సహకారం అందుతుందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఇప్పుడు మెడికల్ కాలేజీలు తెలంగాణాలో మూడున్నాయి. ఒకటి వరంగల్‌లోని కాకతీయ, రెండవది హైదరాబాదులోని ఉస్మానియా మూడోది హైదరాబాదులోని గాంధీ. తెలంగాణాలోని తొమ్మిది జిల్లాల వారు హైదరాబాదులో చదువుతున్నారు. రాయలసీమ నాలుగు జిల్లాలలోనూ నాలుగు కాలేజీలున్నాయి. అదేవిధంగా ఆంధ్ర ఏరియాలో మూడున్నాయి. ఇది నేను జెలసీతో అనడం లేదు. తెలంగాణాలో కూడా నల్గొండ, కరీంనగర్ జిల్లాలలో కాలేజీలు పెట్టవలసిన అవసరముంది. కరీంనగర్ జిల్లాలో కాలేజీ లేకున్నా అత్యధిక డాక్టర్లున్నారు. అదేవిధంగా రాజమండ్రిలో కాలేజీ లేకున్నా అత్యధిక డాక్టర్లున్నారు. గౌ.సభ్యులు నోముల నర్సింహయ్య గారు చెప్పినట్లు ఎం బి బి ఎస్ కాగానే రెండు సంవత్సరాలు రూరల్ సర్వీస్ చేయాలి. పి జి పాస్ కాగానే రెండు సంవత్సరాలు రూరల్ సర్వీస్ చేయాలి. సూపర్ స్పెషాలిటి చేసిన రెండు సంవత్సరాలలో ప్రభుత్వ హాస్పిటల్‌లో

ట్యూటర్‌గా అదనంగా సర్వీస్ చేయాలనే విధంగా చేస్తే అటువంటి ఆలోచన రూపుదిద్దుకునే అవకాశం ఏర్పడుతుంది కాబట్టి ఈ పద్ధతిలో ఆలోచించవలసిన అవసరముందని నేను మనవి చేస్తున్నాను. అదేవిధంగా డాక్టర్స్‌కు శాలరీస్ చాలా భయంకరంగా వున్నాయి. నిమ్స్‌లో ఇచ్చినట్లుగా ఇవ్వండి. కావాలంటే టైమింగ్స్ పెంచండి. షిఫ్టింగ్‌పెట్టుకొండి. హైక్ టైమింగ్స్ పెట్టండి. వారి దగ్గర సర్వీసెస్ తీసుకోండి.

మ 1.30

ఈ 374 జీ.ఓ. వల్ల ఎవ్వరూ చేరడం లేదు. 1987 తర్వాత అందరూ వెనక్కిపోతున్నారు. దాన్ని ఆపవలసిన అవసరం వుంది. ఈ బ్రెయిన్ డ్రెయిన్‌ను ఆపి రూరల్ సర్వీసు కోసం ఉపయోగించుకోవలసిన అవసరం వుంది. ఇప్పటికీ ఎవరైనా ఆంధ్రప్రదేశ్‌లో సర్వీసులో వున్నారంటే హరిజన, గిరిజన, బలహీన వర్గాల వాళ్లే తప్ప వేరే వాళ్లెవరూ లేరు . ఆర్థికంగా బలంగా వున్న వాళ్లంతా ఎంబిబిఎస్ సీటు రాగానే అమెరికాలో చదువుకోవడం కోసం ఎంట్రెన్స్‌లకు తయారవుతున్న పరిస్థితి వుంది. ఈ నగ్నసత్యాన్ని గ్రహించకపోతే ఈ సేవలు కూడా ప్రజలకు అందని పరిస్థితులు వస్తాయి.

మెటర్నటీ హాస్పిటల్స్‌లో చాలా భయంకరమైన పరిస్థితులున్నాయి. ఆర్‌సిహెచ్ ప్రోగ్రాము తరపున ఫేజు-3, 2003 నాటికే ఈ రాష్ట్రంలో పిల్లలకు గాని, తల్లులకు గాని టెటానస్ లేదని డిక్లేర్ చేసి సర్టిఫికేట్ ఇచ్చారని ఎకనామిక్ సర్వే లో ప్రింట్ చేశారు. అటువంటి సర్టిఫికేట్ ఎక్కడా లేదు, దయచేసి దీన్ని గమనించాలి. శాటిలైట్ టౌన్‌షిప్స్‌ను ఏవిధంగానైతే ఏర్పాటు చేసుకుంటున్నామో అదే విధంగా మెటర్నిటీకి సంబంధించి శాటిలైట్ హాస్పిటల్స్‌ను హైదరాబాదు పెరిఫెరల్ లో వున్న హయత్‌నగర్, షామీర్‌పేట, ఘట్‌కేసరి, షాద్‌నగర్, పటాన్‌చెరువు ప్రాంతాలలో ఏర్పాటు చేస్తే రియల్ మెడికేర్ అన్నది మనకు అందుబాటులోకి వస్తుంది.

2002 వ సంవత్సరంలో రిజిస్ట్రేషన్ కోసం , అదేవిధంగా విజిలెన్స్ కరెక్ట్‌గా ఉండడం కోసం ప్రైవేటు హాస్పిటల్స్ రెగ్యులేషన్ యాక్ట్‌ను తీసుకొచ్చామంటున్నారు. దాని మీద దృష్టి సారించి స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. వివిఐపి లకు, విఐపి లకు, అదేవిధంగా సిజిహెచ్ఎస్ పేషంట్లకు అందరికీ కూడా ఖచ్చితంగా ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్ లో లేకపోతే వరంగల్ లోని ఎంజిఎం లో గాని , కన్‌సర్న్డ్ హాస్పిటల్స్ ద్వారా మెడికల్ సర్వీసెస్ అందించాలి, అక్కడ అందుబాటులో లేని సర్వీసులకు మాత్రమే కార్పోరేటు హాస్పిటల్స్ తెరిపించాలి. ఈ ప్రభుత్వ హాస్పిటల్స్‌కు సెంట్రల్ ఫండ్స్ కూడా వస్తాయి కాబట్టి స్టేట్ గవర్నమెంటుకు ఎక్కువ ఖర్చయ్యే పరిస్థితి వుండదు. హెల్త్ ఫర్ ఆల్-2008 అని ఎప్పుడో దేశవ్యాప్తంగా అనుకున్న మాట . 2000 మంది పేషంట్స్‌కు ఒక డాక్టరుంటే తప్ప హెల్త్ ఫర్ ఆల్-2008 రాదన్నారు. ఇప్పుడు మన రాష్ట్రంలో డాక్టర్, పేషంట్స్ రేషియో 1 : 4000 వుంది. దీన్ని మనం రెక్టిఫై చేసుకోవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, 1992 లో జీరో మెడికేర్ ఏరియాస్‌ను ఐడెంటిఫై చేశారు. అప్పుడు గౌరవనీయులు రోశయ్యగారు మంత్రిగా వున్నారు. అప్పుడు నేను మాయొక్క స్టేట్ అసోసియేషన్‌కు అధ్యక్షునిగా వున్నాను. పది కిలోమీటర్ల రేడియస్‌లో కంపల్సరీగా మెడికల్ సర్వీసెస్ వుండాలి, దీన్ని నేషనల్ హెల్త్ పాలసీ క్రింద టేకప్ చేయాలనే ఆలోచన వుండేది. జీరో మెడికేర్ ఏరియాస్‌గా ఇంకా ఐడెంటిఫై చేయనివి ఏమైనా వున్నాయా? ఒక వేళ వుంటే, వాటి విషయంలో ఏవిధంగా ముందుకు వచ్చి వైద్య సదుపాయాలు అందించబోతున్నారో తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సార్, ఈ పేరా మెడికల్ కౌన్సిల్ చాలా భయంకరంగా వుంది. ఒక రూములో మూడు కుర్చీలతో నర్సులకు ఎగ్జాము పెట్టే అవకాశం వుంది ఈనాడు. వాళ్లకు మెడికల్ కౌన్సిల్ లేదు, ఎగ్జాము సిస్టం లేదు, కాబట్టి పేరామెడికల్ కౌన్సిల్‌ను తప్పకుండా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. డ్రగ్స్ పర్చేజ్ విషయంలో గౌరవ సభ్యులు నోముల నర్సింహయ్యగారు చెప్పిన విషయం

హండ్రెడ్ పర్సెంట్ కరెక్ట్ . ఇక్కడ ఒకే ఒక ఉదాహరణ చెబుతాను. హార్ట్ ఎటాక్ వస్తే, దానికి సంబంధించి స్టెప్టోకైన్ అనే ఎంజైమ్ ఇన్‌జెక్షన్ వుంటుంది. దాన్ని గవర్నమెంట్ హాస్పిటల్స్‌కు డైరెక్ట్‌గా సప్లై చేస్తే రూ. 1500/- వస్తుంది, దాని ఎంఆర్‌పి రూ. 2800/- ఉంటుంది. ఎపిహెచ్ఎంఐడిసి ద్వారా డ్రగ్స్ పర్చేజ్ చేస్తే ప్రభుత్వానికి నష్టం వస్తోంది కనుక 50 :50 రేషియోలో మనం కొనుగోలు చేస్తే బాగుంటుంది. ప్రైవేటు ప్రాక్టీసును బ్యాన్ చేయాలనుకుంటే 27.7.1987 నాడు జారీ చేసిన జీ.ఓ. ను విత్‌డ్రా చేయాలి. ఈ ప్రైవేటు ప్రాక్టీసును బ్యాన్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంటే సిజిహెచ్ఎస్ స్కేల్స్ ఇస్తూ స్ట్రిక్ట్‌గా దాన్ని ఇప్లిమెంటు చేయాలని కోరుతున్నాను. హెల్త్ యూనివర్సిటీని ఖచ్చితంగా హైదరాబాదులో ఏర్పాటు చేయండి. ఒకవేళ విజయవాడలో వుంటే వుంచుకోండి, మాకేమీ అభ్యంతరం లేదు, హైదరాబాదులో మాత్రం హెల్త్ యూనివర్శిటీ ఉండాలని కోరుతున్నాం .

అధ్యక్షా, హైదరాబాదులోని టి.బి.హాస్పిటల్‌ను జనరల్ హాస్పిటల్‌గా మార్చాలని రోశయ్యగారు మంత్రిగా వున్నపుడే ప్రతిపాదనలు వెళ్లాయి. మేము కూడా అప్పుడు అడిగాం . దాని కోసం స్టాఫ్ కూడా క్రియేట్ చేశారు. వాళ్లు ఉస్మానియా, గాంధీలలో పని చేస్తున్నారు. ఆల్‌రెడీ దాని పేరు మీద బెంచ్‌తో సహా రిజిస్టర్ చేయబడ్డాయి. ప్రభుత్వానికి ఒక్క పైసా కూడా ఖర్చు కాకుండా ఉండడమే గాకుండా రంగారెడ్డి, మెదక్ జిల్లాలకు, ఇప్పుడున్నటువంటి కూకట్‌పల్లి ఇండస్ట్రియల్ ఏరియా ప్రజలకు బాగా ఉపయోగం జరుగుతుంది. నేషనల్ హైవే నెం .9లో ఎక్కువ యాక్సిడెంట్స్ అవుతుంటాయి, డిలే కాకుండా మెడికల్ సర్వీసెస్ అందజేయడానికి అవకాశం వుంటుంది.

నీలోఫర్ గురించి చాలా చెప్పాం . అందులో ఇప్పుడు 350 బెడ్లున్నాయి, వాటిని 600, 700 లకు పెంచవలసిన అవసరం వుంది. ఇండియన్ మెడిసిన్ కు కూడా బడ్జెటు పెంచవలసిన అవసరం వుంది. పేషంట్లకు ఇచ్చే ఆహారానికి సంబంధించిన మెనూను కొంచెం చదివి వినిపిస్తాను. ఉదయం పూట – ఇడ్లీ, సాంబారు, ఉప్మా, రొట్టె, పాలు . మధ్యాహ్నం – మసూరి బియ్యంతో అన్నం, సాంబారు, కూర, రసం, పుల్కాతో భోజనం . రాత్రి – అన్నం, పుల్కా, సాంబారు, కూర, అరటిపండుతో భోజనం . ఈరకంగా వుంది గవర్నమెంటు హాస్పిటల్స్‌లో పేషంట్స్‌కు ఇచ్చే మెనూ. నేను స్టూడెంటుగా వున్నపుడు ఉద్యమం చేస్తే గౌరవ రోశయ్యగారు పేషంట్ల ఆహారానికి సంబంధించి ఒక రోజుకు ఇచ్చే మొత్తాన్ని 10 ల నుంచి రూ. 15 లకు పెంచారు. ఇది కూడా సరిపోదు, కావున దీన్ని కనీసం రూ. 30 లకు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉస్మానియాలో సి.టి. స్కాన్ వున్నా అది పని చేసే పరిస్థితిలో లేదు. గాంధీ హాస్పిటల్‌కు సంబంధించి అత్యాధునికమైన భవనం వుంది. అక్కడ సి.టి. స్కాన్ లేదు. , టెండర్లు పిలిచారు గాని ఇప్పటివరకు కొనలేదు. ఎంజిఎంలో సి.టి.స్కాన్ వుంది, గాని దాన్ని ఆపరేట్ చేసే సిస్టం లేక ఆగిపోయింది. , ఈవిధంగా వుంటే ప్రైవేటు హాస్పిటల్స్‌కు ఉపయోగం జరుగుతుంది. ఎంఆర్ఐ, సి.టి. స్కాన్ లను ప్రభుత్వ ఆసుపత్రులలో కంపల్సరీగా ఏర్పాటు చేయండి, టీచింగ్ హాస్పిటల్స్‌లో టీచింగ్ ఎయిడ్స్ లేకుండా విద్యార్థి ఏమాత్రం బయటకు పోని పరిస్థితి వుంది కాబట్టి.

గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా చక్కటి ఆలోచన చేశారు. గుండె నొప్పితో బాధ పడుతున్న చిన్నారులను ఐడెంటిఫై చేశారు. గవర్నమెంటు లెక్కల ప్రకారం ఐదు వేల మందిని రిజిస్టర్ చేశారు. మనకున్న 8 హాస్పిటల్స్‌ను తీసుకుంటే అవసరమైన కార్డియో థొరాసిక్ సర్జన్స్ అందరూ వున్నారు. రోజుకు ఒక ఆపరేషన్ చొప్పున ప్రతి హాస్పిటల్‌లో చేస్తే 8 అవుతాయి. ఆ రకంగా 365 రోజుల పాటు చేస్తే 2500 ఆపరేషన్లు కు పైన అవుతాయి. రెండు సంవత్సరాలలో మన లిస్ట్‌లో వుండే ఐదువేల మంది చిన్నారులకు ఆపరేషన్ చేయవచ్చు . స్వయంగా ముఖ్యమంత్రే డాక్టర్ కాబట్టి ఆయన నేతృత్వంలోని ప్రభుత్వం ఈ విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తుందని ఆశిస్తున్నాం . సమాజానికి స్వస్తత చేకూర్చే విధంగా వారి నిర్ణయాలున్నాయి. అదే విధంగా డాక్టర్లందరూ వుంటే చాలా బాగుంటుంది. కుక్క కరిస్తే ఇంతకు ముందు ట్రీట్‌మెంటుకు

రూ. 90 లు అయ్యేది. ఇప్పుడ ఆల్టర్‌నేటివ్ సిస్టం రావడం వల్ల ఒక్కొక్క పేషంటుకు రూ. 900 లు అవుతోంది, దీన్ని ఖచ్చితంగా తగ్గించుకోవలసిన అవసరం వుంది. కర్ణాటకలో మాదిరిగా మన దగ్గర కూడా నర్సింగ్ సిస్టం చాలా తక్కువగా వుంది. దాదాపు 8వేల బెడ్స్ వుండాలి, అందులో 40 శాతం మాత్రమే వున్నాయి. 50బెడ్స్ హాస్పిటల్స్‌ను పెంచుకోవలసిన అవసరం వుంది. నర్సింగ్ సిస్టంను పెంచుకోవలసిన అవసరం వుంది. నీలోఫర్‌లో ఒక బెడ్‌కు ఒక నర్స్ వుండాలి, కాని ఇప్పుడు ఐదు బెడ్లకు ఒక నర్స్ వుంది. నర్సులు లేకపోవడం వల్ల చాలా మంది అక్కడ చనిపోయే పరిస్థితి వుంది. రోగులు చనిపోయే చోట్ల బడ్జెటు తక్కువగా వుంది, నిమ్స్, స్విమ్స్ వంటి వాటిల్లో మాత్రం పెరుగుతోంది. రీసెంటుగా ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కోసం రూ. 165 కోట్లను హడ్కో నుంచి తీసుకోవడం జరిగింది. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఎక్కువ నిధులు కేటాయించాలి. ఎంఆర్‌ఐ, సిటి స్కాన్ లు సరిగా పని చేసేలా చర్యలు తీసుకోవాలి.

అధ్యక్షా, అమెరికాలోని క్యాలిఫోర్నియాలో ఆయుర్వేదిక్ యూనివర్శిటీ వుంది, అలాగే జపాన్‌లోని టోక్యో లో ఆయుర్వేదిక్ రీసెర్చ్ సెంటరుంది. హైదరాబాదులో యునాని రీసెర్చ్ సెంటరుంది గాని ఆయుర్వేదిక్ రీసెర్చ్ సెంటరు లేదు . మనకున్నటువంటి సిస్టం పాడైపోయింది కాబట్టి ఆయుర్వేదిక్ వైద్యాన్ని పెంపొందించుకుని గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సహాయం అందించవలసిన అవసరం వుంది. హెల్త్ ఫర్ ఆల్ – అందరూ ఆరోగ్యంగా వుండాలి, సౌండ్ బాడీ , సౌండ్ మైండ్ ఏర్పడడం కోసం , అందరూ ఆరోగ్యం విషయంలో సౌండ్‌గా వుండేలా పని చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ప్రతి పైసా కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా పని చేసి, ఆయుర్వేదిక్ వైద్యం ద్వారా ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించవచ్చని మనవి చేస్తున్నాను. ఉస్మానియాలో నెఫ్రాలజీ, ప్లాస్టిక్ సర్జరీ,కార్డియో థొరాసిక్ సర్జరీ, చివరికి కార్డియాలజీ తదితర వాటికి సంబంధించి క్వాలిఫైడ్ వాళ్లు వున్నా కూడా వాటిని ఫిలప్ చేయలేని పరిస్థితి వుంది. వీటన్నింటికీ జీ.ఓ. నెం . 374 కారణమని చెబుతున్నాను. ......

MR. CHAIRMAN : Now the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. 22nd March, 2005.

(The House then adjourned at 1.40 p.m. to meet again at 8.30 a.m. tomorrow i.e. Tuesday, the 22nd day of March, 2005.)